శ్రీకాళహస్తీశ్వర శతకము
రూ॥40/-
పేజీలు:48



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★


ఘోరంగా విఫలమైన ‘ఆత్మ నిర్భరత’

మత విశ్వాసాలతో ప్రభుత్వం ఎట్లా మెలగాలి?

మరో హమాస్ నాయకుడు మృతి

లోపలి పేజీల్లో

సంపుటి 08, సంచిక: 115 | మంగళవారం | 25-03-2025 | మహబూబ్‌నగర్ | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00



05

నాగ్‌పూర్ అల్లర్ల నిందితుడి ఇంటిపై బుల్డోజర్

- నివాసంతో పాటు మరికొన్ని నిర్మాణాలు కూల్చివేత



05

ఆస్తుల కూల్చివేత సుప్రీం తీర్పుల ఉల్లంఘనే

- పిటిషన్‌దారు అభ్యర్థనపై స్పందించాలని మహారాష్ట్ర అధికారులకు అపెక్స్ కోర్టు నోటీసు

కొత్తగూడెం, పాల్వంచ కార్పొరేషన్లకు అసెంబ్లీ ఆమోదం

03

ముంబయి టివి ఆర్టిస్టుపై అత్యాచార యత్నం

## రాష్ట్రంలో సమగ్ర
# పారిశ్రామిక విధానం

- శాసనసభలో సిపిఐ శాసనసభాపక్ష నేత కూనంనేని వినతి
- హైదరాబాద్‌లోనే కాకుండా జిల్లాల్లోనూ పరిశ్రమలను ఏర్పాటు చేయాలి
- కొత్తగూడెం జిల్లాలో కొత్త బొగ్గు గనులపై దృష్టిపెట్టాలి
- రాష్ట్రవ్యాప్తంగా మురికివాడల అభివృద్ధికి స్పష్టమైన విధానాలు తీసుకురావాలి
- పట్టణ ఉపాధి హామీ పథకం అమలు చేయాలి



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్టానికి సమగ్రమైన పారిశ్రామిక విధానాన్ని తీసుకురావాలని సిపిఐ శాసనసభాపక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో సోమవారం పరిశ్రమలు, వాణిజ్యం, పురపాలన, పట్టణాభివృద్ధి, సాంఘిక, గిరిజన, బిసి, మైనార్టీల సంక్షేమం, సమాచార సాంకేతిక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం పద్దులపై జరిగిన చర్చలో కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు దృష్టి అంతా హైదరాబాద్‌పైనే కేంద్రకరిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఇతర జిల్లాల్లో స్థానికంగా ఉన్న విస్తారమైన వనరులు, ఖనిజాలు, పంటలు ఆధార పరిశ్రమలు ఏర్పాటు తరువాయి 2లో

### ఐటి రంగంలోనే శ్రమ దోపిడీ

శ్రమ దోపిడీ ఎక్కడో లేదని, సాఫ్ట్‌వేర్ రంగంలో మన కళ్ల ముందే అది జరుగుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఐటి రంగంలో పనిచేస్తున్న పిల్లలు తల్లిదండ్రులు, కుటుంబాలతో సంబంధాలు లేకుండా తమ యవ్వనంతో పాటు వారి మేధస్సును ఉపయోగించి తమ శక్తి సామర్థ్యాలను ధారపోస్తూ 50 ఏళ్లకే వృద్ధులుగా మారుతున్నారన్నారు. నైట్, డే డ్యూటీలు కూడా తెలియని మాయా లోకం ఇదని, ఇక్కడ పూర్తిగా మేధో దోపిడీ జరుగుతోందని, దీనిని కట్టడి చేసేందుకు ప్రభుత్వం తరువాయి 2లో

## సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు

రాష్ట్ర ప్రభుత్వానికి కూనంనేని విజ్ఞప్తి



అట్టడుగువర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపి, కమ్యూనిస్టు దిగ్గజం బొమ్మగాని ధర్మభిక్షం పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే ఒక ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని సూచించారు. సూర్యాపేటలో జన్మించిన ధర్మ భిక్షం 3 సార్లు ఎంఎల్‌ఎగా, 2 సార్లు ఎంపిగా పనిచేసిన ఆయన ఈ సమాజానికి ఎనలేని సేవలను అందించారన్నారు. నల్లగొండ జిల్లా తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అయితే ఇందులో పాల్గొన్న నాయకులకు ధర్మభిక్షం ప్రేరణ అని కూనంనేని పేర్కొన్నారు. ఆ కాలంలో పాఠశాలలు స్థాపించి విద్యావేత్త చుక్కా రామయ్య లాంటి వారికే చదువు చెప్పించారని గుర్తు చేశారు. భీంరెడ్డి నరసింహారెడ్డి, దొడ్డా నరసయ్య, చుక్కా రామయ్య, ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి, సినీనటులు ప్రభాకర్‌రెడ్డి లాంటి ఎందరికో ప్రేరణగా నిలిచిన ధర్మభిక్షం శిష్యులు ఇప్పటికీ అన్ని పార్టీల్లో ఉన్నారని సాంబశివరావు గుర్తు చేశారు. అలాంటి మహావ్యక్తి పేరు సూర్యాపేట జిల్లాకు పెడితే ఎవరికీ అభ్యంతరం కూడా ఉండదన్నారు.

# కేబినెట్ విస్తరణ?

- ఢిల్లీకి సిఎం, ముఖ్య నేతలు
- శాసనసభ డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్, మండలిలో ఇతర పదవులపై అధిష్ఠానం పెద్దలతో చర్చ

**ఢిల్లీ :** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపు మేరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్ళారు. ఆయనతో పాటు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు కూడా దేశ రాజధానికి చేరుకున్నారు. వారితో పాటు ఇప్పటికే ఢిల్లీలో ఉన్న పిసిసి అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌తో కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో అధిష్టానం పెద్దలు చర్చించారు. సమావేశంలో తరువాయి 2లో

## ఎస్‌ఎల్‌బిసి సహాయక చర్యలకు
# పర్యవేక్షణాధికారి



- సీనియర్ ఐఎఎస్ శివశంకర్‌ను నియమించండి
- సిఎస్‌కు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఎస్‌ఎల్‌బిసి ప్రమాదం, సహాయక చర్యల పురోగతిపై సమీక్ష

ప్రజాపక్షం / హైదరాబాద్

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్‌ఎల్‌బిసి) సొరంగమార్గంలో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సొరంగంలో సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఎఎస్ అధికారి శివశంకర్ లోతేటిని నియమించాలని, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సిఎం ఆదేశించారు. అసెంబ్లీ కమిటీ హాలులో సోమవారం ఎస్‌ఎల్‌బిసి ప్రమాదం, సహాయక చర్యల పురోగతిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. సమావేశానికి రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారితో పాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల పురోగతిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి తరువాయి 2లో

### మరో ఎంఎల్‌సి ఎన్నికల షెడ్యూల్

- ఏప్రిల్ 23న హైదరాబాద్ స్థానిక సంస్థ ఎంఎల్‌సి ఎన్నికలు
- ఈనెల 28న నోటిఫికేషన్

ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసింది. ఎంఎల్‌సి ఎన్నికకు ఏప్రిల్ 23వ తేదీన పోలింగ్ జరగనుంది. మార్చి 28వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసి అదే రోజు నుంచి నామినేషన్ దాఖలు ప్రక్రియను తరువాయి 2లో

## ‘రియల్ ఎస్టేట్’ పడిపోవడానికి
# హైడ్రాకు సంబంధమే లేదు

- ఆ రెండు చెరువులు..గుట్టలను విక్రయించబోం
- శాసనసభ పద్దులపై జరిగిన చర్చలో మంత్రి శ్రీధర్ బాబు
- హైడ్రాకు ఫిర్యాదు చేసేందుకు అన్ని వర్గాల నుంచి స్పందన వస్తుందని వ్యాఖ్య



ప్రజాపక్షం/హైదరాబాద్

రియల్ ఎస్టేట్ పడిపోవడానికి, హైడ్రాకు సంబంధమే లేదని శాసనసభ వ్యవహారాలు, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కర్నాటక, ముంబాయి, బెంగుళూరు, పుణే, ఢిల్లీ లాంటి రాష్ట్రాల్లో కూడా రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని తెలిపారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి (హెచ్‌సియు) సంబంధించిన స్థలాన్ని, రెండు చెరువులను, గుట్టలను విక్రయించబోమని, ఒక్క ఇంచు స్థలాన్ని కూడా విక్రయించబోమని మంత్రి స్పష్టం చేశారు. పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ, సాంఘిక, మైనార్టీ, మహిళా, శిశు, వికలాంగుల, బిసి సంక్షేమ శాఖల, పరిశ్రమలు, వాణిజ్యం, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యునికేషన్స్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించిన పద్దులపైన శాసనసభలో సోమవారం జరిగిన చర్చలో తరువాయి 2లో

## నడిరోడ్డుపై న్యాయవాది హత్య

- హైదరాబాద్‌లో పట్టపగలే దారుణం
- తనపై ఫిర్యాదు చేసినందుకే హతమార్చినట్లు నిందితులు అంగీకారం

ప్రజాపక్షం/హైదరాబాద్



హైదరాబాద్‌లో పట్టపగలే నడిరోడ్డుపై ఓ న్యాయవాది దారుణ హత్యకు గురయ్యాడు. వాచ్‌మెన్ భార్యను వేధించిన తనపై ఫిర్యాదు చేసినందుకే న్యాయవాదిని హతమార్చినట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిసింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. న్యాయవాది ఎర్రబాపు ఇజ్రాయిల్ చంపాపేటలోని ఈస్ట్ మారుతీనగర్‌లో నివాసముంటున్నారు. ఇజ్రాయిల్‌కు సంతోష్‌నగర్‌లోని శ్రీనివాస అపార్ట్‌మెంట్‌లో కూడా ఒక ప్లాట్ ఉంది. ఇదే అపార్ట్‌మెంట్‌లో కాంతారావు అతని భార్య కళ్యాణిలు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. అపార్ట్‌మెంట్‌లోని ఇజ్రాయిల్ ఇంట్లో ఏదైనా కరెంట్ సమస్య వస్తే ఎలక్ట్రీషియన్ దస్తగిరిని పిలిపించి రిపేర్ చేయించేవారు. ఈ క్రమంలోనే దస్తగిరి, కళ్యాణిను తరువాయి 2లో

## మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్‌కు
# జీతాలు పెంచుతాం

- రాష్ట్ర ప్రభుత్వం హామీ
- మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ప్రకటన



**26న చలో అసెంబ్లీ వాయిదా**

ప్రజాపక్షం/హైదరాబాద్

పాఠశాల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్‌కు జీతాలు పెంచడంతో పాటు దీర్ఘకాల సమస్యలను పరిష్కారం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీంతో ఈ నెల 26న తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని తెలిపారు. శాసనసభ ప్రాంగణంలో సోమవారం సిపిఐ శాసనసభా పక్షం నాయకులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి తరువాయి 2లో

## ఆత్మహత్యల నివారణకు
# టాస్క్ ఫోర్స్

- ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు
- ఢిల్లీ ఐఐటిలో ఇద్దరు ఎస్‌సి విద్యార్థుల మరణాలపై ‘సీరియస్’
- కుటుంబ సభ్యుల ఫిర్యాదులపై వెంటనే ఎఫ్‌ఐఆర్ నమోదుచేయాలని పోలీసులకు ఆదేశం



**న్యూఢిల్లీ :** ఉన్నత విద్యాసంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు పదేపదే పునరావృతం అవుతున్న నేపథ్యంలో సోమవారం సుప్రీంకోర్టు విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి, ఆ తరహా సమస్యలను నివారించడానికి ఒక జాతీయ టాస్క్‌ఫోర్స్ (ఎన్‌టిఎఫ్)ను ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెబి.పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ 2023లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) చదువుతూ ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల తరువాయి 2లో

## ఎల్‌ఆర్‌ఎస్ గడువు
# పొడిగించబోం

- ఈనెల 31 వరకే సమయం
- అప్పటివరకు 25శాతం వర్తింపు
- భూభారతి అమలులోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు
- మీడియా చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి



ప్రజాపక్షం/హైదరాబాద్

ఎల్‌ఆర్‌ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ గడువు ఈనెల 31 వరకు ఉందని, ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం రాయితీ ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటికైతే ఎల్‌ఆర్‌ఎస్ గడువు పొడిగించే ఆలోచన లేదన్నారు. మీడియాతో సోమవారం చిట్‌చాట్‌లో మాట్లాడారు. ఎల్‌ఆర్‌ఎస్ తరువాయి 2లో

## అలహాబాద్ హైకోర్టుకు
# జస్టిస్ వర్మ బదిలీ

సుప్రీంకోర్టు కొలీజియం ధృవీకరణ



**న్యూఢిల్లీ :** అధికార నివాసం ఔట్‌హౌస్ స్టోర్ రూము నుండి నోట్లకట్టలు లభ్యమైన కేసులో నిందితుడైన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు తిప్పి పంపాలని కొల్లీజియం నిర్ణయించింది. కేసు పరిష్కారమయ్యేవరకూ ఆయనకు తాత్కాలికంగా ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించకూడదని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.కె.ఉపాధ్యాయ సమర్పించిన నివేదికకు అనుగుణంగానే కొలీజియం తీర్మానం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. సుప్రీంకోర్టు అధికార వెబ్‌సైటులో ఈ విషయాన్ని అప్‌లోడ్ చేయడం ద్వారా జస్టిస్ వర్మ బదిలీ సిఫార్సును ధృవీకరించింది. జస్టిస్ డి.కె.ఉపాధ్యాయ విచారణ జరిపి నివేదిక ఇస్తారని, దీంతోపాటు జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు తిప్పిపంపాలన్న ప్రతిపాదన కూడా ప్రధాన న్యాయమూర్తి, మరో నలుగురు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కొల్లీజియం పరిశీలనలో ఉందని సుప్రీంకోర్టు తరువాయి 12లో

## ‘యుఎస్–ఇండియానా’ను
# ప్రోత్సహించండి

పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా చూడండి

ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులకు మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్



తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి ఇక్కడ పెట్టుబడులు పెట్టే విధంగా ‘యుఎస్–ఇండియానా’కు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో సోమవారం ‘ఇండియానా తరువాయి 12లో

## విద్య ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లోకి వెళ్తే
# దేశం నాశనమే

ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విమర్శ



**న్యూఢిల్లీ :** విద్యా వ్యవస్థను ఆర్‌ఎస్‌ఎస్ పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుంటే దేశం నాశనం అవుతుందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సోమవారం అన్నారు. ఇండియా బ్లాక్ సభ్యులకు దాని సిద్ధాంతాలు, విధానాలలో స్వల్ప తేడాలు ఉండవచ్చు కానీ వారు దేశ విద్యా వ్యవస్థపై ఎప్పుడూ రాజీ పడలేరని కాంగ్రెస్ మాజీ చీఫ్ అన్నారు. ‘ఒక సంస్థ దేశ భవిష్యత్తును, విద్యా వ్యవస్థను నాశనం చేయాలనుకుంటోంది. ఆ సంస్థ పేరు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. వాస్తవానికి నెమ్మదిగా విద్యా వ్యవస్థ వారి తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## 'హాన్ డక్ సూ'కు కోర్టులో ఘన విజయం

### మళ్ళీ ద.కొరియా ప్రధాని పదవి



**సియోల్ :** దక్షిణ కొరియా మాజీ ప్రధానమంత్రి హాన్ డక్ సూ పై ఉన్న అపప్రథ తొలగిపోయింది. ఆదేశ ఉన్నత న్యాయస్థానం ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చింది. ఆయనను అభిశంసిస్తూ పార్లమెంటు చేసిన తీర్మానాన్ని కోర్టు కొట్టివేసింది. తిరిగి ఆయన తాత్కాలిక ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాలని తీర్పు చెప్పింది. దక్షిణ కొరియాలో మార్షల్ లా విధించి, మళ్ళీ ఉపసంహరణ ఉత్తర్వులు ఇచ్చి అభాసుపాలైన అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ పార్లమెంటు ద్వారా పదవీచ్యుతుడయ్యాక హాన్ డక్ సూ తాత్కాలిక ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. కానీ ఆయన రెండు వారాలు మాత్రమే ఆ పదవిలో కొనసాగారు. యోల్ తరహాలోనే ఆయన కూడా పార్లమెంటు తీర్మానం ద్వారా పదవీచ్యుతుడయ్యారు. దీంతో అప్పటినుండీ ఇప్పటివరకూ ఉప ప్రధానమంత్రి ఛియో శాంగ్ మోక్ ప్రధానమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ హాన్ డక్ సూ మాత్రం సమస్యను వదిలిపెట్టకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చింది. ఆయనపై అపప్రథ తొలగిపోయింది.

# మరో హమాస్ నాయకుడు మృతి

### గాజాలో ఆసుపత్రిపై ఇజ్రాయెల్ దాడి

**రఫా :** గాజాలోని ఆసుపత్రిపై ఇజ్రాయెల్ చేసిన గగనతల దాడుల్లో తన దాడులను మరో హమాస్ నాయకుడు మరణించాడు. అతడితోపాటు సోమవారం జరిగిన దాడుల్లో 16 మంది పాలస్తీనా పౌరులు మరణించారు. ఖాన్‌యూనుస్, రఫా ప్రాంతాలలో దాడులు కొనసాగాయి. ముఖ్యంగా ఖాన్‌యూనుస్‌లోని నస్సెర్ ఆసుపత్రిపై చేసిన గగనతల దాడుల్లో హమాస్‌కు చెందిన ఉన్నతశ్రేణి రాజకీయ నాయకుడు ఇస్మాయిల్ బార్హౌమ్ మరణించాడు.తీవ్రంగా గాయపడిన బర్హౌమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఇంటిలిజెన్స్ విభాగం ద్వారా ఈ సమాచారాన్ని అందుకున్న ఇజ్రాయెల్ దళాలు వ్యూహాత్మక దాడి చేశాయి. బర్హౌమ్‌తోపాటు మరో ఐదుగురు కూడా ఆసుపత్రిపై జరిగిన దాడుల్లో మరణించారు. ఐక్యరాజ్యసమితి యూనిసెఫ్ తరపున కమ్యూనికేషన్ నిపుణురాలు రోసాలినా బల్లెన్ గాజా సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భూతదాడులు భారీగా పెరగడంతో పరిస్థితి బాగా క్షీణించిందనీ, ప్రజలు సురక్షితంగా వెళ్ళిపోయేందుకు భరోసా ఇచ్చినాగానీ వారిని చంపుతున్నారని, అంబులెన్స్‌లపై కూడా దాడులు చేస్తున్నారనీ విమర్శించారు. గాజా స్ట్రిప్ ఈశాన్యప్రాంతం అంచున ఉన్న పాలస్తీనా నగరం బీట్ హనౌన్‌లో హమాస్ పాలన నడుస్తూ ఉండటంతో కొత్త ప్రాంతాలను ఆక్రమించాలని లక్ష్యం పెట్టుకున్న ఇజ్రాయెల్ దళాలు హమాస్‌ను సవాలుచేస్తున్నాయి. ఆ నగరంలో తీవ్ర అశాంతి, అభద్రతను సృష్టించాయి. నగరంపై ఇజ్రాయెల్ గగనతల దాడుల వల్ల లక్షా పాతికవేలమంది ప్రజలు ఇళ్ళు వదిలి మంచినీరు, ఆహారం చేతబట్టుకుని పరుగులు తీస్తున్నారు. ఆదివారంనాడు జరిగిన దాడుల్లో హమాస్ సీనియర్ రాజకీయ అగ్ర నాయకుడు సలాహ్ అల్–బర్దవీల్, అతడి భార్య ఈ దాడుల్లో మరణించారు. గడచిన మంగళవారం (మార్చి 18) నుండి గాజాలో ఇజ్రాయెల్ పూర్తిస్థాయి యుద్ధ దాడులను పునఃప్రారంభించింది. మూడు వారాలుగా ఆహార సరఫరా కూడా నిలిపివేయడంతో పాలస్తీనా ప్రజలను పథకం ప్రకారం బయటకు వెళ్ళగొట్టేందుకు ఇజ్రాయెల్ కుట్ర చేస్తోందని జోర్డాన్ ప్రభుత్వం విమర్శించింది.



## గాజా శాంతికోసం ప్రపంచం కదలాలి

### జనం ముందు పోప్ తొలి సందేశం



**రోమ్ :** గాజాలో పాలస్తీనియన్లపై దారుణహింస జరుగుతోందనీ, ఈ దాడులు ఆపాలనీ పోప్ ఫ్రాన్సిస్ అన్నారు. తీవ్ర అనారోగ్యానికి గురై రోమ్‌లోని జెమెల్లీ క్లినిక్‌లో చికిత్సపొందిన పోప్ ఫ్రాన్సిస్ ఆదివారంనాడు ఆసుపత్రి నుండి వాటికన్‌సిటీకి చేరుకున్నారు. వాటికన్‌సిటీకి వెళ్ళేముందుగా ఆసుపత్రి వెలువల గుమిగూడిన వందలాది మందికి వీల్‌ఛైర్‌లో ఫస్ట్‌ఫ్లోర్ బాల్కనీ కిటికీ వద్దకు వచ్చి అభివాదాలు తెలియజేశారు. చాలా వారాల తర్వాత ఆయన మొదటిసారి ప్రజలను ఈ రూపేణా కలుసుకున్నారు. తనకోసం ప్రార్థనలు చేసినవారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన కోలుకున్న తర్వాత ఇచ్చిన మొదటి సందేశం గాజాలో పాలస్తీనా ప్రజల బాధల గురించే. పాలస్తీనియన్లను కాపాడాలని ఆయన కోరుకున్నారు. గాజాలో పరిస్థితి మరోసారి తీవ్రంగా క్షీణించిందనీ, అంతర్జాతీయ ప్రపంచం చిత్తశుద్ధితో తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తఅదేవిధంగా ఆర్మేనియా–అజర్‌బైజాన్‌లు కూడా శాంతి ఒప్పందం తుది ముసాయిదాపై సంతకాలకు అంగీకరించడం తనకెంతో ఆనందం కలిగించిందన్నారు. దక్షిణ కాకసస్‌లో శాంతికి ఇదెంతగానో దోహదం చేస్తుందన్నారు. గాజాలో వెంటనే యుద్ధాన్ని ఆపాలనీ, శాంతికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు ఆహారం, నీరు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజలను కలిసేముందుగా ఆయన ఆసుపత్రి వైద్యసిబ్బందిని కలిసి కృతజ్ఞతలు చెప్పారు.

## అబుధాబి హిందూ ఆలయంలో 'ఓంసియాత్' ఇఫ్తార్ విందు



**అబుధాబి :** రంజాన్ సందర్భంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అబుధాబిలో ఉన్న ప్రముఖ బిఎపిఎస్ హిందూ ఆలయం ఇఫ్తార్ విందుకు ఆతిథ్యం ఇచ్చింది. ఈ కార్యక్రమానికి సుమారు 200 మందికిపైగా ప్రముఖులు హాజరయ్యారు. వీరిలో పలుదేశాల దౌత్యవేత్తలు, యుఎఇ మంత్రులు, ప్రభుత్వ అధికారులు, మత సంస్థల నాయకులు, ప్రముఖులు ఉన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా మతాలమధ్య ప్రపంచవ్యాప్తంగా సామరస్యాన్ని చాటిచెప్పడంకోసం ఇఫ్తార్‌విందును,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించింది. చాలా అరుదుగా మతసామరస్యంకోసం జరిగిన ఈ కార్యక్రమానికి ''ఓమ్‌సియాత్'' అని నామకరణం చేశారు. యుఎఇ ప్రభుత్వ మంత్రి (సహనం,సహజీవనశాఖ)షేక్ నహ్యాన్ బిన్ ముబారక్ అల్ నహ్యాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశ్వాసం, స్నేహం, ఐక్యత, సహజీవనం వంటి ఎన్నో మహోన్నతమైన విలువలు ఈ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతిబింబిస్తాయి. పూజ్య బ్రహ్మవిహారీదాస్ స్వామి ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు. పవిత్ర సందేశం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ మతాలకు చెందినవారు తమ తమ విశ్వాసాలను పంచుకుని సామరస్యం వెల్లివిరిసేందుకు వీలుగా ఎన్నో జ్ఞాపకాలను, అభిప్రాయాలను పంచుకున్నారు. ఇలాంటి విభిన్న భావజాలాన్ని ఉమ్మడిగా ప్రదర్శించేందుకు ఇదొక వినూత్న వేదికగా నిలిచింది.

## పాకిస్థాన్ ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

### డోనాల్డ్ ట్రంప్‌కు ఇమ్రాన్‌ఖాన్ విజ్ఞప్తి



**కరాచీ :** పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జైలు పాలైన ఆ దేశ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ అంతర్జాతీయ సమాజానికి ముఖ్యంగా అమెరికా ప్రభుత్వానికీ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంకోసం తాను పోరాటం చేస్తున్నాననీ, తన పోరాటం వ్యక్తిగతమైనది కాదనీ, ఇది విస్తృత సమస్యతో ముడిపడి ఉందని అన్నారు. 'టైమ్ మ్యాగజైన్''లో ఇమ్రాన్‌ఖాన్ పేరుతో ప్రచురితమైన ఒక వ్యాసంలో ఆయన పైవిధంగా విజ్ఞప్తి చేస్తూ పాకిస్థాన్‌లో ప్రస్తుత పరిస్థితులను వివరించారు. డోనాల్డ్ ట్రంప్ బ్రహ్మాండమైన మెజారిటీతో తిరిగి ఎన్నికల్లో విజయంసాధించడంపట్ల ఆయన అభినందనలు తెలియజేశారు. ప్రజాస్వామ్యం, మానవహక్కులు, ప్రాంతీయ స్థిరత్వంపట్ల అమెరికా తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, పాకిస్థాన్‌లో న్యాయాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. రాజకీయ దురుద్దేశంతో, స్వప్రయోజనాలకోసం తనపై కేసులు బనాయించి జైలులో నిర్బంధించారనీ, ముఖ్యంగా ప్రజాస్వామ్య సూత్రాలకు చెక్కుచెదరకుండా కట్టుబడి ఉన్నందువల్ల తనకు ఈ గతి పట్టించారని వ్రాశారు. దేశంలో న్యాయ వ్యవస్థను ఒక కక్షసాధింపులకు ఒక ప్రధాన సాధనంగా మార్చేసి దాని స్థాయిని దిగజార్చారని విమర్శించారు. వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌కు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి తక్షణప్రాతిపదికపై తమ దేశాన్ని ఈ సంక్షోభం నుండి గట్టెక్కించాల్సిన ఆవశ్యకతను అంతర్జాతీయ సమాజం గుర్తించాలని కోరారు. పాకిస్థాన్‌తో ఆర్థిక భాగస్వామ్యాన్ని, స్థిరత్వాన్ని పెంపొందించేందుకు, ఉగ్రవాదం, ఘర్షణలు చెలరేగకుండా తమదేశంతో అమెరికా కలిసి పనిచేయగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం కుప్పకూలిందని ఆ వ్యాసంలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎన్నికల షెడ్యూల్ (మొదటి పేజీ తరువాయి)

చేపడతారు. ఏప్రిల్ 4వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు విధించగా, 23న పోలింగ్ నిర్వహించి 25న ఫలితాలు ప్రకటించనున్నారు. ఎంఎల్‌సి ఎం.ఎస్. ప్రభాకర్ పదవీకాలం మే 1వ తేదీన ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించింది.

## పర్యవేక్షణాధికారి (మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించేందుకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. నిపుణుల కమిటీ (ఎక్స్‌పర్ట్ కమిటీ) సూచనలు తీసుకుంటూ రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సిఎం అన్నారు.

## న్యాయవాది హత్య (మొదటి పేజీ తరువాయి)

వేధించేవాడు. అతని వేధింపులు తట్టుకోలేక ఈ విషయాన్ని న్యాయవాది ఇజ్రాయిల్‌కు చెప్పింది. దీంతో ఆమె తరపున ఇజ్రాయిల్ పోలీసులకు దస్తగిర్‌పై ఫిర్యాదు చేశారు. ఇంతలో కాంతారావు తన భార్య కళ్యాణిని తీసుకుని సొంతూరికి వెళ్లిపోయాడు. కళ్యాణి సొంతూరికి వెళ్లిపోవడం వెనుక ఇజ్రాయిలే కారణమని దస్తగిరి భావించాడు. దీంతో అతనిపై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే ఒకసారి ఇజ్రాయిల్ వద్దకు వచ్చిన దస్తగిరి తాను కాంతారావు లేదా అతని భార్య కళ్యాణికైనా చంపుతా బెయిల్ ఇప్పించు అని అడిగాడు. తాను బ్రోకర్‌ను కాదని తాను న్యాయవాదినని ఇజ్రాయిల్ చెప్పాడు. దీంతో మరింత కక్ష పెంచుకన్న దస్తగిర్, న్యాయవాదిని ఎలాగైనా చంపేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే అతని కదలికలపై నిఘా పెట్టాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 8.50 గంటల ప్రాంతంలో ఇంటికి వస్తుండగా అంబేద్కర్ వాడ వద్ద అడ్డగించిన ఇజ్రాయిల్‌పై విచక్షణ రహితంగా కత్తితో పొడిచాడు దస్తగిర్. రక్తపు మడుగులో పడిపోయిన అతన్ని కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో డిఆర్డిఓ అపోలో ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇజ్రాయిల్ కుమార్తె ద్రాక్షవల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. కాగా ఇజ్రాయిల్‌ను హత్య చేసిన తర్వాత దస్తగిరి నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయినట్లుగా సమాచారం.

## జీతాలు పెంచుతాం (మొదటి పేజీ తరువాయి)

వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వర్కర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, దీర్ఘకాలంగా ఉన్న వారి సమస్యలను మంత్రికి యూనియన్ ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని వివరించారు. పాఠశాలలో కూడా కోడిగుడ్లను అంగన్‌వాడీ కేంద్రాల మాదిరిగా సరఫరా చేయిస్తామని, అలాగే వర్కర్స్ జీతాలు పెంచడానికి కృషి చేస్తామని ప్రతినిధులకు హామీ ఇచ్చారు. పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు, యూనియన్ ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని, ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు తోపునూరి చక్రపాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పొడిగించబోం (మొదటి పేజీ తరువాయి)

పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు 100 శాతం ఎల్‌ఆర్‌ఎస్ కట్టాల్సి ఉంటుందన్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందన్నారు. అక్రమ లేఔట్‌లను రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్‌లను సస్పెండ్ చేస్తున్నామన్నారు. భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని మంత్రి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతి మండలానికి సర్వేయర్, డిప్యూటీ సర్వేయర్‌ను నియమిస్తామని చెప్పారు. అలాగే లైసెన్డ్ సర్వేయర్లకు అవకాశం ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లకు అవకాశం ఇస్తామని, వీరికి ట్రైనింగ్ ఇస్తామని తెలిపారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని స్పష్టం చేశారు. పాత దరఖాస్తులలో 13 లక్షల దరఖాస్తులను గత ప్రభుత్వం తిరస్కరించిందన్నారు. దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ అథారిటీలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేసిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందన్నారు. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు. రూరల్ ఏరియాకు సంబందించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదన్నారు. జడ్చర్ల ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదన్నారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎంఎల్ఏతో తనకు విభేదాలు లేవని చెప్పారు. తాను ఏ వ్యక్తి పట్ల భేదం చూపించకుండా జన్యున్ పని చేశానని తెలిపారు. ఎంఎల్ఏ అనిరుధ్ చెబుతున్న అభిమన్యు రెడ్డి అనే వ్యక్తి ఎవరో తనకు తెలియదన్నారు.

## సభాహక్కులు ఉల్లంఘించిన నడ్డా, రిజిజు

### రాజ్యసభకు కాంగ్రెస్ నోటీసులు



**న్యూఢిల్లీ :** కర్ణాటక ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌పై ఆరోపణలు చేసి రాజ్యసభను తప్పుతోవ పట్టించారని విమర్శిస్తూ సభా నాయకుడు జె.పి.నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరణ్ రిజిజులపై కాంగ్రెస్ సోమవారంనాడు హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చింది. ఈ ఇద్దరికీ వ్యతిరేకంగా రాజ్యసభా కార్యకలాపాల నిబంధన 188 ప్రకారం రాజ్యసభలో కాంగ్రెస్ చీఫ్‌విప్ జైరామ్ రమేశ్ వేరు వేరుగా ఈ నోటీసులు ఇచ్చారు. శివకుమార్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రకటనలు చేశారని ఆపాదిస్తూ బహిరంగంగా సభను తప్పుతోవ పట్టించారని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్‌కు ఈ నోటీసులు ఇచ్చారు. ఒప్పందాలలో ముస్లింలకు నాలుగుశాతం రిజర్వేషన్ ఇస్తూ కర్ణాటక అసెంబ్లీలో కాంగ్రెస్ ఒక తీర్మానం చేసిందని కుసభా నాయకుడు నడ్డా ఆరోపించి రాజ్యసభను తప్పుతోవ పట్టించారని ఆ హక్కుల ఉల్లంఘన నోటీసులో జైరామ్ రమేశ్ పేర్కొన్నారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జునఖర్గే చేసిన ప్రకటనను కూడా నడ్డా తిరస్కరించారనీ, అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్న ప్రతిపక్షం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి ఇతర వెనుకబడిన తరగతులు మైనారీ వర్గాలవారికి ఇచ్చిన రిజర్వేషన్లను కాలరాసి వారి హక్కులను లాగేసుకుందని జె.పి.నడ్డా రాజ్యసభలో అసత్యాలు వల్లివేశారని జైరామ్ రమేశ్ ఆ హక్కుల ఉల్లంఘన నోటీసులో పేర్కొన్నారు. ప్రతిపక్షాలకు ఏ మాత్రం పశ్చాత్తాపం లేదని కూడా నడ్డా విమర్శించారని గుర్తుచేశారు. ''నడ్డా చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యాలు. ఉద్దేశపూర్వకంగా నడ్డా ఈ వ్యాఖ్యలు చేశారు, కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టను దిగజార్చడంకోసం ఈ వ్యాఖ్యలు చేశారు, ఇది సభాహక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది, సభను తప్పుతోవ పట్టించడమే అవుతుందిఅందువల్ల జె.పి.నడ్డాపై ఈ విషయంలో హక్కుల ఉల్లంఘన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం'' అని ఆ నోటీసులో జైరామ్ రమేశ్ సభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్‌ను కోరారు.అదేవిధంగా రిజిజుపై కూడా వేరే నోటీసు ఛైర్మన్‌కు ఇచ్చారు. ''తనపై అక్రమంగా, అప్రతిష్ఠాకరమైన ఆరోపణలు చేశారని డి.కె.శివకుమార్ తిరస్కరించారు, అందువల్ల రిజిజు కూడా సభను తప్పుతోవ పట్టించే ఆరోపణలు చేశారు, ఇది సభా హక్కుల ఉల్లంఘనే'' అని పేర్కొన్నారు. వీరిద్దరిపై సభాహక్కుల ఉల్లంఘన చర్యల ప్రక్రియను రాజ్యసభలో ప్రారంభించాలని జైరామ్ రమేశ్ కోరారు. అంతకుముందు సభలో రిజిజు ఒక ప్రకటన చేస్తూ, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగంలో మార్పులు చేసి ముస్లింలకు రిజర్వేషన్లు తెస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రకటించారని గుర్తుచేశారు. ఈ ప్రకటనను తాము అంత తేలికగా తీసుకోబోమన్నారు. పార్టీలో ఒక సాధారణ కార్యకర్త నుండి ఈ ప్రకటన రాలేదని, ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న నాయకుడు ఈ ప్రకటన చేశారని రిజిజు అన్నారు.

## జర్నలిస్టుల ఉద్యోగ భద్రతపై సిపిఐ వాయిదా తీర్మానం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు వారికి ఇంటి స్థలం, వైద్య సదుపాయాలు, పెన్షన్ పథకం తదితర సంక్షేమ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ శాసనసభా పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు కో రారు. ఈ మేరకు ఆయన శాసనసభలో వాయిదా తీర్మానం ఇచ్చారు. కాగా సోమవారం ఉ దయం శాసనసభ సమావేశం కాగానే జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ చర్యలపై సి పిఐ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ ప్రకటించారు.

## కేబినేట్ విస్తరణ? (మొదటి పేజీ తరువాయి)

ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్ర నేత రాహుల్ గాంధీ, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ లు హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా పాల్గొన్నారు. సుమారు రెండున్నర గంటల పాటు ఈ సమావేశం జరిగింది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణపై చర్చ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. విస్తరణతో పాటు ఖాళీగా ఉన్న శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఛీఫ్ విప్, మండలిలోని ఇతర పదవులను కూడా సామాజిక సమతూకం ఆధారంగా పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. అలాగే మిగిలిన కార్పొరేషన్ పదవులు, డైరెక్టర్ పదవులు, నామినేటెడ్ పదవులను కూడా త్వరితగతిన నియమకాల చేయాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం. మంత్రి వర్గ విస్తరణలో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మక్తల్ ఎంఎల్ఏ వాకిటి శ్రీహరి పేర్లు వినిపిస్తున్నాయి.

## పారిశ్రామిక విధానం (మొదటి పేజీ తరువాయి)

చేయడంలేదన్నారు. వివిధ జిల్లాల్లో ఉన్న వనరులను ప్రభుత్వంఅధ్యయనం చేసి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం జిల్లాలో పాత బొగ్గు గనుల్లో నిల్వలు తగ్గిపోతున్న క్రమంలో కొత్తవాటిపై దృష్టి సారించాలన్నారు. అక్కడ ఎన్ఎండిసి పరిధిలో 500 ఎకరాల్లో స్పాంజ్ ఐరన్ ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురువుతుందని చెప్పారు. బయ్యారంలో విస్తృతంగా ఐరన్ ఓర్ ఉందని, అక్కడ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్దఎత్తున చర్చ జరగడం, ఏర్పాటుకు కేంద్రం సైతం సుముఖత వ్యక్తం చేయడం, రాష్ట్ర విభజన సమయంలో ఈ అంశాన్ని సైతం పొందపర్చినప్పటకీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇక్కడ ఉక్కు పరిశ్రమ స్థాపించడమా, లేకపోతే ఎన్ఎండిసికి కేటాయిస్తారా ఏదో ఒక్క నిర్ణయం తీసుకోవాలని, లేనట్లయితే కోట్లాది రూపాయాల విలువైన ఖనిజాలు వనరులు వృథాగా ఉండిపోతాయన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఎర్త్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

**మురికివాడల అభివృద్ధికి స్పష్టమైన విధానం ఉండాలి**

హైదరాబాద్‌తో సహా రాష్ట్ర వ్యాప్తంగా మురికివాడల అభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన విధానం తీసుకువచ్చి, ఇందు కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కూనంనేని సాంబశివరావు సూచించారు. గ్రామీణ, పట్టణాభివృద్ధికి సంబంధించి ఎల్‌ఆర్ఎస్, బిఆర్ఎస్‌లను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని లేకపోతే ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందన్నారు. మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు నెలకు రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారని, వారు చనిపోతే అంత్యక్రియలకు గతంలో కొంత డబ్బులు ఇచ్చేవారని, కాంట్రాక్టు కార్మికుల పేరుతో ఇప్పుడు అవి కూడా ఇవ్వడంలేదని చెప్పారు. పట్టణ ప్రాంత పేదలకు ఉపాధి కల్పించి వారిని అదుకునేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలు తీసుకువచ్చి మున్సిపాలిటీలలో కలుపుతుండడంతో ఉపాధిహామీ నష్టం జరుగుతుందని, అలాంటి వారికి న్యాయం చేయాలన్నారు. మున్సిపల్‌కు ప్రత్యేకమైన నిధులు లేవన్నారు. మున్సిపాలిటీలకు గ్రామ పంచాయితీ అభివృద్ధి డబ్బులు ఇవ్వకపోగా, వారు పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బులను సైతం ట్రెజరీ పేరుతో రాష్ట్ర ఖాతాలో జమ చేస్తున్నారని, నిధుల కొరతతో ఆ సంస్థలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. దీనిని సరిదిద్ది వారి పన్నులు వారే వాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దాదాపు 1.20 లక్షల మంది కంట్రాక్టు కార్మికులను తొగిస్తారనే మాట వినిపిస్తోందని, ఇదే నిజమైతే కార్మికులను తొలగించకుండా ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. గిరిజనులకు పోడు భూముల పట్టాలు లేకపోవడంతో వారికి రైతు భరోసా, రైతుబీమా అందడంలేదని, తక్షణమే వారికి పట్టాలను మంజూరు చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల్లో ఎబిసిడి వర్గీకరణ అనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో అవకాశం ఉంటే ఆ వర్గీకరణపై కూడా ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. వృద్యాప్య, వికలాంగులకు ఇతరులకు ఇస్తున్న పెన్షన్లను క్యాన్సర్ లాంటి భయకరమైన వాధుల భారిన పడిన వారికి కూడా వర్తింపజేయాలని ప్రభుత్వానికి కూనంనేని సూచించారు. 50 శాతానికి పైగా అంగ వైకల్యం ఉంటేనే పెన్షన్ అనే నిబంధన ఉందని, అలా కాకుండా 50 శాతం లోపు ఎంత మేరకు అంగవైకల్యం ఉంటే అంతే శాతం పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.

**కొత్తగా మురికి కాల్వ కట్టిస్తే కొత్త జబ్బులు వచ్చినట్లే**

గ్రామాలలో ట్యాంక్‌లను మాత్రం అందంగా నిర్మిస్తున్నారని, కానీ వాటిని కడిగే దిక్కు లేకుండా పోతుందని కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు దీంతో రక్షిత మంచినీరు కాస్తా అరక్షిత నీటిగా మారి జబ్బులకు కారణమవుతున్నాయన్నారు. గ్రామల్లో మురికి కాల్వలను నిర్మిస్తే అక్కడ ఇక కొత్త జబ్బులు వచ్చినట్లేనన్నారు. మురికి కాల్వల నిర్మాణాన్ని ఇంజనీర్లు కనీసం పట్టించుకోపోవడం, వాటిని సరిగ్గా నిర్మిస్తున్నారో లేదో కూడా పట్టించుకోకపోవడంతో మురుగు నీరు సరిగ్గా వెళ్లక పలు రోగాలకు కారణమవుతున్నాయని చెప్పారు. విద్య, ఆర్యోగ రంగాలకు సంబంధించి ప్రత్యేకంగా ఐఎస్ అధికారులను నియమించాలని తద్వారా ఈ రెండు రంగాలు పారదర్శకంగా పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి సమయం మరింత కేటాయించాలని సూచించారు. గతంలో లోన్లు మంజూరై నిధులు విడుదల కాని వారికి వాటిని విడుదల చేయాలన్నారు మైనారిటీ వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఉన్న చట్టాలను పకడ్భందిగా చేయాలి తప్ప వాటిని తొలగించడం సరికాదని కూనంనేని పేర్కొన్నారు.

## శ్రమ దోపిడీ (మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలన్నారు. అసలు ఈ రంగంలో ఎంతమంది ఉద్యోగులు ఉన్నారు? వారు రోజుకు ఎన్ని గంటలు పనిచేస్తున్నారు? వారికి కార్మిక చట్టాలు అమలు అవుతున్నాయా, రిటైర్‌మెంట్ ఉందా, ఎంటే వయో పరిమితి ఎంత? రిటైర్‌మెంట్ తర్వాత ప్రయోజనాలు ఉంటాయా? వారికి చట్టబద్ధంగా ఏమైనా సౌకర్యాలు ఉన్నాయా లేవా అనే తదితర అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని, వీటన్నింటికి ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు చెప్పాలని సాంబశివరావు కోరారు. గీత కార్మికులకు సంబంధించి ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ్ వృత్తిదారులకు చెట్టుపై హక్కులు లేకపోగా, వారికి ఏలాంటి ప్రయోజనాలు లేవని, ప్రమాదాలు జరిగినా నష్ట పరిహారం అందడంలేదని, వారికి సంక్షేమ చర్యలను కల్పించాలని కోరారు.

## హైడ్రాకు సంబంధమే లేదు
(మొదటి పేజీ తరువాయి)

ఎంఐఎం శాసనసభాపక్ష నాయకులు అక్బరుద్దీన్ రియల్ ఎస్టేట్, హైడ్రా, ప్రభుత్వ స్థలాల విక్రయాల అంశాన్ని ప్రస్తావించగా, దీనిపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ప్రభుత్వ స్థలాల కబ్జాలపై ప్రజావాణి, హైడ్రాకు ఫిర్యాదు చేసేందుకు అత్యంత పేదలు, దిగువ మధ్యతరగతుల నుంచి మంచి స్పందన లభిస్తుందని, ఇప్పటి వరకు 9078 ఫిర్యాదులు రాగా, ఇందులో 7241 ఫిర్యాదులను పరిష్కరించామని వివరించారు. అత్యంత పేదలు, దిగువన మధ్యతరగతి ప్రజలు తమకు న్యాయం చేయాలని ఉదయం 6గంటల నుంచే హైడ్రా కార్యాలయం వద్ద వేలాది మంది బారులు తీరుతున్నారని శ్రీధర్‌బాబు తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా కబ్జాలకు గురైన ప్రభుత్వ స్థలాలను రక్షించాలని చాలా మంది హైడ్రాకు ఫిర్యాదు చేస్తున్నారన్నారు.

**మైనారిటీ శాఖలో సిబ్బందిని నియమించండి : అక్బరుద్దీన్ ఒవైసీ**

రియల్ ఎస్టేట్ రంగం పుంజుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని రియల్ వ్యాపారాల్లో విశ్వాసాన్ని కల్పించాలని ఎంఐఎం శాసనసభాపక్ష నాయకులు అక్బరుద్దీన్ ఒవైసీ కోరారు. అంతకుముందు పద్దులపై జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ మైనారిటీ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసినప్పుడే, మైనార్టీల సంక్షేమ కార్య క్రమాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకుంటాయని, తద్వారా అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వానికి సూచించారు. బిసిలకు సంబంధించిన 22 వివిధ కార్పొరేషన్లకు నిధులను కేటాయించినప్పటికీ, అందులో ఏ మాత్రం నిధులను మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి ఎంఎల్‌ఏలు ఇప్పటికైనా కళ్లు తెరవాలని, రాష్ట్రంలో ఒక బిసి నాయకుని అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. విద్యాభ్యాసం పూర్తయినప్పటికీ ఉపకార వేతనాలు సకాలంలో రావడంలేదని, ఉపకార వేతనాల చెల్లింపును కూడా గ్రీన్ ఛానల్‌లో పెట్టాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## టాస్క్ ఫోర్స్ (మొదటి పేజీ తరువాయి)

కుటుంబసభ్యుల ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. వివిధ విద్యాసంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలను 'ఆటంకపరిచే నమూనా'గా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ విషాదాలను మరింత బలమైన అత్యవసర పరిష్కార అవసరం అని తెలిపింది. విద్యార్థులు తమ జీవితాలను ఆశ్రయించే వివిధ కారకాలను పరిష్కరించడానికి మరింత పటిష్టమైన, ప్రతిస్పందించే యంత్రాంగాన్ని తక్షణం ఏర్పాటు చేయవల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పింది. ప్రైవేట్ విద్యాసంస్థలు సహా ఉన్నత విద్యాసంస్థలలో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి విద్యారంగపరిధిలో ఉన్న చట్టాలను అమలుచేయలేకపోవడవల్ల చట్టపరమైన రాజ్యాంగ నిర్మాణం ఒక భయంకరమైన అసమర్థ అవశేషంగా పనిచేస్తుందని వెల్లడించింది.'క్యాంపస్‌లలో విద్యార్థులు ఇలాంటి తీవ్రమైన ఆత్మహత్యలకు పాల్పడకుండా వాటిని నిరోధించేందుకు ఒక గట్టి చర్య చేపట్టాలి' అని ధర్మాసనం తన ఉత్తర్వులో వెల్లడించింది. సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ ఎస్.రవీంద్ర భట్ ఎన్‌టిఎఫ్ ఛైర్‌పర్సన్‌గా ఉంటారని ఉత్తర్వులో పేర్కొంది. ప్రభుత్వాల ఉన్నత విద్య డిపార్ట్‌మెంట్, సామాజిక న్యాయం, చట్టపరమైన వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన కార్యదర్శులు జాతీయ టాస్క్‌ఫోర్స్ ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఉంటారని ఆ ఉత్తర్వులో తెలిపింది. విద్యార్థుల ఆత్మహత్యలకు దారితీసిన ప్రధానమైన కారణాలు గుర్తించి పటిష్ట రక్షణచర్యలు చేపట్టేందుకు అమలులో ఉన్న నిబంధనలు సిఫారసులను విశ్లేషణ చేసుకుని జాతీయ టాస్క్ ఫోర్స్ ఒక సమగ్ర నివేదికను రూపొందించాలని ధర్మాసనం తెలియజేసింది. దీనితో పాటు ఉన్నత విద్యా సంస్థలలో జాతీయ టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అధికారాన్ని కూడా కలిగి ఉంటుందని ధర్మాసనం ఉత్తర్వు వెల్లడించింది. ఢిల్లీ ఐఐటికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడానికి సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించాలని కోరుతూ మరణించిన ఇద్దరు విద్యార్థుల కుటుంబ సభ్యుల అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించడంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈ తీర్పు వెలువరించింది. ఐఐటి ఢిల్లీలో అనిల్‌కుమార్ అనే విద్యార్థి 2023, సెప్టెంబరు 1న తన హాస్టల్ రూమ్‌లో, 2023జులై 8న అయూష్ అష్నా అనే విద్యార్థి తన హాస్టల్ రూమ్‌లో మరణించారు. మరణించిన ఇద్దరు విద్యార్థులు ఎస్‌సి కమ్యూనిటీకి చెందినవారేనని, కులవివక్షే కారణంతో వారు హత్యచేయబడ్డారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.2023లో రాజ్యసభలో కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి రాజ్యసభకు తెలియజేసిన సమాచారంలో 2018లో ఉన్నత విద్యాసంస్థలలో 98మంది విద్యార్థులు మరణించారని, వీటిలో ఐఐటికి చెందిన వారు 39మంది, ఎన్ఐటిలకు చెందిన వారు 25మంది, కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు చెందిన వారు 25మంది, ఐఐఎంలకు చెందిన విద్యార్థులు నలుగురు, ఇద్దరు ఐఐఎస్ఇఆర్‌లకు చెందిన విద్యార్థులు, మరో ఇద్దరు ఐఐఐటిలకు చెందినవారు ఉన్నారని రాజ్యసభకు అందజేసిన సమాచారంలోతెలిపారు. ఢిల్లీ ఐఐటి విద్యార్థుల మరణాలపై 1989 చట్టంలోని ఎస్‌సి, ఎస్‌టి (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) కింద నేరం జరిగిందని ఆరోపిస్తూ సంబంధిత పోలీస్ స్టేషన్లలో 2023 జులై 21న, 2023 సెప్టెంబరు 9న ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ కోసం అప్పిలెంట్లు సంప్రదించినప్పటికీ దానిని పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రఖ్యాత ఢిల్లీ ఐఐటి విద్యాసంస్థలో విద్యార్థుల మరణాలు సంభవిస్తే పోలీసులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొంది. సౌత్‌వెస్ట్ జిల్లా డిసిపి వెంటనే ఇద్దరు విద్యార్థుల మరణాలపై వారి కుటుంబ సభ్యులు రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదుపై కేసు రిజిస్టర్ చేయాలని, ఈ దర్యాప్తును ఏసిపి ర్యాంకు దిగువ అధికారిచే చేయించరాదని ధర్మాసనం ఆదేశించింది. ర్యాగింగ్, అకడమిక్ ప్రెషర్, కుల ఆధారిత వివక్ష, లైంగిక వేధింపులు తదితర సంఘటనలను ఉపేక్షించకూడనివని ధర్మాసనంతెలిపింది.




# జనరల్

STATE NEWS REGIONAL NEWS

## హైదరాబాద్‌ను ఇస్తాంబుల్, అమెరికా చేస్తామన్నారు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** 'హైదరాబాద్‌ను ఇస్తాంబుల్, అమెరికా చేస్తామన్నారు..హుస్సేన్‌సాగర్ కొబ్బరి నీళ్లు అవుతాయని' గత ప్రభుత్వ పెద్దలు అన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శాసనసభలో సోమవారం పద్దుల సందర్భంగా జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ అందరూ హైదరాబాద్ నగరవాసులే, హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలన్నారు. కాంగ్రెస్ హయంలోనే ఓఆర్ఆర్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, హైటెక్ సిటీ నిర్మాణం జరిగాయన్నారు. జనాభా పెరుగుతుందని, అందుకనుగుణంగా హైదరాబాద్‌ను విస్తారిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఫోర్త్ సిటీ అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫార్మా కంపెనీలతో విషం చిమ్మే ప్రయత్నం చేశారని అన్నారు. తాము ఫార్మా కంపెనీని వ్యతిరేకించామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో యువతకు ఉద్యోగాలు రావడానికి అవకాశం ఉంటుందన్నారు. మెట్రోరైల్‌ను విస్తరిస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. సికింద్రాబాద్ నుంచి అల్వాల్ వరకు డబుల్‌డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుందన్నారు.

## కెసిఆర్‌కు మాట్లాడే ముఖం లేదు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** అసెంబ్లీలో మాట్లాడేందుకు కెసిఆర్‌కు ముఖం లేదని ఎంఎల్‌ఎ, విప్ ఆదిశ్రీనివాస్ అన్నారు. ప్రతిపక్ష నేత పదవి క్యాబినెట్ పదవి కాదా? అని ప్రశ్నించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఒకరు పింక్ బుక్, ఒకరు బ్లాక్ బుక్, మరొకరు రెడ్‌బుక్‌లో రాసుకొంటున్నాం అంటున్నారని, ప్రజలు రేవంత్‌రెడ్డి పేరును కెసిఆర్ గుండెల్లో రాశారన్నారు. ఏవరేం బుక్‌లో రాసుకొన్నా తమకేం భయం లేదన్నారు. కెసిఆర్ కుటుంబంలోని నలుగురు తప్ప, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. కించపరిచేలా, ప్రజాస్వామ్యాని ఖూనీ చేసేలా వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు.

## నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదు

### ఎంఎల్‌ఎ, విప్ అడ్లూరి

కెటిఆర్ నోటికొచ్చినట్టు బాధ్యతరాహిత్యంగా మాట్లాడుతున్నారని ఎంఎల్‌ఎ, విప్ అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు. నోరు ఉందని ఏదిపడితే అది మాట్లాడితే మంచి పద్ధతి కాదని సూచించారు. ప్రజలంతా గమనిస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారేంటో చూపిస్తారని చెప్పారు. ఎన్నికలకు ముందు తనపై 16 కేసులు పెట్టి బయటకు రాకుండా చేశారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ఎవరిపై ఎన్ని కేసులు పెట్టారో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. అకాల వర్షాలకు నష్టపోయి పంటలకు వ్యవసాయ శాఖ మంత్రి పరిహారాన్ని ప్రకటించారని, రైతులంతా ధైర్యంగా ఉండాలని సూచించారు. రూ.2లక్షల రుణమాఫీలో సాంకేతిక సమస్యలొచ్చాయని, వాటిని పరిష్కరిస్తామన్నారు.

## నష్టపోయిన రైతులకు రూ.30వేల చొప్పున పరిహారం అందించాలి

### ఎంఎల్‌ఎ పాయల్ శంకర్



వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని బిజెపి ఎంఎల్‌ఎ పాయల్ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..పోయిన బడ్జెట్‌లో పసల్ భీమాకి నిధులు కేటాయించి ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ..నష్టపోయిన పంటలు తాము అసెంబ్లీకి తీసుకువచ్చి దిష్టి తీసుకుపోదామంటే మార్షల్స్ అడ్డుకున్నారని ఆరోపించారు. మార్షల్స్‌పై స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఫసల్‌బీమా పథకం అమలుచేయాలని డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వ హయంలో సిఎంఓ అధికారులు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని బిజెపి సభ్యుడు పాయల్ శంకర్ అన్నారు. పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పరిశీలనను సిఎంఓ కార్యాలయంలో పనిచేసే అధికారులు హెలికాప్టర్ ద్వారా పరిశీలించారన్నారు. రూ.10వేల డిజిల్‌తో సాధారణ వాహనంలో వెళ్లేదానికి, రూ.15 లక్షల ప్రజాధానాన్ని దుబారా చేశారని విమర్శించారు. ప్రజలు అవకాశం ఇచ్చింది ప్రజాధానాన్ని దుర్వినియోగం చేయడానికా? అని ప్రశ్నించారు. హెచ్‌ఎండిఏ పరిధిలో 25 చెరువులను కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అభివృద్ధి చేస్తామని ముందుకు వచ్చిన కంపెనీలు కబ్జా చేశాయని ఆయన ఆరోపించారు. చెరువులను అప్పగించిన వాటి విస్తీర్ణం తగ్గిపోయిందన్నారు. మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేయాలని కోరారు.

## నల్లబ్యాడ్జీలతో అసెంబ్లీకి వచ్చిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో సోమవారం శాసనసభకు వచ్చారు. పూర్తి రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. 'రుణమాఫీ బూటకం.. కాంగిరేసు నాటకం.. రేవంత్ పాపం.. తెలంగాణ రైతన్నకు శాంపం, సంపూర్ణ రుణ మాఫీ చేయాలి చేయాలి. రెండు లక్షల రుణమాఫీపై మాట తిప్పిన కాంగ్రెస్ డౌన్ డౌన్' అని నినాదాలు చేశారు.

## కంకులు, మామిడికాయలతో సభకు..

### రైతులను ఆదుకోవాలని బిజెపి ఎమ్మెల్యేల నిరసన

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిజెపి ఎంఎల్‌ఏలు మొక్కజొన్న కంకులు, మామిడి కాయలతో సోమవారం శాసనసభకు వచ్చారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అయితే మార్షల్స్ వారిని శాసనసభ ఆవరణలోనే అడ్డుకున్నారు. కంకులు, మాడికాయలు సభలోకి అనుమతించలేమని స్పష్టం చేశారు. దీంతో బిజెపి ఎమ్మెల్యేలకు, మార్షల్స్‌కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ దాదాపు 13 జిల్లాల్లో 64 మండలాల్లో 11,298 ఎకరాల్లో నష్టం జరిగినట్లు అంచనా వేశారని, దెబ్బతిన్న పంటల్లో 6,670 ఎకరాల్లో వరి, 4,100 ఎకరాల్లో మొక్కజొన్న, 309 ఎకరాలలో మామిడి, ఇతర పంటలు ఉన్నాయని వివరించారు.

ప్రభుత్వ భూమి కబ్జా జరిగినట్టు నిరూపించకపోతే..

## నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా..

**'కన్జుమర్ బిఆర్‌ఎస్..ఫాదర్ టిఆర్‌ఎస్' పేరుతో భూమి కబ్జా**
**అసెంబ్లీ జీరో అవర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన కబ్జాలు జరిగినట్టు ఆర్‌టిఐ ద్వారా సేకరించిన పత్రాలను తాను స్పీకర్ ముందు పెడుతానని, కబ్జాలు జరగలేదని చెబితే, తాను ముక్కు నేలకు రాసి, తన ఎంఎల్‌ఎ పదవికి రాజీనామా చేసివెళ్లిపోతానని కాంగ్రెస్ ఎంఎల్‌ఎ నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ విసిరారు. శాసనసభలో సోమవారం జరిగిన జిరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ 'కన్జుమర్ నేమ్ బిఆర్‌ఎస్, ఫాదర్ నేమ్ టిఆర్‌ఎస్' పేరుతో ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని, దీనిపైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కబ్జాల విషయమై తాను మంత్రి దృష్టికి తీసుకెళ్తే, వారిపైన(బిఆర్‌ఎస్) చర్యలు తీసుకుంటే సింపతి వస్తుందని తనతో సమాధానం చెప్పారని, ఇంకేంత కాలం సింపతి పేరుతో భయపడుతామని నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన కబ్జా భూములను స్వాధీనం చేసుకుంటే, అప్పులను చెల్లించవచ్చని సూచించారు. ఇప్పటికైనా గత ప్రభుత్వం హయాంలో జరిగిన కబ్జాలపై విచారణ చేపట్టి ఎప్పటి వరకు చర్యలు తీసుకుంటారని, ఆ భూములను ఎప్పటి స్వాధీనం చేసుకుంటారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిన్న మొన్న వచ్చిన పార్టీలకు టివిలు, పత్రికలు ఉన్నాయని, 125 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌కు అవేమీ లేదని, తాము వారి తరహా కబ్జాలకు పాల్పడలేదని వివరించారు. గత ప్రభుత్వం తమపై తప్పుడు కేసులను నమోదు చేసి,వేధింపులకు గురి చేసింది,ఆ కేసుల కారణంగా కాంగ్రెస్ కార్యకర్తలకు పదవులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోసాలకు పాల్పడుతున్న వారిపైన చర్యలు తీసుకోవాలన్నారు.

# విపక్షాల ప్రగతిశీల సిఫార్సులను స్వీకరిస్తాం

**శాసనసభలో పద్దులపై జరిగిన చర్చలో మంత్రి శ్రీధర్‌బాబు**

**ఓవర్‌సీస్, స్కాలర్‌షిప్ పథకాల్లో అర్హులైన లబ్ధిదారుల సమావేశాన్ని నిర్వహించండి : విపక్ష సభ్యులు**



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్, ఉపకార వేతనాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక విషయంలో అన్ని విపక్షాల నుంచి వచ్చే ప్రగతిశీల సిఫార్సులను పరిగణలోకి తీసుకునేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. ''పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, సాంఘిక, మైనార్టీ, మహిళా శిశు, వికలాంగుల, బిసి సంక్షేమ శాఖల, పరిశ్రమలు, వాణిజ్యం, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు'' సంబంధించిన పద్దులపైన శాసనసభలో సోమవారం చర్చ జరిగింది. ఈ చర్చలో ఎంఐఎం శాసనసభాపక్ష నాయకులు అక్బరుద్దీన్ ఒవైసి ఓవర్‌సీస్ సాల్కర్‌షిప్, ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అర్హులైన లబ్ధిదారుల ఎంపిక విషయాన్ని ప్రస్తావించారు. దీనిపైన మంత్రి శ్రీధర్‌బాబు పై విధంగా స్పందించారు. అనంతరం ఈ విషయంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి, సమగ్రంగా చర్చించి, తగిన నిర్ణయం తీసుకోవాలని బిఆర్‌ఎస్, ఎంఐఎం, బిజెపి, సిపిఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. అంతకుముందు అక్బరుద్దీన్ ఒవైసి మాట్లాడుతూ ఓవర్‌సిస్ సాల్కర్‌షిప్ విషయంలో అనర్హులు కూడా లబ్ధిపొందుతున్నారని, ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌లో ధనవంతులు వచ్చారని ఆరోపించారు. ఒక ధనవంతుడు పేదవారి రిజర్వేషన్‌ను ఉపయోగించుకుంటే, అది పేదవారికి అన్యాయం చేసినట్టేనని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌తో విదేశాల్లో విద్యనభ్యసించిన వారు తిరిగి మన దేశానికి సేవలను అందించాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన రిజర్వేషన్‌లో భాగంగా ఒకసారి ఇడబ్ల్యుఎస్ సర్టిఫికెట్ పొందితే, ఆ సర్టిఫికెట్ ఆధారంగా పిజిలో కూడా లబ్ధిపొందుతున్నారని తెలిపారు. ఆర్థిక స్థోమత అంశం ఎప్పటికీ ఒకే తరహా ఉండబోదని, అందుకే ప్రతి ఏడాది ఇడబ్ల్యుఎస్ సర్టిఫికెట్‌ను సమర్పించేలా నిబంధనలు మార్చాలని, తద్వారా నిజమైన అర్హులకు న్యాయం జరుగుతుందని వివరించారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక విషయంలో పలు మార్పులు తీసుకురావాల్సి ఉన్నదని, దీనిపైన అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

**అర్హులైన లబ్ధిదారుల ఎంపిక విషయంలో సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి కూనంనేని సాంబశివరావు**

సిపిఐ శాసనసభాపక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఓవర్‌సిస్ పథకం లాంటి వాటిలో సింహభాగం అర్హులైన వారే ఉన్నారని, ఒకరు, ఇద్దరు అనర్హులు ఉంటే ఉండొచ్చని, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఇప్పటికే నిబంధనలు ఉన్నాయని, దీనిని కొందరు ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. అక్బరుద్దీన్ ఒవైసి చెప్పింది లాజికల్‌గా బాగానే ఉన్నప్పటికీ అమలు తీరులో సమస్యలు వస్తాయని, దీనిపైన సమగ్రంగా చర్చించి, అన్ని కోణాల్లో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని కూనంనేని ప్రభుత్వానికి సూచించారు. ఈ విషయంలో ప్రత్యేకంగా అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలన్నారు.

**గత ప్రభుత్వంలో నియమ,నిబంధనల ప్రకారమే లబ్ధిదారుల ఎంపిక : పల్లా రాజేశ్వర్ రెడ్డి**

బిఆర్‌ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియమ,నిబంధనల మేరకే లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారుల విషయంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.

**ధనవంతులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి: రాకేష్ రెడ్డి :** బిజెపి సభ్యులు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ లాంటి పలు సంక్షేమ పథకాలు ఉన్న వారికే అందుతున్నాయని, కొందరు పేదలకు అందడం లేదని అన్నారు. తన నియోజక వర్గంలో ధనవంతులకు కూడా లబ్ధిపొందుతన్నారని, దీనిపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యం

**గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**

**'తెలంగాణ పంచాయతీ సవరణ-2025 బిల్లు'కు శాసనసభ ఆమోదం**



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పలు గ్రామ పంచాయితీలను మరింత అభివృద్ధిపర్చేడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా 'తెలంగాణ పంచాయతీ సవరణ2025 బిల్లు'ను తీసుకువచ్చామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చెప్పారు. శాసనసభలో సోమవారం 'తెలంగాణ పంచాయతీ సవరణ2025 బిల్లు'ను మంత్రి సీతక్క ప్రవేశపెడుతూ మొత్తం 12,848 గ్రామ పంచాయతీలలో రాష్ట్రంలో 79 గ్రామ పంచాతీలను 8 షెడ్యూల్ నుంచి తొలగించి పురపాలికలలో చేర్చినట్లు చెప్పారు. పలు గ్రామ పంచాయతీల పేర్ల మార్పునకు సంబంధించి కూడా పొందపర్చినట్లు తెలిపారు. వీటితో కొన్ని గ్రామాలను ఒక మండలం నుంచి మరో మండలంలోకి మార్చడం మరికొన్నింటిని తిరిగి షెడ్యూల్ 8లో చేర్చడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని వివరించారు. బిల్లుపై జరిగిన చర్చలో వివిధ పక్షాల సభ్యులు లేవనెత్తిన పలు అంశాలకు అంశాలకు మంత్రి సీతక్క సమాధానమిచ్చారు. కొత్త ప్రతిపాదనలను నిబంధనల ప్రకారం సమర్పిస్తే తప్పక పరిశీలిస్తామని సభ్యులకు మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. అంతకు ముందు బిఆర్‌ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని అర్జున్‌పట్ల, కమలాయపల్లి రెండు గ్రామాలను చేర్యాల మండలంలోకి మార్చడం జరిగిందన్నారు. అయితే అవి రెవెన్యూ పరంగా చేర్యాల మండలంలోకి చేర్చినా ఎంపిడిసిలు మాత్రం మద్దూరు మండలంలోనే ఉన్నాయని, వీటిని చేర్యాల మండలంలోకి చేర్చాలని కోరారు. బిఆర్‌ఎస్ సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హత్నూర మండలంలోని 4 గ్రామాలను జిన్నారం మండలంలోని కలపాలని కోరారు. కాంగ్రెస్ సభ్యులు గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ చిట్యాల మండంలోని గిద్దముత్తారం, కల్వపల్లి రెండు గ్రామ పంచాయితీలను టెక్‌మట్లలో గ్రామ పంచాయితీలో కలపడంతో పాటు ఎంపిటిసి పరిధిని కూడా చేర్చాలన్నారు. కాంగ్రెస్ సభ్యులు ఎ.లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నేరెళ్ల మేజర్ గ్రామపంచాయితీలోని గోవింద్‌పల్లి ప్రత్యేక గ్రామ పంచాయితీని ప్రకటించారు. సభ్యులు వెడ్మ బొజ్జు మాట్లాడుతూ మల్లవపూర్ అనే గ్రామంలో నార్సింగ్ మండలం ఉండాల్సి ఉండగా, చేగుంట మండలంలోని ఉండి పోయింది. భీంరావుపల్లిలో నార్సింగి మండలంలో ఉండాల్సి ఉండగా, ఈ రెండు గ్రామాలను అక్కడిది ఇక్కడికి ఇక్కడిది అక్కడికి మార్చాలని కోరారు. సభ్యులు సంజీవరెడ్డి మాట్లాడుతూ తడకల్ మండలం ఏర్పాటు చేయాలని కోరారు.

## 'బండి' వ్యాఖ్యలపై ప్రజల నిరసన

### ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తమ పార్టీ అధినేత కెసిఆర్‌పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని బిఆర్‌ఎస్ పార్టీ, ప్రజలు తీవ్రంగా నిరసిస్తున్నట్టు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే, విప్ కె.పి.వివేకానంద అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ బిజెపి అధ్యక్ష పదవి తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో ఆ పదవిని దక్కించుకోవడం కోసమా? ఈ వ్యాఖ్యలు అని ప్రశ్నించారు.


తెలంగాణ ప్రభుత్వము
స్పెషల్ డిప్యూటి కలెక్టరు వారి కార్యాలయము (భూసేకరణ)
జోగులాంబగద్వాల జిల్లా

**ఫారం - VII**

**రూడి ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)**

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కుచట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1)మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి)

జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల ప్రొసిడింగ్స్ నెం. G/659/24, తేది. 07.11.2024

ప్రత్యేక ఉపకలెక్టరు, (భూసేకరణ) జె.యల్.ఐ.పి
లేఖ నెం. A2/34/2013, A2/81/2024. తేది. .02.2025

జిల్లా రాజ పత్రం నెం. 03/2025 తేది: 20.02.2025

ఈ దిగువ నిర్ధిష్ట పరిచిన జోగులాంబగద్వాల జిల్లా, గట్టు మండలములో గల అలూరు గ్రామము విస్తీర్ణము **ఎ. 16.12 సెం.లు** ప్రజాప్రయోజనం నిమిత్తము అనగా Ryalampad Balancing Reservoir under Package No. 103 of Jawahar Lift Irrigation Project. నిర్మాణ నిమిత్తము, అవసరమైయున్నదని భావించనైనది. కావున జోగులాంబగద్వాల జిల్లా, గట్టు మండలములో గల అలూరు గ్రామము విస్తీర్ణము **ఎ. 16.12 సెం.లు** గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంనకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

| క్ర. సం. | సర్వే నెం. | [illegible] | [illegible] | భూసేకరణ చేయు విస్తీర్ణము ఎ.సెం.లు | పేరు / చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు) | చెట్లు రకం / సంఖ్య కట్టడం రకం/ విస్తీర్ణం చ.గజాలలో |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 8 | పట్టా | మెట్ట | 3.92 | 1.ఆంజనేయస్వామి దేవాలయం | లేవు |
| 2 | 9 | పట్టా | మెట్ట | 0.18 | 1.ఆంజనేయస్వామి దేవాలయం | లేవు |
| 3 | 323 | పట్టా | మెట్ట | 2.385 | 1)మంగళి పాండురంగ తండ్రి రామన్న<br>2)మంగళి దుర్వన్న తండ్రి రామన్న<br>3)గోపాల్ తండ్రి బుద్దన్న<br>4)సాకమ్మ భర్త దత్తన్న<br>5) శివన్న తండ్రి చిన్నయ్య<br>6)శివనారాయణ తండ్రి చిన్నయ్య<br>7) విశ్వనాథం తండ్రి చిన్నయ్య<br>8) వెంకటేష్ తండ్రి చిన్నయ్య<br>9)రామన్న తండ్రి మల్దకల్<br>10) తిమ్మన్న తండ్రి తిమ్మప్ప<br>11)పాండురంగ తండ్రి రామన్న<br>12)రామకృష్ణ తండ్రి రామన్న<br>13) మంగళి సిద్దమ్మ భర్త రామన్న<br>14)మంగలి రాములు తండ్రి నర్సింహులు<br>15) మంగలి నర్సింహులు తండ్రి రాములు<br>**అనుభవదారులు**<br>1)శివ కుమార్ తండ్రి రామన్న<br>2) నర్సింహులు తండ్రి రాములు | లేవు |
| 4 | 324 | పట్టా | మెట్ట | 0.55 | 1. మంగలి సిద్దమ్మ భర్త రామన్న<br>2.నర్సమ్మ<br>3.రాములు తండ్రి నర్సింహులు<br>4. మంగలి నర్సింహులు తండ్రి రాములు<br>5.సాకమ్మ<br>6. రామన్న | లేవు |
| 5 | 325 | పట్టా | మెట్ట | 5.055 | 1. మంగలి నర్సింహులు తండ్రి రాములు<br>2. మంగలి రాముడు తండ్రి నర్సింహులు<br>3. తిమ్మన్న తండ్రి తిమ్మప్ప<br>4.పాండురంగ తండ్రి రామన్న<br>5. రామక్రిష్ణ తండ్రి రామన్న<br>6. దుర్వన్న<br>7.గోపాల్ తండ్రి బుద్దన్న<br>8. సాకమ్మ భర్త దంతన్న<br>9. శివన్న తండ్రి చిన్నయ్య<br>10.శివ నారాయణ తండ్రి చిన్నయ్య<br>11.విశ్వనాథ్ తండ్రి చిన్నయ్య<br>12. వెంకటేష్ తండ్రి చిన్నయ్య<br>13.మంగలి సిద్దమ్మ భర్త రామన్న<br>14.మంగలి సాకమ్మ భర్త దత్తన్న<br>**అనుభవదారులు**<br>1)క్రిష్ణయ్య తండ్రి మల్దకల్<br>2) నర్సింహులు తండ్రి రాములు<br>3)శివ కుమార్ తండ్రి రామన్న | లేవు |
| 6 | 326 | పట్టా | మెట్ట | 4.03 | 1. తిమ్మన్న తండ్రి తిమ్మప్ప<br>2. పాండురంగ తండ్రి రామన్న<br>3. రామక్రిష్ణ తండ్రి రామన్న<br>4. దువ్వన్న<br>5.గోపాల్ తండ్రి బుద్దన్న<br>6. సాకమ్మ భర్త దత్తన్న<br>7.శివ నారాయణ తండ్రి దత్తన్న<br>8.విశ్వనాథం<br>9. మంగలి నర్సింహులు తండ్రి రాములు<br>10. వెంకటేష్<br>11. రామన్న<br>12.గోపాల్ తండ్రి బుద్దన్న<br>13.మంగలి సిద్దమ్మ భర్త రామన్న | లేవు |
| మొత్తం విస్తీర్ణం | | | | 16.12 | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు నిర్వాసితులు కాలేదు మరియు జివనోపాధి కోల్పోలేదు. కావున పునరావసం మరియు పునరుపాధి కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

భూసేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోతమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టరు. జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గద్వాల

సం/- అదనపు కలెక్టరు (రెవిన్యూ) జోగులాంబ గద్వాల జిల్లా

సం/- కలెక్టరు జోగులాంబ గద్వాల జిల్లా

DIPR RO NO. 828/LA/PP/Advt/Pub/2024-25


### పురపాలక సంఘాల సవరణ -2025'

# బిల్లుకు శాసనసభ ఆమోదం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** 'పురపాలక సంఘాల సవరణ 2025' బిల్లుకు శాసనసభ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ బిల్లును శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా బిల్లు ముఖ్య ఉద్దేశాలను మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. వివిధ గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ, కొత్తగా మున్సిపాలిటలను ఏర్పాటు చేయడం, అలాగే పలు గ్రామాలను ప్రస్తుతం ఉన్న మున్సిపాలిటీలలో విలీనం చేయడం, మున్సిపల్ ఛైర్మన్లకు, కార్పొరేషన్ మేయర్ ఎన్నికలలో రాజ్యసభ సభ్యులకు ఓటు హక్కును కల్పించడం, ప్రైవేట్ ఆస్తులను ఎన్నికల కోసం వినియోగించుకునే వెసులుబాటు కల్పించేలా చట్ట సవరణ చేస్తూ బిల్లును తీసుకువచ్చినట్టు వివరించారు. ఒర్‌ఆర్‌లోపల ఉన్న మున్సిపాలిటీలు జిహెచ్‌ఎంసిలో విలీన విషయాన్ని సమగ్రంగా పరిశీలించి, అందరితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామి చెప్పారు. పన్నులను హేతుబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీలలో విలీనమైన గ్రామాలలో ఉపాధి హామి కూలీలకు నష్టం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

**పాల్వంచ, కొత్తగూడెం కార్పొరేషన్లు ఏర్పాటు పట్ల కూనంనేని ధన్యవాదాలు**

అంతకుముందు బిల్లుపై జరిగిన చర్చలో సిపిఐ శాసనసభాపక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పాల్వాంచ, కొత్తగూడెంను కార్పొరేషన్లుగా ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రివర్గానికి, అధికారులకు ధన్యావాదాలు తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు మల్‌రెడ్డిరంగారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలుగానే ఉంటే స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండేవారని, అలాగే సిబ్బంది కూడా సరిపోను ఉంటారన్నారు. మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేయడం ద్వారా ఈ రెండు సమస్యలు వచ్చే అవకాశం ఉన్నదని, ఆదరాబాదరా కాకుండా అన్ని అలోచించి చేయాలని సూచించారు. బిఆర్‌ఎస్ సభ్యులు సి.హెచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఉన్న 61 గ్రామాలను మున్సిపాలిటీలుగా విలీనం చేయడం, కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రింగ్‌రోడ్డు లోపల ఉన్న ఈ మున్సిపాలిటీలను జిహెచ్‌ఎంసిలో కలుపుతారని ప్రజల్లో భయందోళన వ్యక్తం అవుతోందని, జిహెచ్ ఎంసిలో విలీనం చేయబోమని హామీ ఇవ్వాలని ఆయన మంత్రిని కోరారు. బిఆర్‌ఎస్ సభ్యులు కె.పి.వివేకానంద మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన మున్సిపాల్టీలు అభివృద్ధి సాధించిన తర్వాతనే,వాటిని కార్పొరేషన్లలో విలీనం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీలను వెనువెంటనే కార్పొరేషన్లలో విలీనం చేస్తే అభివృద్ధి కుంటు పడదంతో పాటు ప్రజలకు కూడా ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. తోట లక్ష్మి కాంతా రావు మాట్లాడుతూ జుక్కల్‌లో ప్రప్రథమంగా బిచ్కుంద్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం పట్ల అభినంధనలు తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు రామచంద్రానాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో తమ పార్టీ నాయకులను రాజకీయ పదవులను కల్పించేందుకు మున్సిపాలిటీగా చేశారన్నారు.

### హైదరాబాద్‌లో ముంబయి

# టివి ఆర్టిస్ట్‌పై అత్యాచారయత్నం

**నలుగురిపై కేసు నమోదు**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఒక దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వెల్కమ్ గర్ల్‌గా పనిచేసేందుకు హైదరాబాద్‌కు వచ్చిన ముంబయికి చెందిన ఫిల్మ్ టివి ఆర్టిస్ట్‌పై అత్యాచారయత్నం జరిగింది. బాధితురాలు 100 నెంబర్‌కు ఫోన్ చేయడంతో పోలీసులు వచ్చి బాధితురాలిని రక్షించిన సంఘటన మాసాబ్‌ట్యాంక్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల 21వ తేదీన చోటుచేసుకుంది. సిఐ పరశురామ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ముంబాయిలోని పాటలీపుత్రనగర్‌కు చెందిన ఫిల్మ్ టివి ఆర్టిస్ట్ శ్రీఅంతరా బెనర్జీ (30)కి ఈనెల 17న హైదరాబాద్‌కు చెందిన పంకజ్, గాయత్రిలు ఫోన్ చేశారు. హైదరాబాద్‌లో 22న ఒక దుకాణ ప్రారంభ కార్యక్రమం ఉందని, అందులో ఈవెంట్ వెల్కమ్ గర్ల్‌గా పనిచేయాలని అందుకు రూ.20 వేలు ఇస్తారని చెప్పారు. అందుకు అంగీకరించిన బెనర్జీ మరుసటి రోజు రాత్రి 10 గంటలకు విమానం ద్వారా హైదరాబాద్‌కు చేరుకున్న బెనర్జీకి మాసాబ్‌ట్యాంక్‌లోని సత్య అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం 402లో వసతి కల్పించారు. అయితే 21వ తేదీ రాత్రి 11 గంటలకు నరేష్, నరేష్ తల్లి, గాయత్రి, పంకజ్ మరికొందరు బెనర్జీని వ్యభిచారం చేయాలని బెదిరించి దాడి చేశారు. అందుకు ఆమె అంగీకరించలేదు, వారితో ప్రతిఘటించింది. దీంతో ఆమెను ఆ గదిలోనే పెట్టి తాళం వేసి వెళ్లిపోయారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధితురాలు 100 నెంబర్‌కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని చెప్పింది. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను రక్షించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులపై బిఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద, పిటా చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**ఎంఎంటిఎస్‌లో యువతిపై అత్యాచార యత్నం**

ఎంఎంటిఎస్ రైలులో బోగిలో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ యువకుడు అత్యాచార యత్నానికి ఒడిగట్టాడు. అతని బారి నుంచి తప్పించుకునే క్రమంలో బాధిత యువతి రైలులోంచి కిందకు దూకేసింది. దీంతో గాయపడిన బాధితురాలిని చికిత్స నిమిత్తం గాంధీఆసుపత్రికి పోలీసులు తరలించారు. అత్యాచార యత్నానికి పాల్పడిన యువకుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎంఎంటిఎస్ నుండి దూకి గాయాలపాలై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతి కుటుంబ సభ్యులతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్‌లో పరామర్శించారు. జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతపురం జిల్లాకు చెందిన ఆ యువతి కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మెరుగైన చికిత్స కోసం కార్పోరేట్ ఆసుపత్రికి తరలిస్తామని భరోసా ఇచ్చారు.



## మిస్టర్ రేవంత్ రెడ్డీ... చిల్లర రాజకీయాలు మానుకో

**మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం**

**ప్రజాపక్షం/గజ్వేల్ :** మిస్టర్ రేవంత్ రెడ్డీ చిల్లర రాజకీయాలు మానుకొని గజ్వేల్ అభివృద్ధికి చొరవ చూపాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే గజ్వేల్ అద్భుత ప్రగతి సాధించగా, రూ. 1260 కోట్ల వ్యయంతో మల్లన్న సాగర్ నిర్వాసితులకు వివిధ ప్యాకేజీలు వర్తింపజేసినట్లు స్పష్టం చేశారు. కెసిఆర్ కృషి ఫలితంగా మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ల నిర్మాణంతో ఈ ప్రాంతం ధాన్యపు రాశులతో కళకళలాడగా, దరిద్రపు పాలన చేస్తున్నట్లు ఎద్దేవా చేశారు.

# ప్రజాపక్షం

మంగళవారం, మార్చి 25

## బంగ్లాదేశ్ గమ్యం ఎటు?

బంగ్లాదేశ్‌లో ఈ సంవత్సరం ఎన్నికలు జరుగుతాయా? ఆగస్టులో విద్యార్థి ఉద్యమంతో పద వీచ్యుతురాలైన అధ్యక్షురాలు షేక్ హసీనా పార్టీ అవామీలీగ్ భవితవ్యం ఏమిటి? అమెరికా, చైనా, భారత్ ప్రభావాల మధ్య బంగ్లాదేశ్ ఎటు మొగ్గుతుంది. పాకిస్థాన్ అనుకూల శక్తుల పాత్రేమిటి? సైన్యం తటస్థతను కొనసాగించగలుగుతుందా? ఈ రాజకీయ కల్లోలిత దేశంలో గత వారం రోజులుగా జరుగుతున్న అసాధారణ పరిణామాలు ప్రత్యేకించి గమనించదగినవి. ముఖ్యంగా, తమ దేశాన్ని సైన్యం నియంత్రణలోకి తీసుకోబోతుందా అనే ప్రశ్న ఢాకాలో చర్చనీయాంశంగా ఉంది. గతవారంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంల్లో అత్యంత వివాదాస్పద పోస్టులు, యూ ట్యూబ్ ఛానల్స్‌లో ఇంటర్వ్యూలు చోటుచేసుకున్నాయి. ఉన్నత సైనికాధికారులు ప్రకటనలు, సమావేశాల ద్వారా లాంఛనంగా, అనధికారికంగా జోక్యం చేసుకున్నారు.

అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ గత సోమవారం ఢిల్లీలో బంగ్లా పరిస్థితులపై చేసిన వ్యాఖ్యలు వీటికి నేపథ్యం. హిందూ కమ్యూనిటీలకు భద్రత కల్పించటంలో యూనుస్ తాత్కాలిక ప్రభుత్వం విఫలమైందని, అంతర్జాతీయ టెర్రరిస్టు సంబంధాలున్న ఛాందసవాద గ్రూపులతో ప్రభుత్వం వ్యవహారం చేస్తోందని ఆమె విమర్శించారు. యూనుస్ ప్రభుత్వం ఆ వ్యాఖ్యలను అతిశయోక్తులుగా ఖండించింది. అయితే రాజకీయ క్రమాన్ని ప్రభావితం చేసేందుకు ఢాకాలో సిఐఎ పాత్ర పెరుగుదలకు సంకేతంగా గబ్బార్ వ్యాఖ్యలను కొందరు చూస్తున్నా రు.

ప్రధానంగా ఆగస్టు విద్యార్థుల ఉద్యమం నాయకులతో ఏర్పడిన కొత్త రాజకీయ పార్టీ నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సిపి) అధికార ప్రతినిధి ఫేస్‌బుక్ పోస్ట్ కలకలం సృష్టించింది. దాని సారాంశం : సైన్యాధ్యక్షుడు గతవారం మా ప్రతినిధి వర్గంతో సమావేశం జరిపారు. జాతీయ ఎన్నికలు త్వరలో జరగాలి, అన్ని పార్టీలు – పునర్నిర్మాణం జరిగిన అవామీలీగ్ సహా – అన్ని పార్టీలు పాల్గొనాలి. అది షేక్ హసీనా, ఆమె సహచరులు లేని కొత్త అవామీలీగ్ అని ఆయన చెప్పారు. బలహీనపడిన అవామీలీగ్ ఎన్నికల్లో పాల్గొంటే వాటికి పరిపూర్ణత వస్తుందని ఆయన చెప్పారట! ఈ ప్రతిపాదనకు అంగీకరించాలని తమపై ఒత్తిడి తెచ్చినా తాము తిరస్కరించామని ఎన్‌సిపి విద్యార్థి నాయకుడు హస్నత్ అబ్దుల్లా చెప్పారు. అంగీకరించకపోతే పర్యవసానాలుంటాయని సైన్యాధిపతి బెదిరించారని కూడ ఆయన అన్నాడు.

ఇదిలావుండగా, సైన్యాధిపతి వకార్ – ఉజ్–జమాన్ మార్చి 23న జిఒసి కమాండర్‌లు అందరితో ఉన్నతస్థాయి సమావేశం జరిపారు. నౌకా, వైమానిక దళ అధిపతులు కూడా పాల్గొన్నారు. వారు దేశంలో పరిస్థితిని, సైన్యంపై విద్యార్థి నాయకుల బాహాట నిందలను చర్చించినట్లు ఢాకా సమాచారం. సున్నితమైన ప్రాంతాల్లో కి పాకిస్థాన్ సైన్యాన్ని అనుమతించాలని ఇస్లామాబాద్ అనుకూల అధికారులు కొందరు చేసిన సూచనను జనరల్ జమాన్ తిరస్కరించారని చెప్పబడుతున్నది. సాధ్యమైనంత త్వరలో జాతీయ ఎన్నికలు పారదర్శకంగా జరిగేటట్లు చూడాలని, దేశంలో శాంతి–భద్రతల నిర్వహణలో సైన్యానికి మరిన్ని అధికారాలు ఉండాలని ఆ సమావేశం ఏకాభిప్రాయంగా తెలుస్తోంది.

బంగ్లాదేశ్‌లో సిఐఎ పాత్రపై ముమ్మరంగా చర్చ జరుగుతోంది. జులై–ఆగస్టు నిరసనకారులకు అమెరికా ఎంబసీతో మొదటినుంచి సంబంధం ఉన్నట్లు డాక్టర్ యూనుస్ సలహాదారు ఆసిఫ్ మొహమ్మద్ ఒక టివి ఛానల్‌కు ఇంటర్వ్యూలో చెప్పటం దీనికి ఆజ్యం పోసింది. షేక్ హసీనా ఆగస్టు 5న భారత్ వెళ్లనట్లయితే సైన్యం ఆమెను తొలగించేదని కూడా ఆయన అన్నారు. 2024 జులై–ఆగస్టు ఆందోళనల వెనుక అమెరికా హస్తం ఉందనే వాదనకది బలం చేకూర్చుతున్నది. ట్రంప్ ప్రభుత్వం తమ వైఖరిని స్పష్టం చేయకపోగా, ఆ విషయాలను ప్రధాని మోదీ చూసుకుంటారని అనటం భారత్ పట్ల అనుమానాలను పెంచుతోంది.

కాగా పాలనానుభవం ఉన్న బిఎన్‌పి ఎన్నికల విషయంలో సైన్యం వైఖరిని బలపరిచిం ది. ఆ పార్టీ 2024 ఎన్నికలను బహిష్కరించింది. లండన్‌లో చికిత్స పొందుతున్న బేగం జియా వచ్చే నెలలో తిరిగి వస్తారని భావించబడుతున్నది. కొత్త పార్టీ ఎన్‌సిపి వైఖరే ఆసక్తిదాయకం. ఎన్నికలకు అవామీలీగ్‌ను అనుమతించటంపై బిఎన్‌పితో, సైన్యంతో అది విభేదిస్తున్నది. విద్యార్థి నాయకుల సైన్యం వ్యతిరేక వ్యాఖ్యలపట్ల సైన్యం సంతోషంగా లేదు. ఇక అమెరికా, చైనా వైఖరి కీలకం కానుంది. భారతదేశ రాజకీయ, ఆర్థిక పెట్టుబడి నిష్ఫలమవుతున్నది. దాడులనుండి హిందువులకు భద్రత కోరటం – అవసరమే కాని అదొక్కటే మోదీ ప్రభుత్వ ఎజెండా కాకూడదు. ఏ ప్రభుత్వం ఏర్పడినా ఆ పొరుగుదేశంతో ద్వైపాక్షిక, స్నేహ సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

# ఘోరంగా విఫలమైన 'ఆత్మ నిర్భరత'!



ఎం. కోటేశ్వరరావు

చైనా నుంచి బయటకు వచ్చే ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలను ఆకర్షించేందుకు, నరేంద్రమోదీ ప్రభుత్వం మేకిన్, మేడిన్ ఇండియా పథకాలను కొనసాగింపుగా ఆత్మనిర్భరత పథకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దానిలో భాగంగా ఉత్పాదకతతో ముడిపడిన నగదు ప్రోత్సాహక పథకాన్ని (పిఎల్ఐ) ప్రధాని నరేంద్రమోదీ ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారు. అది ఆశించిన లక్ష్యాలకు సుదూరంగా ఉండటంతో నిలిపివేయాలని నిర్ణయించినట్లు రాయిటర్ వార్తా సంస్థ పేర్కొన్నది. జాతీయ పత్రికలన్నీ ప్రముఖంగా ఈ వార్తను ఇచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం శనివారం నాడు పిఐబి ద్వారా ఒక ప్రకటనను విడుదల చేసింది. దాన్ని కొనసాగిస్తున్నట్లు లేదా నిలిపివేస్తున్నట్లుగానీ చెప్పకుండా ఆ పథకం ద్వారా జరిగిందాన్ని గురించి పెద్ద వివరణ ఇచ్చింది. పిఎల్ఐ పథకం కింద రు.1.97లక్షల కోట్ల రూపాయలను(డాలర్లలో 23 బిలియన్లు) కేంద్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహం ఇచ్చేందుకు పక్కన పెట్టింది. ఈ మొత్తాన్ని 2019–20 ఆర్థిక సంవత్సరంతో ప్రారంభించి నాలుగు లేదా ఆరు సంవత్సరాలలో ఉత్పత్తి, ఎగుమతులు చేసే సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించారు. దీన్ని అమలు జరిపితే జిడిపిలో పారిశ్రామిక ఉత్పత్తి వాటా 25శాతానికి పెరుగుతుందని చెప్పారు. ఈ పథకాన్ని గతంలో ప్రకటించిన 14పైలట్ రంగాలు, నిర్దేశించిన గడువును పొడిగించకూడదని నిర్ణయించినట్లు వార్త. వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ పథకాన్ని సమీక్షించి ఈ మేరకు నిర్ణయించిందని, తనకు అందిన ఆ నివేదిక వెల్లడించిందని రాయిటర్స్ పేర్కొన్నది. ఈ పథక వైఫల్యం గురించి వ్యాఖ్యానించాలని కోరగా ప్రధాని కార్యాలయం, వాణిజ్య మంత్రిత్వశాఖ స్పందించలేదని వార్తా సంస్థ పేర్కొన్నది. ఈ పథకాన్ని నిలిపివేసినంత మాత్రాన ఉత్పాదక లక్ష్యాలను వదలివేసిన ట్లు కాదని, ప్రత్యామ్నాయాలను రూపొందిస్తారని ఇద్దరు అధికారు లు చెప్పినట్లు కూడా పేర్కొన్నది. కేంద్ర ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్న వివరాలు కూడా పిఎల్ఐ పథక వైఫల్యాలను నిర్ధారించాయి.

రాయిటర్స్ వార్త సారాంశం దిగువ విధంగా ఉంది. యాపిల్ ఫోన్లను సరఫరా చేసే ఫాక్స్‌కాన్, రిలయన్స్‌తో సహా 750 కంపెనీలు ఈ పథకం కింద రాయితీ పొందేందుకు దరఖాస్తు చేసుకున్నాయి. పథకం గడువును పెంచాలని అనేక సంస్థలు కోరినప్పటికీ అంగీకరించకూడదని అధికారులు తమ అభిప్రాయాలను సమీక్షలో నమోదు చేశారు. అనేక సంస్థలు ఉత్పత్తిని ప్రారంభించలేదు. దారిలో ఉన్న వారు కూడా నత్తనడక నడుస్తున్నట్లు తేలింది. 2024 అక్టోబరు నాటికి కొన్ని సంస్థలు 151.93 బిలియన్ డాలర్ల విలువగల వస్తూత్పత్తి చేశాయని, ఇది నిర్దేశిత లక్ష్యంలో 37శాతమే అని తేలింది. ప్రోత్సాహకం కింద పక్కన పెట్టిన 2,300 కోట్ల డాలర్లకు గాను ఇప్పటివరకు సంస్థలకు చెల్లించింది కేవలం 173 కోట్ల డాలర్లు లేదా ఎనిమిది శాతం మాత్రమేనని కూడా తేలింది. ఈ పథకం ప్రారంభించినపుడు ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామిక ఉత్పాదకత వాటా 15.4శాతం ఉండగా ప్రస్తుతం 14.3శాతానికి పడిపోయింది. పిఎల్ఐ పథకం వలన ఔషధ, సెల్‌ఫోన్ల ఉత్పత్తి విపరీతంగా పెరిగినట్లు గతేడాది ప్రభుత్వం సమర్ధించుకుంది. కనీస వృద్ధి లక్ష్యాలను చేరుకోని కారణంగా కొన్ని నమోదైన సంస్థలకు ప్రోత్సాహకాలు ఇవ్వలేదని సమీక్ష నివేదికలో పేర్కొన్నారు.

సోలార్ రంగంలో పన్నెండు కంపెనీలు నమోదు కాగా వాటిలో రిలయన్స్, అదానీ, జెఎస్‌డబ్ల్యుతో సహా ఎనిమిది లక్ష్యాలకు చేరే అవకాశం లేదని 2024 డిసెంబరు సమీక్షలో తేలింది. 2027 నాటికి ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించినదానిలో రిలయన్స్ కంపెనీ కూడా 50శాతానికి మించే అవకాశం లేదని వెల్లడైంది. అప్పటికి పథకం గడువు ముగిసిపోతుంది. అదానీ కంపెనీ తయారీకి అవసరమైన పరికరాలనే కొనుగోలు చేయలేదు. పథకం గడువు 2027 తరువాత పొడిగించాలని పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ చేసిన వినతిని వాణిజ్యశాఖ తిరస్కరించింది. అసలు పనిచేయని వారికి లబ్ది చేకూర్చటం తగనిపని అని పేర్కొన్నది. ఉక్కు రంగంలో నమోదైన 58 కంపెనీలలో ఎలాంటి పురోగతి లేని 14ను జాబితా నుంచి తొలగించారు.

రాయిటర్స్ వార్త తరువాత శనివారం నాడు పిఐబి విడుదల చేసిన ప్రకటనలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయిః పిఎల్ఐ పథకంతో స్థానిక ఉత్పత్తి పెరిగింది, కొత్త ఉపాధి వచ్చింది, ఎగుమతులకు ప్రోత్సాహం వచ్చింది. 2024 నవంబరు నాటికి ప్రోత్సాహక మొత్తం కారణంగా రు.1.61లక్షల కోట్ల పెట్టుబడి రాగా, 14లక్షల కోట్ల మేర ఉత్పత్తి జరిగింది, రు.5.31లక్షల కోట్ల మేర ఎగుమతులు జరిగాయి, 11.5లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వచ్చాయి. పద్నాలుగు రంగాలలో 764 దరఖాస్తులను ఆమోదించగా వాటిలో 176ఎంఎస్ఎంఇ సంస్థలున్నాయి. పది రంగాల పరిశ్రమలకు



ప్రోత్సాహక మొత్తం రు.14,020 కోట్లు విడుదల చేశారు. అనేక పరిశ్రమలు అమలు దశలో ఉన్నాయి, తరువాత అవి ప్రోత్సాహకాలకు దరఖాస్తులు చేస్తాయి. ఉక్కు రంగంలో రు.27,106 కోట్ల మేరకు పెట్టుబడులు పెడతామని చెప్పిన కంపెనీలు రు.20వేల కోట్లు పెట్టాయని, తొమ్మిది వేల మందికి ఉపాధి దొరికిందని, ఇప్పటి వరకు 48 కోట్లు ప్రోత్సాహకం ఇచ్చినట్లు, 58 ప్రాజెక్టులకు గాను 14 వెనక్కు తగ్గినట్లు, పిఎల్ఐ రెండవ దశలో ఇరవై అయిదు వేల కోట్ల పెట్టుబడులతో 35కంపెనీలు ఆసక్తి చూపినట్లు పేర్కొన్నది. కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పినప్పటికీ నాలుగు సంవత్సరాల తరువాత రు.1.97లక్షల కోట్ల సబ్సిడీ మొత్తంలో విడుదల చేసింది రు.14,100 కోట్లే అని స్వయంగా చెప్పిందంటే ఏడుశాతం మొత్తం కూడా ఖర్చు కాలేదు, రాయిటర్స్ కథనం వాస్తవమే అని తేలింది. మేకిన్, మేడిన్ ఇండియా, ఆత్మనిర్భరత పేర్లతో పదేండ్లుగా కాలక్షేపం చేసినా ఫలితం దక్కలేదు గనుక మరొక పేరుతో ప్రయోగాలు చేస్తారేమో చూడాల్సి ఉంది.

భారత్‌ను ఎదగనీయకుండా చైనా చూస్తున్నదని వివేక్ వంటి వారు చెప్పటం ఆడలేక మద్దెల ఓడు అనటం తప్ప మరొకటి కాదు. భారత పరిశ్రమలకు అవసరమైన కీలక విద్యుత్ వాహనాల విడిభాగాలు, సోలార్ మాడ్యూల్స్, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అవసరమైన పరికరాలను చైనా అడ్డుకుంటున్నదని, భారత సరఫరా గొలుసు సామర్ధ్యాన్ని నిర్మించకుండా తన కార్పొరేట్లను నిరోధిస్తూ ఫాక్స్‌కాన్, బివైడి కంపెనీల విస్తరణను నిరుత్సాహపరుస్తున్నదని వివేక్ ఖత్రి ఆరోపించారు. ప్రపంచ ఐఫోన్ ఉత్పత్తిలో నాలుగో వంతు భారత్‌లో చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ 15శాతమే జరుగుతున్నదన్నారు. భారత్ 26 బిలియన్ డాలర్ల విలువగల ఎలక్ట్రానిక్స్ ఎగుమతి చేస్తుండగా వియత్నాం 126 బిలియన్ డాలర్లు చేస్తున్నదని, తైవాన్, జపాన్ సంస్థలు వెనక్కు పోతున్నట్లు చెప్పారు. జపాన్‌కు చెందిన పదింటిలో ఒక కంపెనీ మాత్రమే భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు చూస్తున్నదని అది కూడా నియంత్రణల సంక్లిష్టత, రెడ్ టేప్, అమలు జరపగలమా లేదా అన్న అనిశ్చితి ఉన్నట్లు చెప్పిందని వెల్లడించారు. తక్కువ విలువగల పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులను భాగస్వామ్య దేశాలకు అప్పగిస్తూ కీలకమైన, మేథోసంపత్తి హక్కులున్నవాటిని చైనా అట్టిపెట్టుకుంటున్నదని, దీర్ఘకాలిక ప్రాతిపదిక మీద మొరాకో నుంచి మెక్సికో వరకు పారిశ్రామిక నడవాలను నిర్మిస్తున్నదని, తన అవసరాలకు అనుగుణంగా ప్రపంచీకరణను మలుచుకుంటున్నదని ఖత్రి విమర్శించారు.

భారత్ ముందుకు పోతుంటే అడ్డుకుంటున్నదని చైనాను నిందించేవారు నిత్యం కనిపిస్తారు. గతంలో చైనాను చక్రబంధం చేస్తే దాన్నుంచి బయటపడేందుకు అది అనుసరించిన విధానాలు తప్ప ప్రత్యేకించి ఎవరూ చేయూతనిచ్చి పైకి లేపలేదు. ధనిక దేశాలు తమ వద్ద మూలుగుతున్న పెట్టుబడులను అలాగే ఉంచుకుంటే వడ్డీ కూడా రాని స్థితిలో చైనాలో పెట్టుబడులు పెట్టాయి తప్ప కమ్యూనిస్టుల మీద ప్రేమతో కాదు. జపాన్‌లో ఎవరన్నా డబ్బుదాచుకోవాలంటే బ్యాంకులకు ఎదురు చెల్లించాలి తప్ప ఎలాంటి వడ్డీ ఉండదు. ధనిక దేశాల్లో శ్రామికులకు ఎక్కువ మొత్తాలు వేతనాలు చెల్లించాలి, చైనాలో జనాభా ఎక్కువ గనుక చౌకగా పనిచేయించుకొని ఉత్పత్తి ఖర్చు లు తగ్గించుకోవాలని అవే ధనికదేశాలు చూశాయి. తమ జనానికి పని చూపాలి, అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులు కావాలి గనుక చైనా సంస్కరణల బాట పట్టి నేటి స్థితికి ఎదిగింది, దానికి అది అనుసరించిన స్థిరమైన, విశ్వసనీయమైన విధానాలే కారణం. ఆత్మనిర్భరత పేరుతో రెండు లక్షల కోట్ల నగదు ప్రోత్సాహం ఇస్తామన్నా కంపెనీలు ఎందుకు రాలేదో, వచ్చినవి ఎందుకు ఉత్పత్తిచేయటం లేదో ఆలోచించాల్సిందిపోయి, చైనా అడ్డుకున్నదని చెబితే కుదురుతుందా!

ఇప్పటికీ చైనా గురించి అనేక అతిశయోక్తులు, అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. చౌకరకం వస్తువులను మాత్రమే ఉత్పత్తి చేస్తుందన్నది వాటిలో ఒకటి. అలాంటి వస్తువులను దిగుమతి చేసుకోవటంలో నరేంద్రమోదీ రికార్డులను బద్దలు కొట్టారు, అమెరికా, ఐరోపా దేశాలకు అవి లేకపోతే రోజు గడవదు. ఎందుకు దిగుమతి చేసుకుంటున్నట్లు ? మరోవైపు చైనా మీద పడి ఎందుకు ఏడుస్తున్నట్లు ? చైనా ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందని, అక్కడి నుంచి విదేశీ పరిశ్రమలు, కంపెనీలు బయటకు వెళుతున్నాయని, అవి హిమాలయాలను దాటి భారత్ వస్తున్నట్లుగా అనేక మంది చిత్రించారు. కరోనా తరువాత అతిశయోక్తులు ఎన్నో. ఏ ఒక్కటీ నిజం కాలేదు. నరేంద్రమోదీ అధికారానికి వచ్చిన తరువాత 2015లో 2.1లక్షల కోట్ల డాలర్ల నుంచి 2025లో దేశ జిడిపి 4.3లక్షల కోట్ల డాలర్లకు చేరినట్లు, ఇది 105 శాతం పెరుగుదల అని, ప్రపంచంలో ఏ పెద్ద దేశమూ ఇంతటి అభివృద్ధి సాధించలేదని బిజెపి ఐటి సెల్ అధినేత అమిత్ మాలవీయ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 2025 నాటికి ఐదు లక్షల కోట్ల డాలర్లకు పెంచుతామని గొప్పలు చెప్పుకున్న అంశం ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాలి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంతటి అభివృద్ధిని ఏ ప్రభుత్వమూ సాధించలేదని కూడా చెప్పారు. 2004లో మన్మోహన్ సింగ్ అధికారానికి వచ్చినపుడు జిడిపి 709 బిలియన్ డాలర్లు కాగా 2014నాటికి అది 2030 బిలియన్లకు పెరిగింది. ఏ ఎలిమెంటరీ స్కూలు విద్యార్థిని అడిగినా యుపిఏ పాలనాకాలంలో పెరుగుదల రేటు ఎక్కువని చెబుతారు. అబద్దాలలో పుట్టి అబద్దాలలో పెరుగుతున్నవారు తప్ప అలాంటి తప్పుడు ప్రకటనలు మరొకరు చేయరు.

# మత విశ్వాసాలతో ప్రభుత్వం ఎట్లా మెలగాలి?



మేరుగు రాజయ్య
9441440791

కాంగ్రెస్ సభ్యురాలు, సామాజిక పర్యావరణ కార్యకర్త డాక్టర్ లుబ్నా సర్వత్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రాసిన లేఖ సెక్యులరిజం స్ఫూర్తికి అద్దం పడుతోంది. తెలంగాణ ప్రభుత్వం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇవ్వడానికి రూ.70 కోట్లు కేటాయింపుపై లుబ్నా సర్వత్ లేఖ రాసింది. అట్టి లేఖలో బిఆర్ఎస్ పై తీవ్రమైన ఆరోపణలను కూడా చేసింది. గత ప్రభుత్వం ఇఫ్తార్ విందుల పేరిట కోట్ల రూపాయల 'ప్రజాధనాన్ని' వృధా చేసిందని తెలిపింది. ఇప్పుడు కూడా గత ఆనవాయితీని కొనసాగించకుండా ఇఫ్తార్ విందులకు కేటాయించే డబ్బులను ప్రజా సంక్షేమంకు ఖర్చు చేయాలని సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి షబ్బీర్ అలీకి, చీఫ్ సెక్రెటరీ ఎ. శాంతి కుమారికి విన్నవించింది. దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అంటూ 1910లోనే ప్రముఖ కవి గురజాడ అప్పారావు సాంఘిక పరివర్తనను నొక్కి చెప్పాడు. ఇంకా దేశం లక్ష్యాన్ని వివరిస్తూ పాడి పంటలు పొంగిపొరలే దారిలో నువు పాటు పడవోయ్, మతం వేరైతేను యేమోయ్, మన సులొక్కటైతే జాతమన్నది లేచిపెరిగి, లోకమున రాణించునోయ్ అంటూ మనుషుల వికాసం పెరగాలని హితవు చెప్పాడు.

భారతదేశంలో చార్వాకుల తత్వ శాస్త్రంలో కూడా లౌకికత భావం చోటుచేసుకుంది. అలాగే ప్రాచీన గ్రీస్ శాస్త్రీయ తత్వశాస్త్రం రాజకీయాలలో లౌకికవాదం పాశ్చాత్య వాదనల లో మొదటిసారిగా స్ఫురించింది.బ్రిటిష్ రచయిత జార్జ్ హోలీయోక్ మత విశ్వాసాన్ని తోసిపుచ్చకుండా లేదా విమర్శించకుండా మతంనుండి వేరుగా ఉన్న సామాజిక క్రమాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో 1851లో 'లౌకికవాదం' అనే పదాన్ని రాశాడు. అలా లౌకికవాదం ఆధునిక భావనగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇందులో కఠినమైన లౌకికవాదంలో మతపరమైన ప్రతిపాదనలను జ్ఞానోదయపరంగా చట్టవిరుద్ధమని చెప్పుతోంది. ఇక రెండో మృదువైన లౌకికవాదం సహనాన్ని, ఉదారవాదాన్ని నొక్కి చెప్పుతోంది. మతప్రమేయం లేని లౌకిక రాజ్యంలో మతం ఆధారంగా ప్రత్యేక హక్కులు ఉండవు. రాజ్యాంగంలోని అధికరణం 25 నుంచి 28 వరకు ప్రాథమిక హక్కులలో పౌరులకు మత స్వేచ్ఛ కల్పించబడింది. నచ్చిన మతాన్ని అనుసరించడానికి, మతాలకు అతీతంగా భౌతికవాద దృక్పథంతో మెలగడానికి కూడా అవకాశం కల్పించబడినది.అలాగే ప్రభుత్వం కూడా ఏమతానికి కూడా అధికారికంగా ప్రోత్సాహకాలను ఇవ్వరాదు.

1929లో అంతర్జాతీయంగా ఆర్థిక సంక్షోభం వచ్చింది. అట్టి ఆర్థిక సంక్షోభాన్ని అప్పటి యుఎస్ఎస్ఆర్(యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్స్) రష్యా తట్టుకుని నిలబడింది. అప్పుడే స్వాతంత్ర్య భారత్ గురించి పోరాటం సాగిస్తున్న జాతీయ నాయకులలో కొందరు స్వామ్యవాదంపై ఆకర్షితులైనారు.అలాగే మూడవ ప్రపంచ దేశాల్లో కూడా ''సామ్యవాద భావజాలం''ప్రాచుర్యంలోకి వచ్చింది. 1955 లో తమిళనాడులోని ''ఆవడి''లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కూడా కాంగ్రెస్ పార్టీ సామ్యవాదం లక్ష్యంగా పని చేస్తుందని పునరుద్ఘాటించారు.1960 1970 దశకంలో ఇందిరా గాంధీ రాజభరణాలను రద్దు చేసి,బ్యాంకులను,బొగ్గు గనులను జాతీయకరణను చేసింది.ఇంకా 'గరీబీ హఠావో '' నినాదంగా పని చేస్తామని ప్రకటించింది.

1976 లో'' 42 వ రాజ్యాంగ సవరణ ''ద్వారా లౌకికత, సామ్యవాదం అనే పదాలను ప్రవేశికలో చేర్చారు. దానిపై రాజ్యసభ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి, అడ్వకేట్ అశ్విని ఉపాధ్యాయ్, బలరాం సింగ్ దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణను చేసింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి సంజయ్ కుమార్‌ల డివిజన్ బెంచ్ తీర్పులో సామ్యవాదం, లౌకిక పదాలను తొలగించవద్దని చెప్పారు. రాజ్యాంగంలో పీఠిక భాగమైనప్పటికి,సవరించే అధికారం పార్లమెంటుకి ఉన్నప్పటికీ తొలగించవద్దని హితవు చెప్పారు. మతం అంటే ఏమిటి? మానవాతీత శక్తులపైన నమ్మకం.అట్టి నమ్మకాలను వ్యక్తీకరించే ఆచారాలు, నైతిక నియమాలు కలిగిన భక్తి, ఆరాధన, ప్రార్థన, ఆచారాలు, ధర్మం, సత్యం. ఇక రాజకీయం/ప్రభుత్వం అంటే ఏమిటి?? ప్రభుత్వం యొక్క తాత్విక అధ్యయనం. ప్రజల ఏజెంట్లు (పార్టీలు),సంస్థల యొక్క స్వభావం, పరిధి, చట్టబద్ధత మరియు వాటి మధ్య సంబంధాలతో పరిష్కారాలను చూపేటివి. ఈ రాజకీయాలకు అధికారాలను బ్యాలెట్ ప్రక్రియ ద్వారా ప్రజలు ఇస్తారు. కాని వాస్తవం ఏమిటంటే ? ఈ ప్రభుత్వాలు ప్రజల నుండి పొందిన అధికారంతో మంచి పనులు,చెడు పనులను కూడా చేస్తుంటాయి. విచారకరం ఏమిటంటే? చెడు పనులు చేసే ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించే అధికారం మాత్రం ప్రజలకు లేదు. ప్రభుత్వ అధికార కాలపరిమితి ముగిసిన తరువాత బ్యాలెట్ ద్వారానే గద్దె దించే అవకాశం ఉంది. మతం, రాజకీయాలు భిన్నమైనవి, స్వతంత్ర్యమైనవి అయినప్పటికీ సామాజిక విషయాలలో పరస్పరం సహాయ సహకారాలు ఇచ్చి పుచ్చుకుంటాయి. అలాగే మార్కెట్/వ్యాపారం కూడా సామాజిక సంబంధాలలో ప్రభుత్వంతోను,మతంతోను భాగస్వామ్యం అవుతోంది. మతం నమ్మకం కాగా రాజకీయం నిర్ణయాలకు కేంద్రం అవుతోంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రజల నమ్మకాలను, విశ్వాసాలను పెట్టుబడిగా మారకం చేసుకుంటూ రాజకీయాలు అధికారంలోకి వస్తున్నవి. ప్రజల పురోగమనానికి తప్పనిసరిగా అందుబాటులోకి తేవలసిన విద్యా, వైద్యం, వసతి, ఉపాధి కల్పనలు విశ్వాసాల, నమ్మకాల మాటున వెలుగులోకి రావడం లేదు. పైగా ప్రజల సామాజిక జీవనంలో మత విద్వేషాలకు ఆజ్యం పోస్తున్నవి. అమెరికాకు చెందిన ''ప్యూ రీసెర్చ్ సెంటర్'' వివిధ దేశాల్లోని సామాజిక అంశాల వారీగాఅధ్యయనం చేసి నివేదికలను విడుదల చేస్తుంది.

2022 నాటి నివేదికలో ప్రపంచ దేశాలలో మత విద్వేషాలు బుసలు కొడుతున్న దేశాల్లో భారతదేశానికీ మొదటి స్థానం దక్కింది. 198 దేశాలలోని సామాజిక అంశాలలో భారత్‌కు 9.3 పాయింట్లతో ప్రథమంలో ఉండగా, నైజీరియా 8.7, సిరియా 8.1, పాకిస్థాన్ 7.9,ఇరాక్ 7.8, ఈజిప్టు 7.4,ఆఫ్ఘనిస్థాన్ 7.3 స్థానాల్లో ఉన్నవి.ప్రజల మధ్య నమత విద్వేషాలను రెచ్చగొట్టడంలో రాజకీయాలు, మార్కెట్ ప్రధాన పాత్రను పోషించుచున్నవి. అందులో ముఖ్యంగా మత ప్రాతిపదిక అజెండాగా పని చేస్తున్న రాజకీయ పార్టీలు రాజకీయ అధికారం కోసం మతాన్ని పెట్టుబడిగా వాడుకుంటున్నవి. దానికి మార్కెట్ నీడ లాగా తోడుగా ఉంటుంది.

మత సామరస్యం గురించి తెలుగు కవులు, కాలజ్ఞానులు సమాజ హితమైన రచనలు చేశారు. అందులో పోతులూరి వీరబ్రహ్మం ''మతం మత్తుగూర్చు మార్గమ్ము కారాదు, హితం గూర్చవలయు నెల్లరకును, హితం గూర్చలేని మతము మానగవలె!అంటారు. దేవులపల్లి కృష్ణ శాస్త్రీ నే మో ''మతమన్నది నా కంటికి మసకైతే, మతమన్నది నా మనసుకు మబ్బయితే, మతం రద్దు, గీతం వద్దు, మాయా మర్మం వద్దని అంటారు. గురజాడ అప్పారావు అయితే ''అన్నదమ్ముల వలెను జాతులు, మతములన్నీ మెలగవలెనోయి, మతం వెరైతేను యేమోయి, మనసులొకటై మనుషులుంటే! అంటారు.

ఇక మహాకవి శ్రీశ్రీ అయితే ''బతకడమే సమస్యగా, పరిణమింప జేసినట్టి, అన్యాయాలన్నింటిని హ త మార్చాలంటారు. భారతదేశంలోని అన్ని మతాలు రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా, ప్రజలు తమ, తమ విశ్వాసాలు, నమ్మకాలతో జీవిస్తూనే సోదర మతాల నమ్మకాలను గౌరవిస్తూనే శాస్త్రీయత, భౌతికత దృక్పథంతోని మనుషులను, అగ్నిని, గాలిని, నీరు, భూమిని, జంతువుల ను, పశుపక్ష్యాదులను, పర్యావరణ, జీవావరణాల మేలును కూడా మనుషులే చూడాలన్న ఉన్నతికి ఎదిగి భావి తరాలకు వారసత్వ సంపదగా మన మనసులు ఎదగాలి. ఇక ప్రభుత్వాలు పరిపాలనకు మార్గదర్శకంగా, దిక్సూచిగా రూపొందించుకున్న ''భారత రాజ్యాంగంలోని లౌకిక సామ్యవాద దృక్పథంతో మత విశ్వాసాలతో మెలగినట్లైతే ప్రజలందరికీ మేలు జరుగుతుంది.

## న్యాయ వ్యవస్థను వెంటాడుతున్న అవినీతి

ఈనెల పద్నాలుగో తేదీన ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో జరిగిన అగ్నిప్రమాదంలో బయటపడిన సుమారు యాభై కోట్ల రూపాయలపై సర్వత్రా ఆశ్చర్యం కలగటంతోపాటు న్యాయ వ్యవస్థపై కలవరం మొదలైంది... దేశంలో ఎవరికి ఏ రకమైన అన్యాయం జరిగినా మొదటిగా న్యాయంకోసం తలుపుతట్టేది న్యాయ వ్యవస్థనే... రాజ్యాంగ నిర్మాతలు కూడా న్యాయ వ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించి, ఏ రకమైన ఆర్థిక సామాజిక రాజకీయ మలినాలు, ప్రాద్బలం దరిచేరకుండా చేయడానికి కృషి చేసారు. అయితే కాలక్రమేణా స్వతంత్ర భారత న్యాయ వ్యవస్థ పై రాజకీయ ఆర్థిక తదితర ప్రభావాలు డెబ్బయవ దశకం నుంచి పొడచూపుతూ, ఇటీవల కాలంలో తారాస్థాయికి చేరుకుంటూ దేశ ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది...

సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో దేశంలో దాదాపు అన్ని వ్యవస్థలపై మంచి తోపాటు చెడు ప్రభావితం చేస్తుంది..ఇక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభావం కూడా అన్ని వ్యవస్థలతో పాటు న్యాయ వ్యవస్థపై కొన్ని విషయాల్లో స్పష్టంగా కనబడుతోంది. పదవీ విరమణ చేసిన న్యాయమూర్తుల్లో కొందరికి వెంటనే రాజకీయ లబ్ధి కల్పించేందుకు రాజ్యసభకు పంపటం, అనేక కమిటీల్లో సభ్యులుగా, ఛైర్మన్‌లుగా నియమించడానికి కృషి చేస్తున్నారు.. దీంతో న్యాయ వ్యవస్థపై సామాన్య ప్రజలకు కూడా అనుమానం కలుగుతుంది. కొన్ని తీర్పులు కూడా ప్రభుత్వాలకు అనుకూలంగా రావడం కూడా కొన్ని సందర్భాల్లో న్యాయ వ్యవస్థపై అనుమానం కలుగుతుంది.. దీనికి తోడు ఆయా ప్రభుత్వాల కు అనుకూలంగా తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు పదవీవిరమణ అనంతరం రాజకీయ లబ్ధి చేకూరే వివిధ పదవుల్లో కూర్చోబెట్టడంతో, న్యాయ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లుతుంది... ఇటువంటి ఒరవడి ఏమాత్రం శ్రేయోష్కరం కాదు... ముఖ్యంగా మనలాంటి ప్రజాస్వామ్య దేశంలో, సామాన్య ప్రజలకు, వ్యవస్థలపై నమ్మకం విశ్వాసం కలిగి ఉండటానికి న్యాయ వ్యవస్థపైనే ఆధారపడి ఉంటుంది.

అయితే అది ఇటీవలకాలంలో రాజకీయ, ఆర్థిక ప్రభావానికి గురవుతుంది అనే వాస్తవాన్ని మరువరాదు. దీనికి ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో దొరికిన భారీ నోట్ల కట్టలు... అవినీతి మయమవుతున్న అన్ని వ్యవస్థలతోపాటు న్యాయవ్యవస్థ కూడా జతకలవడం ఆందోళన కలిగిస్తోంది... కట్టుకున్నవాడే కాటికి పంపినట్లు, న్యాయం చేయవలసిన న్యాయ వ్యవస్థే అన్యాయం చేస్తూ, అవినీతికి పాల్పడితే... ఈ దేశ ప్రజానీకానికి న్యాయం అందించే వారు ఎవరు అనే ప్రశ్న మొదలవుతుంది...

ఈదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని రంగాలను కాపాడ వలసిన బాధ్యత న్యాయ వ్యవస్థదే ... మరియు మీడియాది...భారత రాజ్యాంగ నిర్మాతలు, దార్శనికులు ఆశించిన స్థాయిలో న్యాయ వ్యవస్థ కొనసాగాలి... అవినీతి, వివిధ రకాల ప్రలోభాలకు గురి అవుతున్న న్యాయమూర్తులపై కొలీజియం, వివిధ రకాల ప్రభుత్వ సంస్థ లు దృష్టి సారించాలి. తగు చర్యలు తీసుకోవాలి.. న్యాయ వ్యవస్థపై నమ్మకం పెంపొందించాలి.. ఇప్పటికే ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో బయటపడిన నోట్లకట్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే దర్యాప్తు కమిటీ వేయడం స్వాగతించే పరిణామం... కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు కూడా వెంటనే చేపట్టి, దేశ ప్రజల్లో న్యాయ వ్యవస్థపై నమ్మకం విశ్వాసం పెంపొందించాలి అని ఆశిద్దాం...

రావుశ్రీ

## ఇజ్రాయిల్ నరమేధాన్ని నిలువరించాలి

రక్తపు రుచి మరిగిన 'ఫాసిస్ట్ ఇజ్రాయిల్ దేశం' అమెరికా అండతో పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటంకంగా కొనసాగిస్తూ యుద్ధ నేరాలకు పాల్పడుతోంది. భారీగా పౌర మరణాలకు, మరచిపోలేని నెత్తుటి గాయాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే ఉంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధోన్మాదంతో ముందుకెళుతోంది. 'హమాస్ అంతమే లక్ష్యం' అని పేర్కొంటూ ఇజ్రాయిల్ మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఈ రకంగా ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడులతో నేడు గాజా ఒక 'మృత్యుకూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిలలాడుతుండడం హృదయవిదారకరం. శాంతిభద్రతల పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కదు విషాదకరం.

2025 జనవరి 19 నాడు హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత ఆ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ ఇజ్రాయిల్ సైనిక దళాలు మళ్ళీ గాజాపై భీకరదాడులకి పాల్పడుతూ మృత్యుకూపంగా మార్చడం ఏమాత్రం సహేతుకం కాదు. పవిత్ర రంజాన్ మాసంలోనే ఇజ్రాయిల్ సైనిక దళాలు ఈ దాడులకి పాల్పడడాన్ని చాలా సునిశితంగా గమనించవచ్చు. 'కాల్పుల విరమణకి సజావుగా కట్టుబడి ఉండాలి' అని అంతర్జాతీయం గా ఒత్తిడి వస్తున్ననూ కూడా వాటన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ యుద్ధోన్మాదంతో దుందుడుకుగా వ్యవహరిస్తుండడం ఏమాత్రం సహేతుకం కాదు. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉండగానే కాల్పుల విరమణ ఒప్పందానికి మధ్యలోనే తూట్లు పొడిచి ఈ నెల 18 నాడు గాజాపై ఇజ్రాయిల్ దాడులకు పాల్పడడం అత్యంత హేయమైన చర్యకు నిదర్శనం కాగలదు. అలా విచక్షణారహితంగా రెండు రోజుల పాటు వైమానిక దాడులు చేసిన ఇజ్రాయిల్ సైనిక దళాలు తాజాగా గాజాపై భూతల దాడులను తిరిగి కొనసాగిస్తూ అత్యంత పాశవికంగా వ్యవహరిస్తున్న తీరు కడుః ఆక్షేపణీయం. గత మూడు రోజులుగా ఇజ్రాయిల్ సైనిక దళాలు కొనసాగిస్తున్న వైమానిక మరియు భూతల దాడులతో 200 మందికి పైగా చిన్నారులతో పాటు మొత్తం 506 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం విచారకరం. గాజాలో 2023, అక్టోబరు 7 నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 61,700 మందికి పైగా పాలస్తీనా ప్రజలు చనిపోగా 1,12,000 మందికి పైగా గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి పరాకాష్టగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలి కావడం కడు విషాదకరం. నేడు గాజా ప్రజానీకం కడు దయనీయ పరిస్థితులతో కొట్టుమిట్టాడుతూనే బిక్కుబిక్కుమంటూ యుద్ధం నడుమ దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నారు. గాజాలో మానవతా సాయం సరిగా అందకపోవడంతో చాలా మంది ఆకలితో అలమటిస్తూ మృత్యువు లోగిళ్లకు బలైపోవడం కడు విచారకరం. గాజా ప్రజలకు మానవతాసాయాన్ని అందించేందుకు ఇజ్రాయిల్ ఆంక్షలు సైతం అడ్డుగా ఉండడాన్ని అంతర్జాతీయ సమాజం చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. ఏది ఏమైననూ నేడు 'ఇజ్రాయిల్ క్రమంగా ప్రపంచ దేశాల మద్దతును కోల్పోతూనే ఉంది'. అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒంటెత్తు పోకడలతో దుందుకుడుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ భవిష్యత్తులోనూ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం లేకపోలేదు. ఫాసిస్ట్ ఇజ్రాయిల్ కాల్పుల విరమణకి మధ్యలోనే తూట్లు పొడిచి ఈ రకంగా మరోసారి అమానుష మారణకాండకు పాల్పడుతుండటం ఏమాత్రం మానవీయం కాదు. 'గాజాలో మానవ హననానికి స్వస్తి పలకాలి' అని గతంలో అంతర్జాతీయ న్యాయస్థానం ఇజ్రాయిల్‌ను ఆదేశించిననూ ఆ ఆదేశాన్ని ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టడం ఏమాత్రం సహేతుకం కాదు. అందువలన ఇకనైననూ ఇజ్రాయిల్ తన ఫాసిస్ట్ యుద్ధోన్మాద విధానాలను విడనాడాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్య సమితి (ఐరాస) భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి ఇజ్రాయిల్ కట్టుబడి ఉండాల్సిన అవసరం నేడు తప్పకుండా ఉంది. తద్వారా గాజాలో కాల్పుల విరమణ సజావుగా జరిగి అంతిమంగా నరమేధాన్నినిలువరించి శాంతిని నెలకొల్పవచ్చు. ఏది ఏమైననూ గాజాలో ఇజ్రాయిల్ నరమేధాన్ని నిలువరించేంత వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.



జెజెసిపి. బాబూరావు
94933 19690



# జాతీయం

NATIONAL NEWS GENERAL NEWS

## పార్లమెంట్ సభ్యుల వేతనాలు పెంపు



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ సభ్యుల జీతాలు, డైలీ అలవెన్సెస్,పెన్షన్, అదనపు పెన్షన్‌లలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. వాటిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పార్లమెంట్ సభ్యుల జీతం లక్ష రూపాయలుగా ఉంది. దాన్ని ఏకంగా లక్షా 24 వేలకు పెంచింది. డైలీ అలవెన్సెస్‌ను 2వేల నుంచి 2,500లకు పెంచింది. పెన్షన్ విషయానికి వస్తే.. మాజీ సభ్యులకు ప్రతీ నెల 25 వేల పెన్షన్ అందుతోంది. దాన్ని 25 వేలనుంచి 31 వేలకు పెంచింది. మాజీ సభ్యుల అదనపు పెన్షన్‌లోనూ మార్పులు చేసింది. దాన్ని 2 వేల నుంచి 2,500లకు పెంచింది. ఈ పెంపు ఏప్రిల్ 1, 2023నుంచి అమలవుతుంది. కొద్దిరోజుల క్రితమే కర్ణాటక ప్రభుత్వం.. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలను పెంచింది. అది కూడా 100 శాతం జీతాలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నెల జీతం లక్ష ఉంటే.. పెంచిన జీత ప్రకారం 2 లక్షలు అవుతుంది. కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అసెంబ్లీలో రచ్చకు దారితీసింది. ప్రతి పక్షాలు దీన్ని తీవ్రంగా తప్పుబట్టాయి. ప్రభుత్వంలోని వారు మాత్రం దీన్ని సమర్ధించుకుంటున్నారు.

## ఆస్తుల కూల్చివేత 'సుప్రీం' తీర్పు ఉల్లంఘనే

### పిటిషన్‌దారు అభ్యర్ధనపై స్పందించాలని మహారాష్ట్ర అధికారులకు అపెక్స్‌కోర్టు నోటీస్

### నాలుగు వారాలపాటు విచారణ వాయిదా



**న్యూఢిల్లీ :** ఒక క్రికెట్ మ్యాచ్ సమయంలో భారత వ్యతిరేక నినాదాలు చేశాడన్న ఆరోపణలపై తనపై, తన కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేసి, తన ఆస్తులను కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ సంబంధిత అధికారులపై కోర్టు ధిక్కారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓ వ్యక్తి చేసిన అభ్యర్ధనపై స్పందించాలని సుప్రీంకోర్టు మహారాష్ట్ర అధికారయంత్రాంగాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్.గవాయ్,జస్టిస్ ఆగస్టిన్ జార్జి మాసిహ్‌లతో కూడిన డివిజన్ బెంచ్ సోమవారం సంబంధిత అధికారికి ఒక నోటీస్ జారీ చేసింది. అనంతరం విచారణను నాలుగువారాలపాటు వాయిదా వేసింది.మహారాష్ట్రలోని సింధుదుర్గ్‌కు చెందిన కితాబుల్లా హమీదుల్లా ఖాన్ అనే పిటిషనర్ తన పిటిషన్‌లో ఇండియాపాకిస్థాన్ చాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో భారత వ్యతిరేక నినాదాలు చేశాడన్న ఆరోపణలపై తనపై, తన భార్య, 14సంవత్సరాల కుమారుడిపై కూడా పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేశారని, ఫిబ్రవరి 24న తన ఇల్లు, దుకాణాన్ని కూల్చివేశారని ఆరోపించారు.దీనికి కారకులైన మాల్వన్ మున్సిపల్ కౌన్సిల్ చీఫ్ ఆఫీసర్ మరియు అడ్మినిస్ట్రేటర్‌పై కోర్టుధిక్కారణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది.2024,నవంబర్ 13న సుప్రీంకోర్టు ఆస్తుల కూల్చివేతలపై ఇచ్చిన తీర్పును వారు ఉల్లంఘించినందున చర్యలు తీసుకోవాలని కోరారు. అడ్వకేట్ ఫౌజియా షకీల్ దాఖలు చేసిన ఈ పిటిషన్ అభ్యర్థనలో కేసు విపరీతమైన ధిక్కారణ అని, సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన రాష్ట్ర అధికారయంత్రాంగం శిక్షార్హతను కలిగిఉన్నదని ఆరోపించారు. ఉదయం 915గంటలకు ఫిర్యాదుదారు తన తన స్నేహితుడి నివాసానికి వెలుతున్న సమయంలో తన కుమారుడు క్రికెట్ మ్యాచ్‌ను చూస్తూ భారత వ్యతిరేక నినాదాలు చేశారని పిటిషన్‌లో వెల్లడించారు. పిటిషనర్ సహా మైనర్ కుమారుడిని అర్ధరాత్రి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి నాలుగైదు గంటల తర్వాత తన కుమారుడిని వెళ్లేందుకు అనుమతించారని పిటిషన్ తెలియజేసింది. తనను, తన భార్యను జైలుకు పంపించిన తర్వాత ఫిబ్రవరి 24న అధికారులు తన తగరం తుక్కు షెడ్ షాప్, ఇల్లును అక్రమ నిర్మాణాల పేరుతో కూల్చివేశారని వెల్లడించింది. అధికారులు, ఏకపక్ష, చట్టవిరుద్ధ, మోసపూరిత చర్యలు చేపట్టారని, ఈ కూల్చివేతల ప్రక్రియలో మున్సిపల్ అధికారులు తన వెహికిల్‌ను కూడా నష్టపరిచారని పిటిషనర్ తన పిటిషన్‌లో వివరించారు. ఇల్లు లేదా షెల్టర్ కలిగి ఉండే హక్కును అత్యున్నత న్యాయస్థానం పలు తీర్పులలో ప్రాథమిక హక్కుగా పేర్కొన్నదని , రాజ్యంగంలోని ఆర్టికల్ 21 ఆ హక్కులకు గ్యారెంటీ కల్పించిందని పిటిషన్ తెలిపింది. సహజ న్యాయం అనే ప్రాథమిక సూత్రాలకు విరుద్ధంగా అధికారులు నడుచుకోవడం 'చట్టవిరుద్ధ పరిస్థితి'గా పిటిషన్ పేర్కొంది.

# పార్లమెంట్‌లో ముస్లిం రిజర్వేషన్ల రభస

### ఉభయసభల్లోనూ అధికార, విపక్ష సభ్యుల నినాదాలతో గందరగోళం



**న్యూఢిల్లీ :** కర్ణాటక రాష్ట్రంలోని ప్రభుత్వ కాంట్రాక్ట్‌లలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం సోమవారం పార్లమెంట్ ఉభయసభలను అట్టుడికించింది. ఈ అంశంపై లోక్‌సభ, రాజ్యసభలో పలుమార్లు వాయిదాల పర్వం కొనసాగింది. ముస్లింలకు రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ రాజ్యాంగాన్ని సవరిస్తుందని కర్నాటక ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ చేసిన వ్యాఖ్యలను బిజెపి సభ్యులు రాజ్యసభలో తీవ్రంగా ఖండించారు. కర్ణాటక ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆందోళనకు దిగారు. దీంతో రాజ్యసభ ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఈ విషయాన్ని సభలో లేవనెత్తగా బిజెపి సభ్యులు కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడైన మల్లికార్జున్ ఖర్గే దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భోజన విరామం తరువాత రాజ్యసభ రెండవసారి సమావేశమైన వెంటనే ప్రతిపక్ష సభ్యుల ఆందోళన మధ్యే పెట్రోలియం శాఖమంత్రి హర్దీప్ సింగ్ పూరి ఆయిల్‌ఫీల్డ్ సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. మూజివాటి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపిన తరువాత సభను డిప్యూటీ చైర్మన్ హరివంశ్ మంగళవారానికి వాయిదా వేశారు. అయినా సభలో గందరగోళ పరిస్థితులు కొనసాగాయి. అంతకు ముందు భోజన విరామం తరువాత తొలుత సభ ప్రారంభం కాగానే సభా కార్యక్రమాల జాబితాను సభ్యులకు అందించారు. అయితే రాజ్యాంగ మార్పుకు సంబంధించి కాంగ్రెస్ నాయకుడిపై వచ్చిన ఆరోపణలను త్రోసిపుచ్చిన రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గేకు హరివంశ్ కొన్ని సూచనలు చేశారు. దీంతో కర్నాటకలో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగం మార్పుపై ఎవరు కూడా తమ పార్టీ నుంచి వ్యాఖ్యలు చేయబోరని ఖర్గే పేర్కొన్నారు. అయితే రాజ్యసభ సభాపక్షనేత జెపి నడ్డా పబ్లిక్ కాంట్రాక్ట్‌లో ముస్లింలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు కల్పిస్తుందని అనడంతో అధికార, విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. దీంతో సభను హరివంశ 15 నిమిషాలు వాయిదా వేశారు. అటు లోక్‌సభలోనూ ఈ అంశంపై గందరగోళం నెలకొంది. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే బిజెపి సభ్యులు తమ స్థానాల్లో నుంచి లేచి నిలబడి కర్నాటకులో ముస్లింలకు రిజర్వేషన్ అంశాన్ని లేవనెత్తారు. మరో వైపు సమాజ్‌వాది పార్టీ సభ్యులు కూడా పోస్టర్లు ప్రదర్శిస్తూ వెల్‌వైపు దూసుకెళ్లారు. ఉత్తర ప్రదేశ్‌లో మహిళలపై జరుగుతున్న దారుణమైన ఘటనల అంశాన్ని లేవనెత్తేందుకు ప్రయత్నించారు. అయితే ఎస్‌పి సభ్యులు పోస్టర్లు ప్రదర్శించడాన్ని స్పీకర్ ఓమ్‌బిర్లా తీవ్రంగా వ్యతిరేకిస్తూ సభను మధ్యా హ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తరువాత సభ తిరిగి ప్రారంభమైన వెంటనే పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి మాట్లాడుతూ రాజ్యంగబద్ధమైన పదవిలో ఉంటి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగాన్ని మారుస్తామని వ్యాఖ్యానించడం ఆమోదనీయం కాదన్నారు. 'సభ మౌనంగా ఎలా చూస్తుంది? ఆ వ్యక్తిని బర్తరఫ్ చేస్తుందో లేదో కాంగ్రెస్ స్పష్టం చేయాలి. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామని చెబుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో, రాజ్యాంగ ప్రతిని జేబులో పెట్టుకుని నాటకాలు ఆడుతున్నారని రిజిజు పేర్కొన్నారు. కొంతమంది కాంగ్రెస్ సభ్యులు రిజిజును నిలువరించడానికి యత్నించగా సభలో గందరగోళం నెలకొంది. ఈ సమయంలో స్పీకర్ స్థానంలో ఉన్న బిజెపి సభ్యురాలు జగదాంబికా పాల్ సభను ఆర్డర్‌లో పెట్టేందుకు ప్రయత్నించారు. పరిస్థితిలో మార్పు రాకపోవడంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తరువాత సభ ఆర్థిక బిల్లుపై చర్చను చేపట్టింది.

## నాగ్‌పూర్ అల్లర్ల నిందితుడి ఇంటిపైకి బుల్డోజర్

### నివాసంతో పాటు మరికొన్ని నిర్మాణాలు కూల్చివేత



**న్యూఢిల్లీ :** నాగ్‌పూర్ మత హింసలో కీలక నిందితుడైన షాహిమ్ ఖాన్‌కు చెందిన అక్రమ నిర్మాణాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. సోమవారం ఉదయం ఖాన్ నివాసంతో పాటు అతడికి చెందిన ఇతర నిర్మాణాలను బుల్డోజర్ సహాయంతో మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. మైనారిటీ డెమోక్రటిక్ పార్టీ (ఎండిపి)కి చెందిన ప్రముఖ నాయకుడు షాహిమ్ ఖాన్.. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో నాగ్‌పూర్ అల్లర్లకు కారకుడయ్యాడని.. రాజద్రోహానికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఖాన్ జైలులో ఉన్నారు. అయితే అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే ఖాన్‌ను నోటీసులు ఇచ్చినట్లు మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఆ నోటీసులకు స్పందించకపోవడంతోనే కూల్చివేతలు చేపట్టినట్లు చెప్పారు. నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టలేదని అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. నాగ్‌పూర్ యశోధ్‌నగర్ ప్రాంతంలోని సంజయ్‌బాగ్ కాలనీలో ఉన్న నివాసం ఖాన్ భార్య పేరుమీద రిజిస్టర్ అయి ఉంది. అయితే అక్రమ నిర్మాణాలపై ఎన్ఎంసి హెచ్చరికలు చేస్తూ నోటీసులు ఇచ్చినప్పటకీ ఎలాంటి దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడంతో ఆ భవనాలను కూల్చివేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఈనెల 17న ఛత్రపతి శంభాజీనగర్‌లో ఔరంగజేబు సమాధాని తొలగించాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందూపరిషత్ నేతృత్వంలో నిరసన జరిగింది. అయితే ఈ నిరసనల్లో మతపరమైన శాసనాలు ఉన్న చాదర్ దహనమైందంటూ సోషల్ మీడియాలో పుకార్లు వ్యాపించడంతో ఒక్కసారిగా హింస చెలరేగింది. ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో పాటు దహనానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ముగ్గురు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ర్యాంక్ అధికారులు సహా మొత్తం 33 మంది పోలీసు సిబ్బంది గాయపడ్డారు. సోషల్ మీడియాలో వదంతులకు కారణమైన షాహిమ్ ఖాన్ సహా ఆరుగురిపై దేశద్రోహం కేసు నమోదు అయ్యింది. అలాగే దాదాపు 50 మంది నిందితులపై సైబర్ విభాగం నమోదు చేసిన నాలుగు ఎఫ్‌ఐఆర్లలోనూ వీరి పేర్లు ఉన్నాయి. ఈ ఘర్షణలకు సంబంధించి 200 మంది నిందితులను గుర్తించామని, మరో వెయ్యి మందిని సీసీఫుటేజ్ ఆధారంగా గుర్తించనున్నట్లు పోలీసులు అధికారులు చెబుతున్నారు. అయితే నాగ్‌పూర్‌లో ఔరంగాజేబుకు వ్యతిరేకంగా జరిగిన నిరసన వీడియోలను మార్పులు చేసి ఖాన్ సోషల్ మీడియాలో పోస్టు చేసి తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం వల్లే అల్లర్లు జరిగినట్లు మహారాష్ట్ర పోలీసుల సైబర్ సెల్ విభాగం తెలిపింది.

## భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు ఘన నివాళి



**న్యూఢిల్లీ :**షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల అమరత్వ దినం సందర్భంగా ఆదివవారం భగత్ సింగ్ స్వగ్రామం సమీపంలోని ఖాత్కర్ కలాన్‌లో నిర్మించిన ఆయన స్మారకం వద్ద సిపిఐ, సిపిఐ(ఎం) జాతీయ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమ లో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, ఎంపి పి.పి.సునీర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నరంజన్ దాస్ మెహ్లా, జస్వీందర్ సింగ్ భంగాల్, కుల్దీప్ జింగార్‌ల ఆధ్వర్యంలో జరిగిన వామపక్షాల సదస్సులు వారు మాట్లాడుతూ పంజాబ్‌లో స్వాతంత్రోద్యమం సందర్భంగా భగత్‌సింగ్ ఉరికంభాన్ని ముద్దాడి మెడలో తాడు ధరించిన ఘటన , పంజాబ్, బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఇతర రాష్ట్రాలలో స్ఫూర్తిని రగిల్చిందన్నారు. తాము భగత్ సింగ్ స్వగ్రామానికి రావడం గర్వంగా ఉందన్నారు. భగత్‌సింగ్, మహాత్మాగాంధీ సిద్ధాంతాలను ప్రజలు మరిచిపోతున్నారని, అన్ని రాష్ట్రాలపై ఒకే భాషను రుద్దే ప్రయత్నాలు సాగుతున్నాయని వారు విమర్శించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అంటున్నారని, ఈ విధానాలను నిర్ద్వద్వంగా తిరస్కరించేందుకు పోరాడుతామనానరు. పంజాబ్ సిపిఐ కార్యదర్శి బంట్ సింగ్ బ్రార్ , పంజాబ్ ఖేత్ మజ్దూర్ సభ ప్రధాన కార్యదర్శి దేవి కుమారి సర్‌హాలీ కలాన్ తదితరులు ప్రసంగించారు.

## రేపటి నుండి యూనుస్ చైనా పర్యటన

**ఢాకా :** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ నిర్వాహకులు, ప్రధాన సలహాదారు ప్రొఫెసర్ మహ్మద్ యూనుస్ ఈ నెల 26 నుండి నాలుగు రోజులపాటు చైనా పర్యటనకు వెళుతున్నారు. బంగ్లాదేశ్ పాత పరిస్థితుల నుండి బయటపడి సరికొత్త సంస్కరణల దిశగా ప్రయాణిస్తోందని యూనుస్ చేస్తున్న ఉద్ఘాటనలు, ఆ దేశంలో శరవేగంగా వస్తున్న మార్పులు, పరిణామాల పూర్వరంగంలో యూనుస్ చైనా పర్యటన భారత ఉపఖండంలో ఆసక్తిదాయకంగా మారింది. బంగ్లాదేశ్ ఆర్థిక వృ ద్ధికి సంబంధించి మొత్తం ఆరు అవగాహనా ఒప్పందాలపై చైనాతో యూనుస్ సంతకాలు చేస్తా రు. ఛత్తోగ్రామ్‌లో ఉన్న ఆర్థికమండలంలో చైనా ఇన్వెస్టిమెంట్లను ఆహ్వానించడం యూనుస్ పర్యటన ప్రధాన ఎజెండా.

# 800మంది రైతులు విడుదల

### మరో 450 మందిని త్వరలోనే విడుదల చేస్తాం

### పంజాబ్ పోలీసులు ప్రకటన



**చండీగఢ్ :** పంజాబ్‌లో పోలీసులు నిరసన తెలుపుతున్న రైతులపై అణిచివేత చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే సోమవారం దాదాపు 800 మంది రైతులను నిర్బంధం నుండి విడుదల చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మరో 450 మందిని విడుదల చేయబోతున్నామని తెలిపారు. ఆప్ ప్రభుత్వం నిరసన స్థలాలను ఖాళీ చేయాలని నిర్ణయించిన తర్వాత ఈనెల 19 నుండి వందలాది మంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. రైతు ఆందోళన వ్యాపారాలు, పరిశ్రమలు, సాధారణ ప్రజలపై ప్రభావం చూపిందని ఆరోపించారు.

పంజాబ్ ప్రభుత్వం ఇప్పటికే దాదాపు 800 మంది రైతులను పోలీసు కస్టడీ నుండి విడుదల చేసిందని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ప్రధాన కార్యాలయం) సుఖ్ చైన్ సింగ్ గిల్ క ప్రకటనలో తెలిపారు. 'మహిళలు, వికలాంగులు, వైద్య పరిస్థితులు ఉన్న రైతులతో సహా 60 ఏళ్లు పైబడిన వారిని వెంటనే విడుదల చేయాలని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆదేశించారని తెలిపారు. గత ఏడాది ఫిబ్రవరి 13న ఢిల్లీకి జరిగిన ర్యాలీని భద్రతా సిబ్బంది అడ్డుకున్న తర్వాత, శంభు, ఖనౌరి సరిహద్దు పాయింట్ల నుండి రైతులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. అయితే వారిని అక్కడి నుంచి తొలగించే క్రమంలో రైతు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో మాన్ ప్రభుత్వంపై అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన స్థలాల నుండి తరలింపు సమయంలో వారి వస్తువులకు సంబంధించి రైతుల ఫిర్యాదులపై పంజాబ్ ప్రభుత్వం కఠినమైన ఆదేశాలు జారీ చేసిందని, రైతుల వస్తువులను దుర్వినియోగం చేయడానికి ఎవరికీ అనుమతి లేదని ఐజి స్పష్టం చేశారు. రైతుల వస్తువుల గురించి ఆందోళనను పరిష్కరించడానికి, పాటియాలా జిల్లా పోలీసులు ఎస్‌పి ర్యాంక్ అధికారి జస్బీర్ సింగ్‌ను నోడల్ అధికారిగా నియమించారు. వారి ఆస్తులకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్న రైతులు తక్షణ సహాయం కోసం 9071300002 మొబైల్ నంబర్‌లో ఎస్‌పి జస్బీర్ సింగ్‌ను నేరుగా సంప్రదించవచ్చు అని గిల్ చెప్పారు. పాటియాలా పోలీసులు ఈ విషయంలో ఇప్పటికే మూడు ఎఫ్‌ఐఆర్‌లను నమోదు చేశారని ఆయన చెప్పారు. కాగా, పంజాబ్ పోలీసులు నిరసన తెలుపుతున్న రైతులపై జరిపిన అణిచివేతను ఖండిస్తూ, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ సమన్వయ కమిటీ భారతదేశం అంతటా రైతులకు మార్చి 28న దేశవ్యాప్తంగా జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) శంభు, ఖనౌరిలలో నిరసనలకు నాయకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. చండీగఢ్‌లో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సమావేశం తర్వాత తిరిగి వస్తుండగా పంజాబ్ పోలీసులు బుధవారం మొహాలిలో అనేక మంది రైతులను మరియు అనేక మంది రైతు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సమావేశంలో రైతుల వివిధ డిమాండ్లు, ముఖ్యంగా పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) హామీ ఇచ్చే చట్టం గురించి చర్చించారు. సమావేశం తర్వాత బయలుదేరిన రైతులు మొహాలిలోకి ప్రవేశించినప్పుడు, వారిని భారీ బారికేడు వేసి అడ్డుకుని కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు.

## టిటిడి బోర్డు కీలక నిర్ణయాలు

### శ్రీవారి విఐపి బ్రేక్ దర్శనాల మార్పుపై పరిశీలన

### రూ.5,258.68 కోట్లతో టిటిడి 2025-26 బడ్జెట్

### మీడియా సమావేశంలోటిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు



**అమరావతి:** 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.5,258.68 కోట్ల బడ్జెట్‌ను టీటీడీ ధర్మకర్తల మండలి ఆమోదించిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసిందని ఆయన వివరించారు.తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో జె.శ్యామలరావుతో కలసి సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యాంశాలుపోటు కార్మికులకు మరింత మెరుగైన వైద్య సహాయంతో పాటు జీతం పెంపుపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఈవోకు ఆదేశంకొడంగల్, కరీంనగర్, ఉపమాక, అనకాపల్లె, కర్నూలు, ధర్మవరం, తలకోన, తిరుపతి గంగమ్మ ఆలయాల పునః నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం. శ్రీవారి అన్నప్రసాదాలకు ఆర్గానిక్ ఉత్పత్తులకు సంబంధించిన దాతల డొనేషన్ పాసు బుక్కులను రద్దు చేయాలని నిర్ణయంతిరుమలలోని వీఐపీ మరియు నాన్ వీఐపీ అతిథి గహాలలో కొన్నింటిని తొలగించి పునః నిర్మాణం చేపట్టేందుకు, మరికొన్నింటిని ఆధునీకరించేందుకు నిర్ణయంతిరుపతిలో అలిపిరి వద్ద సైన్స్ సిటీ మరియు మ్యూజియం ఏర్పాటుకు గతంలో కేటాయించిన 20 ఎకరాల భూమి రద్దు చేస్తూ నిర్ణయంతిరుమలలో లైసెన్స్ లేని హాకర్స్‌ను గుర్తించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం వద్దులు, ప్రత్యేక ప్రతిభావంతులకు ఆఫ్‌లైన్‌లో శ్రీవారి దర్శనం కల్పించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని నిర్ణయంభక్తుల విజ్ఞప్తి మేరకు ఉదయం 5.30 గంటలకు శ్రీవారి బ్రేక్ దర్శనం సమయం మార్చే అంశాన్ని పరిశీలనకు నిర్ణయంటిటిడి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సుపథం ద్వారా ఆరు టికెట్లు మంజూరు చేయాలని నిర్ణయంటిటిడి కళాశాలలో గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న 151 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం. నూతన ఆగమ సలహామండలి మండలి ఏర్పాటుకు ఆమోదంతిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివద్ధి పనులకు రూ.కోటి మంజూరుకు ఆమోదం సమావేశానికి ముందు టీటీడీ ఆస్థాన విద్వాంసులు శ్రీ గరిమెళ్ల బాలకష్ణ ప్రసాద్ మతికి సంతాపం తెలుపుతూ రెం డు నిమిషాలు మౌనం పాటించిన పాలకమండలి.

# స్టాండప్ కమెడియన్ స్టూడియోపై శివసేన దాడి

● కామ్రను రోడ్లమీద తిరగనివ్వం



**ముంబై :** ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్ర క్షమాపణ చెప్పాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ డిమాండ్ చేశారు. కామ్ర ఏ తప్పూ చేయలేదని షిండే మోసగాడనే ప్రజాభిప్రాయాన్నే కామ్ర వ్యక్తం చేశారనీ ప్రతిపక్షం స్పష్టం చేసింది. దీంతో మహారాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. షిండే ఒక మోసగాడు, ద్రోహి 'గద్దార్' అంటూ వ్యంగ్య విమర్శలు చేసిన స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్ర షో నిర్వహించిన ముంబై హోటల్‌పై శివసేన కార్యకర్తలు ఆదివారం రాత్రి దాడిచేసి బీభత్సం సృష్టించారు. హోటల్‌ను,స్టూడియోను దోచుకున్నారు. ప్రతీకార ద్వేషంతో శివసేన కార్యకర్తలు ఆదివారంనాడు హోటల్‌పై దాడిచేయడంతో పోలీసులు 40 మంది శివసేన కార్యకర్తలపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా ఉపముఖ్యమంత్రి షిండే ప్రతిష్ఠకు భంగం కలిగించేలా, అగౌరకరమైన వ్యాఖ్యలు చేసినందుకుగాను స్టాండప్ కమెడియన్‌పై కూడా ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు.

షిండే నాయకత్వానగల శివసేన కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసిన తర్వాత కూడా స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్ర ఉపముఖ్యమంత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేశారనీ, అందువల్ల ఆయన షిండేకు క్షమాపణ చెప్పాలనీ ఫడ్నవీస్ డిమాండ్ చేశారు. ముంబై ఖార్ ప్రాంతంలో ఉన్న హేబిటేట్ స్టూడియోపై దాడిచేసి విధ్వంసం సృష్టించినందుకుగాను శివసేన కార్యకర్తలపై కూడా కేసులు నమోదయ్యాయన్నారు. కాగా ఒకవైపు దాడి జరుగుతుండగా మరోవైపు అనేకమంది శివసేన కార్యకర్తలు యూని కాంటినెంటల్ హోటల్ వెలుపల గుమిగూడి నిరసన ప్రదర్శనలు చేశారు. స్టాండప్ కమెడియన్ కామ్రను వీధుల్లో తిరగనివ్వబోమనీ శివసేన శాసనసభ్యుడు ముర్జీ పటేల్ హెచ్చరిక చేశారు. షిండేకు స్టాండప్ కమెడియన్ క్షమాపణ చెప్పితీరాలని లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఐతే శివసేన (యుబిటి) నాయకుడు ఆదిత్య థాక్రే ఒక ప్రకటన చేస్తూ షిండే నాయకత్వానగల శివసేనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ''ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో విమర్శ అనివార్యమైన ఒకభాగం అన్నారు. ఐనప్పటికీ అధికార బిజెపి కూటమిలో భాగస్వామిగా ఉన్న శివసేన ప్రవర్తన అందుకు భిన్నంగా ఉంది, నరేంద్రమోదీ చెప్పినట్లు వారు నడుచుకోవడంలేదు'' అని ఆదిత్య థాక్రే విమర్శించారు. షిండేను ఉద్దేశించి ''గద్దార్'' అంటూ కామ్ర వ్యంగ్య విమర్శలు, అప్రతిష్టకర విమర్శలు చేశారని శివసేన,బిజెపి ఆరోపిస్తున్నాయి. కానీ ఇదంతా ప్రజాస్వామ్యంలో ఒక భాగమని, విమర్శ ప్రజాస్వామ్యంలో హక్కు అని ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి. పైగా ప్రజాభిప్రాయాన్నే స్టాండప్ కమెడియన్ తన విమర్శల ద్వారా ప్రతిబింబించారనీ, అందులో తప్పేముందనీ ఆదిత్య థాక్రే ప్రశ్నించారు. కామ్ర చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్ర విధానసభ, శాసనమండలి ఉభయసభలనూ సోమవారంనాడు కుదిపేశాయి. దీంతో సభ రెండుసార్లు వాయిదా పడింది. అధికార పక్ష సభ్యులు ఉభయసభల్లో షిండేను సమర్థిస్తూ, కామ్రను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. దీంతో స్పీకర్ రాహుల్ నర్వేకర్ సభను ఐదు నిమిషాలు వాయిదా వేశారు. శాసన మండలిలో కూడా ఈ విషయంపై రగడ లేచింది. ప్రతి పక్షం, అధికారపక్ష సభ్యులమధ్య విమర్శలు, ప్రతివిమర్శలు చెలరేగాయి. శాసనమండలిలో కూడా వాగ్వాదం జరిగింది. దీంతో సభ మూడుసార్లు వాయిదా పడింది. మొదట పది నిమిషాలు, తర్వాత 15 నిమిషాలు, ఆ తర్వాత అరగంటసేపు సభను స్పీకర్ వాయిదా వేశారు. శివసేన (యుబిటి0 నాయకుడు ఉద్ధవ్ థాక్రే సోమవారమ మాట్లాడుతూ, స్టాండప్ కమెడియన్ కామ్ర ఎలాంటి తప్పూ చేయలేదని అన్నారు. జనాభిప్రాయాన్నే ఆయనకూడా చెప్పారని దక్షిణ ముంబైలోని విధాన్ భవన్ వద్ద ఉద్ధవ్ థాక్రే పాత్రికేయులతో అన్నారు. మహారాష్ట్ర హోంశాఖ సహాయమంత్రి యోగేశ్ కదమ్ మాట్లాడుతూ, కామ్ర స్టూడియో ప్రాంతాన్ని కనిపెట్టి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చట్టం అందరికీ సమానమేనని అన్నారు. స్టూడియోను ధ్వంసంచేసి దోచుకున్న తన పార్టీ కార్యకర్తలు చేసిన తప్పును తాను సమర్థించబోనన్నారు. ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ మాట్లాడుతూ, ఎవ్వరూ చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించలేరని, అలాంటివారిపై నిఘా ఉంటుందని అన్నారు. ఛత్రపతి శంభాజీనగర్‌లో పాత్రికేయుతో ఆయన మాట్లాడుతూ, చట్టాన్ని దృష్టిలో పెట్టుకుని, దానిని గౌరవిస్తూ ఎవరైనా ప్రకటనలు చేయాలని హెచ్చరించారు. శివసేన ఎంపి నరేశ్ మాష్కే మాట్లాడుతూ, మహారాష్ట్ర రోడ్లపై కామ్ర స్వేచ్ఛగా తిరగలేరని హెచ్చరించారు. ''నువ్వు బలవవంతంగా దేశం వదిలి పారిపోవాల్సిందే'' అని హెచ్చరించారు.


SHRIRAM Finance

వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS03UD 3349 | Vijayalaxmi pallapu | Eicher 380 | 2022 |
| 2 | TS11UA 5675 | Yusuf Khan Gulam | Chevrolet Enjoy-P (Pedda Amberpet Yard) | 2015 |
| 3 | TS03UC 9038 | Reshma Mohammad | Ape Xtra Ldx Bs6 Diesel | 2020 |
| 4 | KBH 5500 | Potla Raji Reddy | Kubota DC68G Combine Harvester | 2021 |
| 5 | TS13ES 2306 | Kumar Raju Pallapu | I10 Grand 2nd Gen Mangna Diesel 5 Seater | 2015 |

AUCTION DATE: 29-03-2025

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును

SHRIRAM FINANCE LIMITED
D.No: 24-7-29, 1st Floor, Fathima Complex, Fathimanagar, Kazipet, Warangal
Cell : 9959090723 , 9000444965



# జనరల్

STATE NEWS REGIONAL NEWS

## 14 మంది రైల్వే ఉద్యోగులకు భద్రత అవార్డులు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విధినిర్వహణలో ప్రతిభ కనబర్చిన 14 మంది రైల్వే ఉద్యోగులకు 'ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్' భద్రత అవార్డులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం అందించారు. సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో ఈ అవార్డులను అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ తోపాటు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు మరియు ఆరు డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు నాందేడ్‌కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్‌ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సికింద్రాబాద్ డివిజన్ 03, హైదరాబాద్ డివిజన్02 విజయవాడ డివిజన్03, గుంతకల్లు డివిజన్ 04 మరియు నాందేడ్ డివిజన్02 ఎంప్లాయ్ ఆఫ్ ద మంత్ భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్, స్టేషన్ సూపరింటెండెంట్, పాయింట్స్ మ్యాన్, ట్రాక్ మెయింటెయినర్లు, టెక్నీషియన్లు, గేట్ మ్యాన్ వంటి వివిధ వర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు.

## అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతీ రైతుకూ ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంటనష్టంపై క్షేత్రస్థాయిలో రైతువారి సర్వే చేసి తుది నివేదిక రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. దాదాపు 13 జిల్లాలలో 64 మండలాలలో 11,298 ఎకరాలలో నష్టం జరిగినట్లు అంచనా ఉందన్నారు. దెబ్బతిన్న పంటల్లో 6670 ఎకరాలలో వరి, 4100 ఎకరాలలో మొక్కజొన్న, 309 ఎకరాలలో మామిడి, మిగలినవి ఇతర పంటలు ఉన్నాయన్నారు. అధికారుల తుది నివేదిక అందిన వెంటనే ఆర్థిక సహాయం అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.

## అసెంబ్లీ వద్ద రైతు సంఘాల ఆందోళన

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జగిత్యాల జిల్లాకు చెందిన పసుపు రైతులు, రైతు సంఘాల నేతలు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించేందుకు సోమవారం ప్రయత్నించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో చేసిన హామీ మేరకు రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. రైతులు అసెంబ్లీ గేటు వద్దకు చేరుకునే ప్రయత్నం చేయగా.. పోలీసులు వీరిని అడ్డుకున్నారు. కొద్దిసేపు రైతు సంఘాల నేతలకు, పోలీసులకు తోపులాట జరగగా.. అసెంబ్లీ ఎదుట పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రైతులు తమ డిమాండ్లను అసెంబ్లీలో వినిపించేందుకు పట్టుబట్టడంతో.. చివరకు పోలీసులు వారిని అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తికి.. స్పందించిన మంత్రులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రవాణా, బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు తిరుపతికి రైలును ప్రతిరోజు నడిపే ప్రతిపాదనను పరిశించాల్సిందిగా సంబంధిత డైరెక్టరేట్‌ను రైల్వే శాఖమంత్రి అశ్విని వైష్ణవ్ ఆదేశించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞాప్తి మేరకు హన్మకొండ జిల్లా వంగరలో నవోదయ విద్యాలయం ప్రారంభించే ప్రతిపాదనను పరిశీలిస్తామని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు.



## జిహెచ్‌ఎంసి అమలు చేస్తున్న పథకాలు భేష్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిహెచ్‌ఎంసి ద్వారా నగరంలో అమలు చేస్తుతున్న వివిధ పథకాలు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు దోహద పడుతున్నాయని శిక్షణలో ఉన్న ఐఎఎస్‌లు అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. 2023 సంవత్సరంలో ఐఎఎస్‌లుగా ఎంపికై తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన శిక్షణలో ఉన్న ఐఎఎస్ అధికారులు పలు జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేసి, మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల కేంద్రం ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. సోమవారం జిహెచ్‌ఎంసి ప్రజలకు అందిస్తున్న సేవలు, సంస్థ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల గురించి జిహెచ్‌ఎంసికి వచ్చిన ట్రైనీ అధికారులకు కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ పారిశుద్ధ్యం, భవన నిర్మాణ వ్యర్థాలు (సి అండ్ డి), హెల్త్, వెటర్నరీ, ఎంటమాలజీ, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, ఎస్.ఎన్.డి.పి, ఎస్.ఆర్.డి.పి, సి.ఆర్.ఎం.పి పథకాలు, రెవెన్యూ, యుబిడి, స్పోర్ట్స్, డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు, నాలా పూడికతీత, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్, స్ట్రీట్ లైట్ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్‌తో పాటుగా వికారాబాద్ జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా పని చేసిన ఉమా హారతి, నారాయణ పేట్‌లో పనిచేస్తున్న గరిమ నారుల, ఈఈఎస్‌ఎస్‌డి మనోజ్ (సంగారెడ్డి), అజయ్ యాదవ్ (కరీంనగర్), సాకేత్ కుమార్ (నిజామాబాద్),అభిగ్యాన్ మాల్వియా (ఆదిలాబాద్), మృణాల్ శ్రేష్ఠ (ఖమ్మం జిల్లా) అసిస్టెంట్ కలెక్టర్లు, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ కోర్స్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి ఉషారాణి, జిహెచ్‌ఎంసి చీఫ్‌వెటర్నరీ డాక్టర్ అబ్దుల్‌వకీల్‌పాల్గొన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

### బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ, విప్ కెపి. వివేకానంద్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో దేశ విదేశాలలోని సంస్థల పెట్టుబడులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని బిఆర్‌ఎస్ సభ్యులు కె.పి.వివేకనంద్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు రూ.2లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని ఒకవైపు సిఎం రేవంత్‌రెడ్డి చెబుతూనే మరోవైపు రాష్ట్రానికి అప్పులు పుట్టడంలేదని అంటున్నారని, ఇంతకు పెట్టుబడులు వచ్చాయా? లేదా? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శాసనసభలో సోమవారం వివిధ శాఖల పద్దులపై చర్చ జరిగింది. పురపాలక, సాంఘిక, గిరిజన, మైనారిటీ సంక్షేమం, పరిశ్రమలు, ఐటి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమం, వెనుకబడిన వర్గాల సంక్షేమం శాఖల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పద్దులపై సభ్యులు చర్చించారు. పద్దులపై జరిగిన చర్చలో కె.వి.వివేకనంద్ పాల్గొంటూ హైదరాబాద్ మహానగర అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా జరిగినప్పటికీ నిధులు విడుదల చేయడంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. గతేడాది కేటాయించిన నిధుల్లో కేవలం 25 శాతమే విడుదల చేశారన్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన రాయదుర్గంశంషాబాద్ మెట్రో రైల్ నిర్మాణ ప్రతిపాదనను రద్దు చేశారని అన్నారు. నగరం ఉత్తరం వైపు మెట్రోరైల్ నిర్మాణం, ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణం పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని, ఎప్పటివరకు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు రూ.18 పెంచాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ రేసులో రూ.50 కోట్ల రూపాయలకే గొడవ చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు లక్షల కోట్లు పెట్టి ఒలింపిక్స్ తీసుకొస్తానడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

హైదరాబాద్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం పెరిగిపోయిందని, సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయడం లేదన్నారు. హెచ్ సిటీ పనులు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయన్నారు. జిహెచ్‌ఎంసిలో ప్రారంభించిన జిఐఎస్ సర్వేకు అతిగతి లేకుండా పోయిందన్నారు. ఎన్నికల ముందు 'నో ఎల్‌ఆర్‌ఎస్.. నో బిఆర్‌ఎస్' అని ప్రజలకు హామీనిచ్చి, ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారని, హైడ్రా పుణ్యామా అని రియల్ ఎస్టేట్ పడిపోయిందని వివేకనంద్ విమర్శించారు.

# కెసిఆర్ అవినీతి, అక్రమాలపై దర్యాప్తు

- కెసిఆర్ బర్తరఫ్ కోసం న్యాయపరంగా దృష్టి పెడతాం
- ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకుంటాం
- నెల రోజుల్లో... బాధిత కుటుంబాలతో చర్చించి ఆదుకునేలా చర్యలు
- గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సిఎం రేవంత్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తుండగా, కెసిఆర్ బర్తరఫ్ కోసం న్యాయపరంగా దృష్టి పెడతామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ సీఎం కెసిఆర్ ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అంక్షా రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సిద్దిపేట నుండి రాజ్ భవన్ వరకు పోరుబాట పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం గజ్వేల్ కాంగ్రెస్ నేతలను తన నివాసానికి రప్పించి డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూంరెడ్డి లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను వారు ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నెల రోజుల్లో నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చర్చిద్దామని, వారిని అన్ని రకాల ఆదుకునేలా చర్యలు తీసుకుందామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గజ్వేల్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులకు నిధులను మంజూరి చేస్తానని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతిపాదనలు రూపొందించి పంపించాలని సూచించారు. ముఖ్యంగా నర్సారెడ్డి ఆరోగ్యం బాగా లేనప్పటికీ పాదయాత్ర చేపట్టడం పట్ల కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిందని అన్నారు. అనంతరం పెద్ద ఎత్తున తరలి వచ్చిన పార్టీ శ్రేణులతో ఆయన కరచాలనం, అభివాదం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక కార్యదర్శి సాజిద్ బేగ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు లక్ష్మారెడ్డి, మోహన్, సలీం, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవీందర్ గుప్త, ఆయా మండలాల బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, లింగారావు, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, కిష్టాగౌడ్, నేతలు వెంకట్ నర్సింహరెడ్డి, అట్ల భాస్కర్ రెడ్డి, మాదాడి మహేందర్ రెడ్డి, సమీర్, సుకేందర్ రెడ్డి, సారిక శ్రీనివాస్ రెడ్డి, సుల్తాన్, తిర్మల్ రెడ్డి, మాధవరావు, జంగం రమేష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్ బాబుకు..

## బ్రాహ్మణ సంఘాల కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర బ్రాహ్మణ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి. శాసనసభ ఆవరణలో సోమవారం బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ కార్యదర్శి తులసి శ్రీనివాస్ మాట్లాడుతూ నిధులతో విదేశీ విద్యాకు దరఖాస్తుదారులకు సెకండ్ సెమిస్టర్ ఫీజులు చెల్లించే అవకాశముందన్నారు. ద్రోణంరాజు రవికుమార్ అఖిల భారత ఫెడరేషన్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బ్రాహ్మణులకు చేసిన సహాయం మరువలేనిదన్నారు. అతి త్వరలో రాష్ట్ర కేబినెట్ మంత్రులకు రాజధానిలో ఘనంగా సత్కార సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వనస్థలిపురం బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర రావు, నందిరాజు లక్ష్మి నారాయణ, బడంగ్ పేట, రంగారెడ్డి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మంగు రాఘవ రావు, బ్రాహ్మణ సంక్షేమ వేదిక అధ్యక్షులు బాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అవ్వా విజయలక్ష్మి, వట్టెం శేషకుమార్ రాజ్యలక్ష్మి, సిరిపురం నరేందర్, బొడుప్పల్ బ్రాహ్మణ సంఘం కార్యదర్శి నంద కిషోర్ జోషి, రఘునందన్, పొత్తూరి చంద్ర శేఖర్, అక్కిరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పట్టణీకరణలో దేశంలోనే.. ముందువరసలో తెలంగాణ

- పరిశ్రమలు, ఐటి శాఖల శాఖ పద్దులపై చర్చలో మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశంలో పట్టణీకరణలో తెలంగాణ రాష్ట్రం ముందు వరసలో ఉందని, జాతీయ సగటులో తెలంగాణది 36.6 శాతమని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. శాసనసభలో సోమవారం సామాచార, సాంకేతిక, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటి శాఖల పద్దులపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు కీలక మౌలిక సదుపాయాల కోసం అనేక చర్యలు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకుని అనేక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని, ఇందులో భాగంగా పలు మార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని సంప్రదించారన్నారు. మూసీ ప్రాజెక్టుకు, రక్షణ భూములను అధికారికంగా స్వాధీనం చేసుకోకముందే ప్రభుత్వం పూర్తి స్థాయిలో వర్కింగ్ ప్లాన్ సిద్ధం చేసుకుందన్నారు. ప్రస్తుతం హెచ్‌ఎండిఎ 7 జిల్లాల్లో 1059 గ్రామాల్లో 7259 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉండగా, దానిని 11 జిల్లాలలో 1355 గ్రామాలు 10,472 చదరపు కిలోమీటర్లకు విస్తరిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న హెచ్‌ఎండిఎ 5 మాస్టర్ ప్లాన్‌ల కాలపరిమితి పూర్తయివుతున్న నేపథ్యంలో 2050 లక్ష్యంగా ఏకీకృత మెట్రో డెవలప్‌మెంట్ ప్లాన్‌లో ప్రభుత్వం నిమగ్నమైందన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను లియా అసోసియేట్, ఆర్థిక అంశాలకు సంబంధించిన వివరాలను ప్రివిలిండియా, బ్లూ ప్రింట్ తయారు చేస్తోందన్నారు. హైదరాబాద్‌కు మెట్రో రైల్ మొదటి దశను యుపిఎ హయాంలో మొదలు పెట్టామని, ఆ తర్వాత మరింత విస్తరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాలు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారం చేపట్టిన తరుణంలో కాంగ్రెస్ మెట్రో రెండు, మూడు దశలను చేపడుతందన్నారు. ఫేజ్–3లో రూ.1500 కోట్లతో 49 ప్యాకేజీలతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

పద్దులపై జరిగిన చర్చలో బిఆర్‌ఎస్ సభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూలో హైదరాబాద్ నుంచి సింహభాగం సమాకూరుతోందని, అయినా నగర అభివృద్ధికి కేవలం రూ.9560 కోట్లు (3 శాతం) నిధులు మాత్రమే కేటాయించడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ సభ్యులు గడ్డం వివేక్ మాట్లాడుతూ వేల కోట్లు ఖర్చు పెట్టినా మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు తాగు నీరు మాత్రం అందడం లేదన్నారు. ఇందుకు కారణంగా మిషన్ భగీరథ అతి పెద్ద కుంభకోణం చోటుచేసుకోవడమేనని, దీనిపై విచారణ జరిపించాలని గడ్డం వివేక్ ప్రభుత్వాన్ని కోరారు. మిషన్ భగీరథ పథకం పూర్తిగా విఫలమైందని, దీని స్థానంలో సమగ్రమైన పథకాన్ని తీసుకురావాలన్నారు. బిజెపి పక్ష నాయకులు ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలను అభివృద్ధి చేయాల్సిన టిజిఐఎస్ రియల్ ఎస్టేట్ సంస్థగా మాత్రమే పనిచేస్తోందని ఆరోపించారు. దేవాలయాలకు చెందిన భూములను సేకరించి బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతోందని విమర్శించారు. కొత్త పెన్షన్లతో పాటు ప్రభుత్వం పెంచుతామన్న మొతాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళన కేవలం రియల్ ఎస్టేట్ కోసం మాత్రమేనని, గత ప్రభుత్వం కాళేశ్వర ప్రాజెక్టు లక్ష కోట్లు ఖర్చు చేసి కమిషన్ల కోసం కంట్రాక్టర్లకు దోచిపెడితే మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. మహేశ్వరరెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ బిజెపి మూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తుందో మద్దతు ఇస్తుందో ముందు చెప్పాలని డిమాండ్ చేశారు. లంగర్‌హౌజ్ వద్ద ఈసీ, మూసీనది కలిసే చోట ఉన్న బాపు ఘాట్‌ను పెద్ద ఎత్తున అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## జమిలి ఎన్నికల కమిటీ పదవీకాలం పొడిగింపు!

**న్యూఢిల్లీ :** అటార్నీ జనరల్ ఆర్.వెంకట్రమణి, టెలికాం వివాదాల పరిష్కార,అప్పిలేట్ ట్రైబ్యునల్ ఛైర్మన్ జస్టిస్ డి.ఎన్.పటేల్, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి తదితరులు మంగళవారం నాడు జమిలి ఎన్నికలపై ప్రభుత్వం నియమించిన పార్లమెంటరీ కమిటీ ఎదుట హాజరై తమ అభిప్రాయాలను వెల్లడిస్తారు. ఈ కమిటీ పదవీకాలాన్ని లోక్‌సభ పొడిగించే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ నాలుగోతేదీతో రెండో విడత పార్లమెంటు సమావేశాలు ముగుస్తాయి. ఐతే ఆ చివరివారంలో మొదటిరోజునే పార్లమెంటరీ కమిటీ నిర్ణీత ప్రకారం తన నివేదికను సభకు సమర్పించాల్సి ఉంది. కానీ ఈ కమిటీ నివేదికకు సంబంధించిన పనులు పూర్తిచేయడానికి మరి కొంత సమయం కావాలని పార్లమెంటరీ కమిటీకి నాయకత్వం వహిస్తున్న బిజెపి ఎంపి పి.పి. చౌధరి సభకు కోరే అవకాశం ఉంది. ఈ కమిటీ ప్రస్తుతం జమిలి ఎన్నికలపై న్యాయ పరమైన నిపుణులను సంప్రదిస్తున్నది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు యు.యు.లలిత్, రంజన్ గొగోయ్, ప్రముఖ న్యాయనిపుణుడు హరీశ్ సాల్వే, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎ.పి.షా తదితరులు ఈ కమిటీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. ఈ కమిటీలో ప్రస్తుతం 38 మంది సభ్యులు ఉన్నారు.

## పౌరసరఫరాల సంస్కరణలు దేశానికే ఆదర్శం

- 'ఐఐఎం సదస్సు'లో పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డిఎస్. చౌహాన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఏడాదిన్నర కాలంగా పౌరసరఫరాల శాఖలో చేపట్టిన సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అన్నారు. పౌరసరఫరాల విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలకు చేరువ చేశామని , ప్రజా పంపిణీ ద్వారా పేదలకు నాణ్యమైన సరుకులను సకాలంలో అందించడమే కాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరుపుతున్నామని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు సిఎంఆర్ ఎగవేసిన మిల్లర్లపై ఉక్కు పాదం మోపుతున్నామని, గత 15 నెలల్లో రూ. 409 కోట్ల విలువచేసే బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్లోని ఐఐఎంలో జరిగిన అంతర్జాతీయ నాయకత్వ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా చౌహాన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 15 నెలల కాలంలో తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖలో చేపపట్టిన సంస్కరణలు, వాటి ఫలితాలను వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతమేరకు వినియోగించుకొని అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, వంద శాతం రూట్ ఆప్టిమైజేషన్ మైలురాయిని సాధించి తెలంగాణ భారత దేశంలో మొదటి రాష్ట్రంగా నిలిచిందని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి రూ. 12 నుంచి 15 కోట్లు ఆదా అవుతుందన్నారు. పేదప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి వీలుగా రేషన్ పంపిణీ కోసం ఆధునిక చౌక ధరల దుకాణాల (జన్ పోషణ్ కేంద్ర) అమలు మరియు ఈపాస్ టెక్నాలజీని ఉపయోగించడం జరుగుతుందన్నారు.

ప్రతినెలా తెలంగాణ ప్రభుత్వం 17వేల రేషన్ షాపుల ద్వారా 89. 52 లక్షల కుటుంబాలకు 1లక్షా 81 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తుందని ఈ బియ్యం నాణ్యత సరిగా లేకపోవడం వల్ల పేదలు బియ్యం తీసుకోవడానికి ఇష్టపడేవారు కాదని ఏడాది కాలంగా బియ్యం నాణ్యతను పూర్తి స్థాయిలో మెరుగపరచడం జరిగిందని క్షేత్రస్థాయిలో సిబ్బంది రాజీ పడకుండా నాణ్యమైన బియ్యాన్ని మిల్లర్లనుంచి తీసుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగింది.

## టర్కీలో ప్రదర్శకులు–పోలీస్ మధ్య ఘర్షణ

- 123 మందిపోలీసులకు గాయాలు
- జర్నలిస్టులు సహా 1,133 మంది అరెస్టు

**ఇస్తాంబుల్ :** ఎర్డొగాన్ ప్రభుత్వానికి ప్రధాన ప్రత్యర్థిగా భావిస్తున్న ఇమామోగ్లూ (54) అరెస్టును వ్యతిరేకిస్తూ టర్కీలో జరుగుతున్న నిరసన ప్రదర్శనలు తారాస్థాయికి చేరుకున్నాయి. రాజకీయ ప్రయోజనాలకోసం ప్రజలను, యువకులను అడ్డుగా పెట్టుకుంటే సహించబోమని ప్రభుత్వం ప్రకటించడంతో ఆదివారం రాత్రి పోలీసులు–ప్రదర్శకులుమధ్య ఘర్షణ చెలరేగింది. ఘర్షణలో 123 మంది పోలీసులు గాయపడ్డారు. ప్రదర్శకులను అదుపు చేసేదుకు వాటర్ క్యానన్స్‌ను భారీగా ఉపయోగించారు. ఈ సందర్భంగా పదిమంది జర్నలిస్టులతోపాటు 1,133 మందిని అరెస్టు చేశారు. గడచిన ఐదు రోజులుగా టర్కీలో వేలాదిమంది ప్రజలు వీధుల్లోకి వచ్చి దేశాధ్యక్షుడు రెసిప్ తయ్యిప్ ఎర్డొగాన్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇస్తాంబుల్ మేయర్ ఇమామోగ్లూకు భారీ మద్దతు ప్రకటిస్తున్నారు. అరెస్టు చేయడంతో ఇమామోగ్లూ పలుకుబడి దేశంలో తిరుగులేనిస్థాయిలో భారీగా పెరిగింది. కాగా వివిధ సంస్థలు, రాజకీయనాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులకు చెందిన సుమారు 700కు పైగా ఎక్స్ వేదికలో ఉన్న అకౌంట్లను స్తంభింపజేయాలని పలు కోర్టుల నుండి టర్కీ అధికారులు ఉత్తర్వులు తీసుకురావడాన్ని ఈ సోషల్ మీడియా ఎక్స్ వేదిక నిర్వాహకులు తీవ్రంగా వ్యతిరేకించారు. శనివారంనాడు పోలీసులు ఆయనను ఐదుగంటలపాటు ప్రశ్నించారు. తర్వాత ఆదివారంనాడు కోర్టు ఉత్తర్వుల మేరకు ఆయనను అరెస్టు చేశారు. కేసు విచారణను పెండింగ్‌లో ఉంచారు. ప్రస్తుత దేశాధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డొగాన్ (71) కు ప్రతిపక్ష రిపబ్లికన్ పీపుల్స్ పార్టీ తరపున ప్రధాన ప్రత్యర్థిగా మారారు. పీపుల్స్‌పార్టీ ఆయనను పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఆయనను అధ్యక్ష అభ్యర్థిగా ఎన్నుకునేందుకు లాంఛనంగా సోమవారంనాడు పార్టీలో ఓటింగ్ జరుగుతుంది. ఈ తరుణంలో అవినీతి ఆరోపణలపై ఇమామోగ్లూను అరెస్టు చేయడంతో ఆయనపట్ల సానుభూతి వెల్లువెత్తింది. రాజకీయ కక్షతోనే అరెస్టు చేశారని సర్వత్రా ప్రభుత్వాన్ని విమర్శలు చుట్టుముట్టాయి. గడచిన దశాబ్దకాలంలో ఎన్నడూలేనిరీతిలో ఆదివారం రాత్రి వేలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి ఇమామోగ్లూకు సంఘీభావం ప్రకటించారు.

# జోరుగా ఐపిఎల్ బెట్టింగ్‌లు

- రూ. వేల నుంచి రూ.లక్షల్లో పందేలు
- బెట్టింగ్‌కు తోడుగా ఆన్‌లైన్ రమ్మీ
- ఈజీ మనీ కోసం యువత అడ్డదారులు
- ఎస్‌ఆర్‌హెచ్, ఆర్‌ఆర్ మ్యాచ్‌తో వెలుగులోకి

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి**

ప్రస్తుతం ఐపిఎల్ టీ–20 క్రికెట్ సీజన్ నడుస్తున్నది. ఇదే అదునుగా చేసుకున్న కొంతమంది బెట్టింగ్ పై దృష్టి సారించారు. అనతి కాలంలోనే ధనార్జనే ధ్యేయంగా కొందరు యువకులు ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్‌లను జోరుగా సాగిస్తున్నారు. గతంలో గ్రేటర్ వరంగల్ నగరంలోని పలు చోట్ల పోలీసులు బెట్టింగ్ రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నగదు, సెల్ ఫోన్ లు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ లో ఐపిఎల్ క్రికెట్ కోసం అంటూ భారీ తెర ఏర్పాటు చేయగా అదే వేదికగా క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న ముఠాను నగర పోలీసులు అరెస్టు చేశారు. అంతర్జాతీయంగా క్రికెట్ అంటే అంతులేని మోజు ఉన్నమాట వాస్తవమే అయినా ఆట చూడడం ఒక ఎత్తైతే.. మరో కోణంలో ఆటలో గెలుపోటము లపై బెట్టింగ్‌ల ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి కుటుంబాలను వీధికీడుస్తున్న సంఘటనలు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సాగుతున్నాయి. ప్రతి చోటా ఏదో ఒక ప్రాంతంలో బెట్టింగ్ లు పోలీసుల కంట పడుతూ వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఏటేటా వేసవి వినోదంగా ప్రపంచ క్రికెట్ లీగ్‌లకే మెగా లీగ్‌గా ఆవిర్భవించిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లు ఆరంభమవుతున్నాయంటేనే చాలు నగరాలు, పట్టణాలలో బెట్టింగ్ ముఠాలు రహస్యంగా రంగంలోకి దిగుతాయి. ఇలా గత అనేక సంవత్సరాలుగా క్రికెట్ బెట్టింగ్‌లు సాగుతూనే ఉన్నాయి. అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడిన వారు రాజకీయ అండదండలతో ఎలాగోలా బయటకొస్తున్నారు. మళ్లీ ఏడాది నాటికి నాడు పట్టుబడి పోగోట్టుకున్న పైకాన్ని తిరిగి రికవరీ తరహాలో సంపాదించుకుంటున్నారు. కొందరయితే ప్రత్యేకంగా జాతీయ, అంతర్జాతీయ క్రికెట్ పోటీలు ఎప్పుడు ఆరంభమవుతాయా...? అంటూ ఎదురుచూస్తూ బెట్టింగ్‌ల కోసం పందెం కోళ్లను సిద్ధం చేసినట్లు ప్రత్యేకంగా ఈ ఆటపై ఆసక్తి చూపుతున్నారు. బెట్టింగ్‌లపై ఆశలు ఉన్న వారిని ఏరి కోరి సంసిద్ధులను చేస్తున్నారు.

### భారీ మొత్తంలో పందాలు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బెట్టింగ్ బ్యాచ్‌ల దందాకు అంతులేకుండా పోయింది. ప్రతి రోజు జనంలో కలిసి తిరిగే యువకుల్లో కొందరూ బెట్టింగ్‌ల ద్వారా అనతికాలంలోనే లక్షల రూపాయలు సంపాదించే దొడ్డి దారినే మార్గంగా ఎంచుకుంటున్నారు. వీరికి అధికారంలో ఎవరున్నా వారి మద్దతు లభిస్తూ వస్తోంది. ఇప్పుడు ఐపీఎల్ మార్చి 22వ తేదీ నుంచి ఆరంభం కాగా ఈ క్రికెట్ లీగ్‌లలో పెద్దపెద్ద జట్లు ఆడినప్పుడు భారీ మొత్తంలోనే



పందాలు కాస్తున్నారు. శని, ఆదివారాలు వీకేండ్ రెండేసి మ్యాచ్‌లు ఉండడంతో ఆ రోజుల్లోనైతే పందాలకు అడ్డుఅదుపు లేదు. నేరుగా రూ.100కు రూ.1000 చొప్పున లాభాలు చూపి ఈ గేమ్‌లో అమాయకుల్ని దింపుతున్నారు. వందతో మొదలెట్టిన ఆట వేలు, ఆపై లక్షల రూపాయలకు చేరుకుంటోంది. వివిధ చోట్ల అప్పులు చేసి మరీ యువత ఈ రొంపిలోకి దిగి కొందరు నిండా మునిగి వీధులపాలవుతున్నా రు. మొన్నటి రోజున ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఎస్ఆర్ హెచ్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ సందర్భంగా నగరంలో ఓ బార్ ప్రత్యేకంగా భారీ తెర ఏర్పాటు చేసి మద్యం అందుబాటులో ఉంచి బెట్టింగ్‌కు సహకరించినట్లు వార్తలు వస్తున్నాయి

### బెట్టింగ్‌తో పాటు ఆన్‌లైన్ గేమ్‌ల్లో..

బెట్టింగ్ లాంటి ప్రత్యక్ష పందెం ఒకటయితే ఇంకా ఆన్‌లైన్ గేమ్‌ల్లో అనేక రకాల బెట్టింగ్‌లు ఇప్పుడు జోరుగా నడుస్తున్నాయి. రమ్మీ సర్కిల్, రమ్మీ కల్చర్, డిఫాబెట్ లాంటి అప్లికేషన్‌లు తెలంగాణలో నిషేదం ఉన్నప్పటికి ఇంకా రహస్యంగా కొనసాగుతున్నాయని తెలుస్తోంది. బెట్టింగ్ చేసే వారు ముందుగా ఒక ఐడీని క్రియేట్ చేసుకుని సదరు అప్లికేషన్‌లో లాగిన్ అయి తన బ్యాంకు అకౌంట్‌ను లింకప్ చేసుకుని డబ్బులు జమ చేసి ఆడుతున్నారని తెలుస్తోంది. ఇందులోనే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్, బాల్ టు బాల్, ఓవర్ టై ఓవర్, ఎకాట్రస్, ఫోర్, సిక్స్, వికెట్ ప్లేయిర్స్‌పై రకరకాల బెట్టింగ్‌లు కాస్తున్నారంటున్నారు.పోలీసులు వీటిపై దృష్టి సారించి బెట్టింగ్, ఆన్‌లైన్ ల ఆట కట్టించాలని పలువురు కోరుతున్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆన్‌లైన్, బెట్టింగ్ యాప్‌లపై నిషేదం విధించి, వాటిని ప్రమోట్ చేస్తున్న సినీ తారలపై,ఇతర సెలబ్రెటీలపై కేసులు నమోదు చేస్తున్నా రహస్యంగా వాటిని ఇతర రూపాలలో కొనసాగిస్తున్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/నాగారం:** నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్‌వి నగర్ కాలనీకి చెందిన చెరుకు సాయిభరత్‌గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అతనికి 24 వేల రూపాయల చెక్కును మాజీ మంత్రి, మేడ్చల్ ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి,మాజీ కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును సీనియర్ నాయకులు కొమిరెల్లి సుధాకర్‌రెడ్డి,పంజాల నర్సింహగౌడ్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో యాకయ్య,చౌదరి తదితరలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 116 ఫిర్యాదులు : కలెక్టర్ ప్రతీక్‌జైన్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** ప్రతి సోమవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 116 స్వీకరించడం జరిగింది అని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడూతు ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను అదేశించారు. ముఖ్యంగా భూసమస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూసర్వే ఇతర సమస్యలను సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, వికారాబాద్ ఆర్‌డిఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులు జ్ఞాన సముపార్జన దిశగా అడుగులు వేయాలి : డాక్టర్ అనుపమ్

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** విద్య, అభ్యసించడం రెండూ విద్యార్థుల జీవితంలో కీలక అంశాలని డైరెక్టర్ ఫర్ స్పెషల్ ప్రాజెక్ట్స్ డిఆర్‌డిఓ డాక్టర్ అనుపమ్ శర్మ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లిలోని విఎన్ఆర్ విజెఐఈటి కళాశాల 30వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ఫర్ స్పెషల్ ప్రాజెక్ట్స్ డిఆర్‌డిఓ డాక్టర్ అనుపమ్ శర్మ విచ్చేసి మాట్లాడుతూ బాల్యంలో తల్లి బోధనల ద్వారా అనేక విషయాలు అవగతమవుతాయని,



వయసు పెరిగే దశలో చుట్టుప్రక్కల, సమాజంలో జరిగే విషయాల పట్ల అవగాహన పెరుగుతుంద ని అన్నారు. విద్యార్థులు విజ్ఞాన సముపార్జనలో జాగ్రత్త వహించాలని, విద్య, అభ్యసించడం రెండూ విద్యార్థుల జీవితంలో కీలక అంశాలని చెప్పారు. విద్యార్థులు ఎల్లప్పుడూ జ్ఞానసముపార్జన దిశగా అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. అనంతరం బాలానగర్ జోన్ డిసిపి సురేశ్ కుమార్ మాట్లాడుతూ మంచి అలవాట్లు, ఆలోచనలు, విషయ పరిజ్ఞానం మనిషి ఎదుగుదలకు దోహద పడతాయని అన్నారు. విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమని, ఈ దశలో విద్యార్థులు అనవసరమైన విషయాల పట్ల ఆకర్షితులు కాకుండా విద్యపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. తాను జీవితంలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని అభివృద్ధిని సాధించానని, విద్యార్థులు కృషితో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన్ జ్యోతి జనరల్ సెకటరీ కె.దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ సిడి నాయుడు, డైరెక్టర్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ బి.చెన్నకేశవ రావు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధికి ఉచిత నిర్ధారణ పరీక్షలు

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** క్షయ వ్యాధికి (టిబి) నివారణ, చికిత్సలు ప్రభుత్వం అందిస్తోందని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ ఉమాగౌరి తెలిపారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా కూకట్‌పల్లిలోని రాందేవ్ ఆస్పత్రిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఆరు టిబి యూనిట్ సెంటర్లు, 26 డిసిగ్నేటెడ్ మైక్రోస్కోపి సెంట ర్లు, 6 ట్రూ నాట్ సెంటర్లు, ఒక సిబి నాట్స్ టెంటరు ఉన్నాయని, ఉచితంగా క్షయ వ్యాధి నిర్థారణ కోసం తెమడ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. క్షయ వ్యాధి నిర్థారణ




అయిన వారికి ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచిత టిబి మందులను ఇవ్వటంతో పాటు రూ.10000డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్ఫర్ పోషక ఆహార నిమిత్తం ఇస్తున్నామని, త్వరలో కొత్తగా ట్రూ నాట్ సెంటర్లను జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకోవాలని సూచించారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీదేవి, ఆశా వర్కర్లు, నర్సింగ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలందించిన సిబ్బందికి పురస్కారాలు అందించారు. మల్కాజిగిర డిప్యూటి డిఎంహెచ్ఓ డా.శోభరాజ్, జిల్లా ఎన్టీపీ ప్రోగ్రాం అధికారి డా శ్రీదేవి, బాలానగర్ వైద్యాధికారి డా.పద్మావతి, డా.మమత, డా.మౌనిక, డా.కమలాకర్, రాందేవ్ ఆస్పత్రికి చెందిన డా.అర్చన, నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ కుముదిని దేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్‌కె ట్రావెల్స్ బస్సు ఢీ కొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఇన్స్‌పెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కపల్లి గ్రామానికి చెందిన షాదుల్లా (27) బైక్ ట్యాక్సీ(ర్యాపిడ్)లో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం కొల్తూర్ నుంచి తుర్కపల్లికి వస్తుండగా ఆర్‌కె ట్రావెల్స్‌కు చెందిన బస్సు (టిఎస్08 యుజె 6299) భారత్ బయోటెక్ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న ఆక్టివ(టిఎస్08జెఎ8085)ని ఢీకొట్టింది. షాదుల్లా తలకు బలమైన రక్త గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కుటుంబీకుల పిర్యాదు మేరకు కేసు



నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.




# తూంకుంటలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

**ప్రజాపక్షం/శామీర్‌పేటః** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బిసిలకు, ఎస్‌సిలకు రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కిందని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సిఎం రేవంత్ అని టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. సోమవారం తూంకుంట మున్సిపాలిటిలో అంబేద్కర్ విగ్రహం నుంచి దొంగల మైసమ్మ చౌరస్తా వరకు జిల్లా ఆర్‌టిఎ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ, బిసిలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు సిఎం రేవం త్ తోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, శామీర్‌పేట కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, గుండ్లపోచంపల్లి అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, మాజి వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మాజి కౌన్సిలర్ మధుసూధన్‌రెడ్డి, రామాలయం చైర్మన్ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆదాయానికి గండి

## దుండిగల్ మున్సిపల్ సిబ్బంది బంధువులే థాయ్ బజార్ వేలంలో పాల్గొన్న వైనం




**ప్రజాపక్షం/దుండిగల్ :** వ్యాపారస్తులతో మమేకం అవుతు మున్సిపల్ ఆదాయానికి ఆజ్యం పోయాల్సిన అధికారుల అవగాహన లోపమా..? లేక లోలోపల మమ అనిపించి ముగించేయాలనే ఆలోచన ఏమోగానీ మొత్తానికి దుండిగల్ మున్సిపల్‌లో థాయ్ బజారు వేలం పాట ఎట్టకేలకు అర్థాంతరంగా ముగిసింది. వేలం పాటలో వ్యాపారస్థులకు బదులు కార్యాలయంలో వివిధ విభాగల్లో పనిచేసే సిబ్బంది బంధువులే వేలంపాటలో పాల్గొనటం విశేషం.

దుండిగల్ మున్సిపల్‌లో సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో థాయ్ బజార్ వేలంపాట నిర్వహించారు. ముందస్తుగా పత్రిక ప్రకటన, వార్డ్ ఆఫీస్‌లో నోటీస్ బోర్డు ప్రదర్శన, వివిధ రకాల ప్రచారం చేపట్టాల్సిన మున్సిపల్ అధికారులు కేవలం ఒక పత్రిక లో ప్రకటన ఇచ్చి నామమాత్రంగా ఐఎన్ఐ పిఆర్‌కు పంపించి ప్రచారం లేకుండా వేలం పాట మమ అనిపించేలా చేపట్టారు. మున్సిపల్ పరిధిలో వ్యాపారస్థులకు ఎటువంటి సమాచారం లేకపోవడం వలన 25 థాయ్ బజార్‌లకు కేవలం మూడు (03) దరఖాస్తు లు మాత్రమే వచ్చాయి. నిబంధనలు ప్రకారం ఒక్కొక్క వ్యాపారస్తుడు 1లక్ష డిడి చెల్లించి, 100 రూపాయలు దరఖాస్తు ఫీజ్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. దరఖాస్తులు ఎక్కువ లేకపోయినా దీంతో చేసేది లేక అధికారులు సాయంత్రం కార్యాలయంలో రెవెన్యూ ఆఫీసర్ సమక్షంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో అధికారులు నిబంధనలు ప్రకారం స్క్రూటినీ చేపట్టగా సరైనా పత్రాలు లేకపోవటం కారణం చేత రెండు దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయి. అందులో చివరికి ఒక్క వ్యక్తి మాత్రమే బరిలో నిలువగా ఒక్కరికి థాయ్ బజార్ టెండర్ ఇవ్వటం కుదరదు అని రూల్స్ ఒప్పుకోవని మరోసారి వేలం పాట వేయాలని అధికారులు నిర్ణయించారు. ఆశావహులు, వ్యాపారస్తుల మధ్య కోలాహలంగా జరగాల్సిన థాయ్ బజార్ వేలం పాట దుండిగల్ మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వలనో లేక కింది స్థాయి సిబ్బంది అతి హుషార్ వలనో గాని వేలం పాట నవ్వుల పాలు అయ్యింది. వేలం పాటలో పాల్గొన్న ముగ్గురు దరఖాస్తు దారులు ఒకరు జవాన్ తరపు వారు అవగా, మరో వ్యక్తి అటెండర్ తమ్ముడు అవగా, మరో వ్యక్తి ట్రేడ్ లైసెన్స్ జారీ చేసే వ్యక్తికి చెందిన మనిషి అవటం విశేషం. మొత్తానికి థాయ్ బజార్ వేలం పాట మరో రోజుకి పెండింగ్ పడటం అధికారుల పనితీరుకు నిదర్శనం.




# యుడిఐడి ద్వారానే 'సదరం' సర్టిఫికెట్లు

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** జిల్లాలోని దివ్యాంగులకు ఇకపై సదరం ధృవీకరణ పత్రాలు పొందేందుకు యునిక్ డిజెబిలిటీ గుర్తింపు కార్డులు (యుడిఐడి)ల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి యం.సాంబశివరావు తెలిపారు. దీనికి సంబంధించి ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సవివరంగా తెలియ చేసారు. మీ సేవా సెంటర్ల ఆపరేటర్లు సదరం ధృవీకరణ పత్రాల కోసం యుడిఐడి వెబ్‌సైట్‌లో దివ్యాంగులకు సంబంధించి వివరాలను నమోదు చేసేందుకు సహకరించాలన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆధ్వర్యంలో యుడిఐడి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖాధికారి, మల్కాజిగిరి ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ , మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికార్లు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, దివ్యాంగులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 99 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలోనే కాకుండా మున్సిపాలిటి, మండల స్థాయి కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో వచ్చే అర్జీలను ప్రాధాన్యతాపరంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గౌతం అధికారులను ఆదేశించారు. తమ స్థాయిలో పరిష్కరించలేని వాటి గురించి ధరఖాస్తుదారులతో పాటు సవివరంగా ఉన్నతాధికారులకు తెలియ పరుస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఒకసారి వచ్చిన ధరఖాస్తులు మరోసారి రాకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఇతర జిల్లా అధికారులతో కల్సి ప్రజావాణిలో వచ్చిన 99 అర్జీలను స్వీకరించారు.. కింది స్థాయిలో పరిష్కారం కాకపోతేనే సుదూర ప్రాంతాల నుండి గంపెడాశతో ప్రజావాణిలో పాల్గొనే జిల్లా ఉన్నతాధికారుల ద్వారా పరిష్కృతమవుతాయని దూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసలకోర్చి వస్తుంటారన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం కనపరచ వద్దని హెచ్చరించారు.




# నీటి సమస్య పరిష్కరించాలని సిపిఐ వినతి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** గాజుల రామారం సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సిపిఐ కోరింది. సిపిఐ రాష్ట్ర నేతలు కె.యేసురత్నం, జిల్లా నాయకులు హరినాథరావు, వెంకటేష్‌లు సోమవారం ఐడిపిఎల్ జలమండలి జనరల్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్లను కల్సి వినతిపత్రాలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూగర్భ జలాలు కాపాడేందుకు ప్రజలను చైతన్య పరచాలని, హెచ్‌ఎంటిలో ఉన్న చెరువును మరమ్మత్తు చేయాలని, నీటి నిలువలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నేలకొరిగిన నేషనల్ హైవే సూచిక బోర్డులు

## పట్టించుకోని సిబ్బంది

**ప్రజాపక్షం / కొడంగల్ :** చిన్నపాటి గాలికి నేషనల్ హైవే సూచిక బోర్డులు కిందపడిపోయా యి. కొడంగల్ పట్టణ శివారులోని ఈసార్ పెట్రోల్ బంక్ సమీపంలో హైద్రాబాద్ బీజాపూర్ నేషనల్ హైవే రోడ్డు పై ఏర్పాటు చేసిన పెద్దపెద్ద సూచిక బోర్డులు వాహనదారుల పాలిట శాపంగా మారాయని చెప్పవచ్చు. సోమవారం వీచిన చిన్నపాటి ఈదురుగాలికి సూచిక బోర్డు ఒక్కసారిగా కిందపడిపోవడంతో రోడ్డుపై వెళ్తున్న ఓ కారు ప్రమాదం నుంచి తప్పించుకోగలిగామని ఊపిరిపీల్చుకున్నారు. పెద్ద సూచిక బోర్డు కావడంతో భారీ వర్షంలో పోలీసులు అక్కడికి చేరుకుని బోర్డును తీసే ప్రయత్నం చేశారు. అయిన దాదాపు 2 గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ప్రయాణికులు నేషనల్ హైవే సిబ్బందిపై గరంగరం అయ్యారు. ఇంత నాసిరకం బోర్డులు పెట్టడం వల్ల వాహనాలపై పడితే ప్రాణాలు పోయో పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న ఎందుకు హైవే సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కొడంగల్ పట్టణ శివారులోని దాల్‌మిల్ సమీపంలో ఉన్న బోర్డుకు లారీ ఢీకొనగా బోర్డు కిందపడిపోగ దాదాపు 4 గంటల పాటు పోలీసులు తీవ్రంగా శ్రమించి



బోర్డును తీసివేయడం జరిగిందని పోలీసులు మరోమారు గుర్తు చేశారు. కాగా టోల్‌ప్లాజా సమీపంలో కూడా నడిరోడ్డుపై సూచిక బోర్డు పడిపోవడం జరిగింది. దీనిపై నేషనల్ హైవే అధికారులపై వాహనదారులు, ప్రయాణికులు, పట్టణ ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాపోతున్నా రు.



# ఎమ్మెల్యే సహకారంతో గ్రామం అభివృద్ధి

## ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఆశన్నగౌడ్

**ప్రజాపక్షం/దోమః** పరిగి నియోజకవర్గంలోని దోమ మండల పరిధిలోని అయినాపూరర్ గ్రామం లో ఎన్ఆర్‌జిఎస్ నిధులతో సీసీరోడ్డు పనులు ప్రారంభించిన ఇందిరమ్మ కమిటీ చైర్మన్ అశన్నగౌడ్, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సహకరంతో గ్రామం అభివృద్ధి కార్యక్రమలు కొనసాగిస్తామని అన్నారు.దశలవారీగా గ్రామంలో ని ప్రతి వార్డులో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ పనులు చేపడుతామని పేర్కొన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామ అభివృద్ది సాధ్యపతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమజ సేవకుడు భాస్కర్ గౌడ్, వెంకటయ్య, రవికుమార్ గౌడ్, రాములు , సాయిలు రాఘవేందర్‌గౌడ్ , జహంగీర్ , నర్సింలు , మైబు, ఖదీర్,అంజిలయ్య,రాములు రాజు తదితరులు పాల్గోన్నారు.



# దేశ ప్రగతికి మహిళలు మూలస్థంభాలు

## ఎమ్మెల్యే బండారి

**ప్రజాపక్షం/కాప్రా:** ప్రతి మహిళకు గౌరవం, సమానత్వం, ప్రోత్సాహం అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని, దేశ ప్రగతికి మహిళలే మూల స్థంభాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ అశోక్‌నగర్‌లోని కమ్యూనిటి హాలులో సోమవారం జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను తమ కుటుంబాలనే కాకుండా సమాజాన్ని, దేశాన్ని ముందుకు నడిపించే శక్తివంతమైన వారన్నారు. స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిమెంట్ దిమ్మె కూలి బాలుడు మృతి

**ప్రజాపక్షం/కుల్కచర్లః**పరిగి నియోజకవర్గంలోని కుల్కచర్ల మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ తాండ అంగన్వాడి కేంద్రంలో ఉపాధి హామీ పథకం కొరకు ఏర్పాటు చేసిన సిమెంటు దిమ్మె కూలి నాలుగు సంవత్సరాల సాయి తేజ అనే బాలుడు మృతి చెందరు. అల్లాపూర్ గ్రామానికి చేందిన ఇస్లావత్ లక్ష్మణ్ కోమల్ అనే దంపతుల నాలుగు సంవత్సరాల కుమారుడు సాయి



తేజ్ రోజు మధిరిగానే అంగన్వాడీ కేంద్రనికి చదువుకోవడానికి వెళ్లే వాడు అంగన్వాడీ కేంద్రంలో అడుకుంటుండగా ఉపాధి హామీ పథరం కొరకు ఏర్పా టు చేసిన సిమ్మెంటు దిమ్మె బాలుడుపై పడింది. గాయాలైన చిన్నరిని తల్లిదండ్రులు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాగా బాలుడు మృతి చెందిన నట్లు వైద్యులు నిర్దారణ చేశారు. తల్లిదండ్రులు ఆసుపత్రి వద్ద భోరున విలపించారు.

# బైక్ ను ఢీ కొట్టిన ఆర్‌టిసి బస్సు

## భార్యభర్తలకు తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/కోట్‌పల్లిః** భార్యభర్తలు బైక్‌పై వస్తుండగా వెనుక నుండి వస్తున్న ఆర్టీసి బస్సు ఢీకొట్టిన సంఘటనలో బైక్‌పై ఉన్న భార్యభర్తలకు తీవ్ర గాయాలైన సంఘటన కోట్‌పల్లి పోలీ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాలిలా ఉన్నాయి.... రాంపూర్ నుండి బైక్ (ఎపి28 డిఎఫ్ 2231) పై వస్తున్న సాలె వెంకటేష్, ఆయన భార్య శ్రీలతలకు వెనుక నుండి (వికారాబాద్ వైపు నుండి) వస్తున్న ఆర్టీసీ బస్సు (ఎపి29 ఎజెడ్ 3277) బైక్‌ను ఢీకొనగా బైక్‌పై వస్తున్న భార్యభర్తలిద్దరు కిందపడి బలమైన గాయాలు తగిలాయి. వీరిని కోట్‌పల్లిలోని మెడిస్టార్ ఆసుప్రతికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. ఇందులో భార్య శ్రీలత తలకు బలమైన గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వికారాబాద్‌లోని ఇషా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై గాయపడ్డ వెంకటేష్ మేనమామ తలారి యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్సై గఫ్ఫూర్ తెలిపారు.

# గట్టు మైసమ్మ ఆలయ భూములు కాపాడాలి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:**ఘట్‌కేసర్‌లోని గట్టు మైసమ్మ ఆలయ భూములను కాపాడేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణా దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావుకు వినతిపత్రం ఇచ్చారు. స్థానిక నేతలు బిజెపికి చెందిన కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మహిళా మోర్చా నేత కొన్నే మాధవి, మమత శర్మ, గార్లపాటి భానుప్రకాష్ రెడ్డి,యువ మోర్చా అనిల్ గౌడ్, పవన్ సింగ్, హర్షవర్ధన్‌లు సోమవారం కమిషనర్‌ను కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దికాలంగా కాకతీయ బిల్డర్స్ ఆలయ భూములను కబ్జా చేసేందుకు యత్నించే క్రమంలో సింగరాయి గుండ్లను తొలగించారని, కబ్జాదారులపై కఠినంగా వ్యవహరించి భూములను కాపాడాలన్నారు.



# అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:**వికారాబాద్ జిల్లాలోని ఎస్సి విద్యార్థు లు ఉన్నత చదువుల కోసం అందిస్తున్న ఆర్థిక సహాయం కోసం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. https://telanganepass. cgg. gov.in ద్వారా రిజిస్టేషన్లు చేసుకోవాలని తెలిపారు. అమెరికా,కెనడా, జర్మని, యుకె, సింగపూర్,జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా,న్యూజిలాండ్, వంటి దేశాలలో ఉన్నత చదువుల కోసం వెళ్ళే వారికి ఇందులో ముఖ్యంగా gre, gmat, tofel ,ielts పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ రూ.20లక్షలు మంజురు చేస్తామని అన్నారు. పూర్తి వివరాల కోసం షెడ్యుల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయలో సంప్రదించగలరని అన్నారు.

# ఘనంగా నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కొడంగల్ :**నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలను కొడంగల్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ కృష్ణంరాజు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నినాదాలతో హోరేత్తిస్తు బాణాసంచాలు కాలుస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతు యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను అందించడం జరిగిం దని తెలిపారు. బిహార్ రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు యూత్ కాంగ్రెస్ అన్ని విధాల కార్యచరణను రూపొందించడం జరిగిందని పేర్కోన్నారు. కార్యక్రమంలో కొడంగల్ మార్కె ట్ కమిటి చైర్మన్ పట్నం అంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ సభ్యులు, తదితరులు పాల్గోన్నారు.

# నేడు దమ్మాయిగూడ తైబజార్ వేలం

**ప్రజాపక్షం/దమ్మాయిగూడః** దమ్మాయిగూడ పురపాలక సంఘంలోని 2025–26 సంవత్సరంకు గాను తైబజార్ వేలం 25 తేదీ ఉదయం 11.30 గంటలకు కమిషనర్ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు.తైబజార్ వేలంలో పాల్గొనే వారు 25వ తేదీ ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు దరఖాస్తు ఫీజు వెయ్యి,దారావత్తు రూపాయలు 1 లక్ష 50 వేలు చెల్లించి 11.30 గంటలకు నిర్వహించే వేలంలో పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## గుంతల రహదారులతో తీవ్ర ఇబ్బందులు

**ప్రజాపక్షం/గండిపేట :** గుడ్ మార్నింగ్ మణికొండ పేరా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ్ల, కంభం గల ధనరాజ్, గుట్ట మీద నరేందర్, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, సుమ నలిని,బొడ్డు శ్రీధర్, రమణమూర్తి లతో కలిసి అంజలీ గార్డెన్, ల్యాంకో హిల్స్ నుంచి ఈ ఐపిఎల్ రెడీమిక్స్ ప్లాంట్ వరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ రోడ్లు గుంతలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రేడియేల్ రోడ్ అసంపూర్తిగా ఉన్న కారణంగా ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కొన్ని చోట్ల స్పీడ్ బ్రేకర్లు వేయడంతో కొంతమేరకు ప్రమాదాలను అరికట్టొచ్చని తెలిపారు. రహదారుల మధ్యలో ఉన్న డ్రైనేజీ లైన్లు దెబ్బతిని ఎప్పుడు కుంచించుకుపోతుందో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. కాలనీలలో కొన్ని ఇండ్లకు ఇప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ లేదన్నారు. నీటి ఎద్దడితో కాలనీలో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. ఇఐపిఎల్ రెడీ మిక్స్ ప్లాంట్‌తో వాయు కాలుశ్యంతో నానా ఇబ్బంది పడుతున్నామని ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తెలియజేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : సిఐ



**ప్రజాపక్షం/షాబాద్ :** మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ కాంతారెడ్డి హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష ఉంటుందన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ శివారులో వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడంతో చాలామంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారన్నారు. ఇంటి నుండి బయలుదేరినప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని కోరారు. మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని, జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు రాములు తదితరులు ఉన్నారు.

## స్వయం ఉపాధి అలవర్చుకోవాలి

కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడి



**ప్రజాపక్షం/ఎల్బీ నగర్ :** స్వయం ఉపాధి అవకాశాలు అలవర్చుకోవాలని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. సోమవారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని ఎన్జీవోస్ కాలనీ లేబర్ అడ్డా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రేర్ ఫుట్ వేర్ దుకాణాన్ని కార్పొరేటర్ లచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వాహకులు మండపాల కిషోర్, సంధ్య, తేజ, పవన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రామ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



**పజాపక్షం/సరూర్‌నగర్ :** రాబోవు రోజుల్లో శుభోదయ కాలనీవాసులకు డ్రైన్స్ పనుల్లో శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం చంపాపేట డివిజన్ శుభోదయనగర్ కాలనీలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైన్స్ పనుల్లో వారం నుండి పది రోజుల పాటు కొంత మేర ఇబ్బందులు కలుగుతాయని, కాలనీ వాసులు పనులు పూర్తయే వరకు అధికారులకు సహకరించాలని కోరారు. డ్రైన్స్ పనులు పూర్తవ్వగానే రోడ్లు నిర్మాణాలు చేపడతామని వెల్లడించారు. రాబోవు రోజుల్లో శుభోదయ కాలనీవాసులకు డ్రైన్స్ పనుల్లో శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు రమ్యభారతి, షబ్బీర్, శ్రీహరి, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 29న కవి సమ్మేళనం

గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి



**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** విశ్వవాసు నామ ఉగాది పండుగ పురస్కరించుకొని గ్రేడ్1శాఖ గ్రంథాలయంలో కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించున్నట్లు షాద్‌నగర్ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కొప్పుల మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం గ్రంథాలయ భవనంలో జరిగిన సమావేశంలో మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కవి సమ్మేళనంతోపాటు ఉగాది పురస్కారాలు, సత్కారాలు, నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. సమావేశంలో వైస్ చైర్మన్ నక్కా బాల్‌రాజ్ యాదవ్, సి.వీరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి క్యూసెట్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ జూపల్లి చంద్రశేఖర్, సింగపాగ అనిల్‌కుమార్, కత్తి చంద్రశేఖర్ అప్ప, అల్వాల దర్శన్ గౌడ్, నీళ్ల రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నియంత్రణపై అవగాహన

డాక్టర్ జె.శ్రీనివాసులు



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** క్షయవ్యాధి నియంత్రించేందుకు అవగాహన పెంచుకోవాలని షాద్‌నగర్ హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ జె.శ్రీనివాసులు సూచించారు. సోమవారం పట్టణంలోని కమ్యూనిటీ ఆసుపత్రిలో ప్రపంచ క్షయ వ్యాధి నియంత్రం దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ క్షయ వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం ఉచితంగా మందులు ఇవ్వడంతోపాటు పౌష్టిక ఆహారం తీసుకునేందుకు ప్రతి నెల వారి బ్యాంక్ ఖాతాలో వెయ్యి రూపాయాలు జమ చేయడం జరుగుతుందని వివరించారు. తగిన మందులు తీసుకోవడంతోపాటు పౌష్టిక ఆహారం తీసుకుంటే క్షయవ్యాధి నిర్మూలించవచ్చున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, హెడ్‌నర్స్ భారతమ్మ, పిపి యూనిట్ స్టాఫ్ నర్స్ వినీత, హెల్త్ సూపర్‌వైజర్ సువర్ణ, ఏఎన్ఎం స్వప్న, గౌస్ పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లీం సోదరుల కోసం ఏర్పాటుచేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరస్యానికి ప్రతీక అని రాష్ట్ర మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కెపురం డివిజన్‌లో సీనియర్ మైనార్టీ నాయకులు మహ్మద్ జహంగీర్, మహ్మద్ షాహిద్, మహ్మద్ జహిద్, మహ్మద్ ఆసిఫ్ లు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ పలువురు నాయకులతో కలిసి బేర బాలకిషన్ పాల్గొన్నారు. మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ నరసింహ రెడ్డి, మహ్మద్ ఇస్మాయిల్, జహీర్, అల్లావుద్దీన్ పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌టిసి కళ్యాణమండపం, కళాభవన్ అద్దె పేరుతో

## సుచిరిండియా రూ.6.56 కోట్లు కుచ్చుటోపీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆర్‌టిసి కళ్యాణమండపం, కళాభవన్ కాంప్లెక్స్‌ను లీజుకు తీసుకుని రూ.6.65 కోట్లు మోసగించారని ఆర్‌టిసి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ అంచూరి శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిసిఎస్ పోలీసులు సుచిరిండియా హోటల్స్ రిసారట్స్ ప్రయివేట్ లిమిటెడ్‌తో పాటు ఆ సంస్థ సిఇఒ యాదుగిరి కిరణ్‌కుమార్‌పై చీటింగ్ కేసు నమోదు చేశారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని ఆర్‌టిసికి చెందిన కళ్యాణమండపం కళాభవన్ కాంప్లెక్స్‌ను నిర్వహించడానికి ఐదు సంవత్సరాల (24.10.2016 నుండి 23.10.2021 )వరకు సుచిరిండియా హోటల్స్ & రిసారట్స్ (పి) లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యదుగిరి కిరణ్ కుమార్ , ఆర్‌టిసి అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఒప్పందంలో పేర్కొన్న మాదిరిగా సుచిరిండియా వారు నెలవారీ లైసెన్స్ ఫీజు చెల్లింపులు జరపలేదని, ఇలా ఐదేళ్లలో తమకు కట్టాల్సిన డబ్బులు రూ.6.65 కోట్లు ఉందన్నారు. 2020 కోవిడ్, లక్‌డౌన్ ఉండడంతో తమ సంస్థ సుచిరిండియాకు రూ.1.72 కోట్ల మినహాయింపు కూడా ఇచ్చిందని ఫిర్యాదులో తెలిపారు. ఆ తరువాత కళ్యాణమండపంలో వ్యాపార కార్యకలాపాలు తిరిగి ప్రారంభమై విజయవంతంగా నడుస్తున్నప్పటికీ చెల్లింపులను నిలిపివేయడం కొనసాగించిందని ఆరోపించారు. దీంతో ఆర్‌టిసికి ఇప్పటి వరకు సుచిరిండియా రూ.6.65 కోట్లు బాకీ ఉందని, ఉద్దేశ్యపూర్వకంగానే, మోసపూరితంగా సుచిరిండియా డబ్బులు కట్టలేదని ఆర్‌టిసి అధికారులు ఆరోపించారు. దీంతో సిసిఎస్ పోలీసులు సుచిరిండియాతో పాటు ఆ సంస్థ సిఇఒ యదుగిరి కిరణ్‌కుమార్‌పై కేసు నమోదు చేశారు. ఇదిలావుండగా తాము అన్ని రకాల ఫీజులు సక్రమంగానే చెల్లించామని, ఇందులో తమ తప్పేమి లేదని సుచిరిండియా ప్రతినిధులు తెలిపారు.

## గంజాయి డాన్ అరెస్టు..

రెండు కేసుల్లో రూ.60 లక్షల గంజాయి, కారు స్వాధీనం

ముగ్గురు బిటెక్ విద్యార్థుల అరెస్టు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఒరిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలించి విక్రయిస్తున్న రెండు ముఠాలను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు అదుపులోకి తీసున్నారు. వీరి నుంచి రూ.60 లక్షల విలువైన 119 కిలోల గంజాయితో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. ఒక కేసులో ముగ్గురు బిటెక్ విద్యార్థులను అరెస్టు చేయగా మరో కేసులో గంజాయి డాన్‌ను అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆభ్కారి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎక్సైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి, రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దాశరథ్, అడిషనల్ ఎస్‌పి భాస్కర్, డిఎస్‌పి తుల శ్రీనివాసరావు, సిఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. గంజాయి డాన్ దుగ్యంపూడి శివారెడ్డి ఒరిస్సా నుంచి పలు రాష్ట్రాలకు గంజాయి సరపరా చేస్తూంటాడు. ఈ క్రమంలోనే ఆదివారం తన కారులో 115 కిలోల గంజాయి తన స్నేహితులతో కలిసి తరలించాడు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు చాకచక్యంతో పట్టుకున్నారు. మరో కేసులో.. కెపిహెచ్‌బికాలనీకి చెందిన బిటెక్ విద్యార్థులు రాహుల్ , అజయ్‌కుమార్, అభిలాస్‌లు చదువుకుంటునే గంజాయిని విక్రయిస్తారు. వీరుంటున్న అద్దె గదిపై సోమవారం దాడి చేయగా గంజాయి అమ్మకాలు వెలుగు చూశాయి. దీంతో ఈ ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## రాజ్యాధికారానికి ఐక్య ఉద్యమాలు

రౌండ్‌టేబుల్ సమావేశంలో బిసి నేతలు



**ప్రజాపక్షం/ఖైరతాబాద్:** రాజ్యాధికారమే లక్ష్యంగా ఐక్య కూటమిగా ఏర్పడి ఉద్యమించాలని పలువురు బిసి నేతలు సూచించారు. సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి రాజ్యాధికార సమితి చైర్మన్ దాసు సురేశ్ అధ్యక్షతన అఖిలపక్ష బిసి నేతల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి, ఎంపి ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బిసి ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహరాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ బిసిల మధ్య వైషమ్యాలు, సమస్యలు ఎదుటివాళ్లు అస్త్రాలుగా మలుచుకొంటున్నారన్నారు. బిసిలు భేషజాలు వదిలి ఒక శక్తిగా రూపాంతరం చెంది, రాజ్యాధికార సాధనకు ఉద్యమించాలని సూచించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ఉద్యమం బలంగా మారిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు సిఎం పదవి ఇచ్చేందుకు ముందుకొస్తున్నాయని తెలిపారు. చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు సాధనే ధ్యేయంగా ముందుకెళ్తామన్నారు. చిరంజీవులు మాట్లాడుతూ బిసి ఉద్యమానికి అస్తిత్వబలం, సైద్ధాంతిక పునాది అవసరమన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల సాధనే బిసిల అంతిమ లక్ష్యమన్నారు. సమావేశంలో మాజీఎంపి రాపోలు ఆనందభాస్కర్, ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిసి సంఘం నేతలు విఠల్, గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నీటి దోపిడీని అరికట్టండి

న్యాయవాది అశోక్ విజ్ఞప్తి



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** 20 ఏండ్లుగా శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నిరాటంకంగా నీటి దోపిడీ జరుగుతుందని, ఇది హైడల్ పవర్ ప్లాంట్ ద్వారా కొనసాగుతున్నదని సామాజికవేత్త, న్యాయవాది కోటగిరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ఇప్పటికైనా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించి నీటి చౌర్యాన్ని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్ వద్ద జరుగుతున్న సుమారు 200 టిఎంసిల నీటి చౌర్యం జరగకుండా చెక్ బందీ, వాటర్ బందీ ఏర్పాటు చేయాలని కోరారు. అక్కడ హైడెల్ పవర్ ప్లాంట్ వంటివి తొలగించి వెండి మిల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేయాలని కోరా రు. అలాగే ప్రజాధనం టోల్‌గేట్స్ ద్వారా ప్రజాధనం విపరీతమైన దోపిడీ, సాంకేతిక పరిజ్ఞానం లేని రోడ్ల నిర్మాణంతో ప్రమాదాలు వాటిల్లుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లూటీ అవుతున్న ప్రజాధనాన్ని కాపాడు తూ, ప్రజలకు ప్రాణాలకు కూడా భద్రత ఇవ్వాలని కోరారు. సమావేశంలో కె.సైదారావు, ఎండి రఫీ, కె.సాయికుమార్, డి.సాయి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి



**ప్రజాపక్షం/షాబాద్ :** బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి పరిధిలోని గాజులగూడెం గ్రామంలో సిపిఐ జెండా అవిష్కరించారు. అనంతరం గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గాజుల గూడెం గ్రామ కమిటీ కార్యదర్శిగా మల్లారెడ్డిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా సర్వే నెం. 75లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవాలని ప్రభుత్వానికి నివేధిక ఇచ్చిన ఇప్పటి వరకు స్పందించడం లేదని చెప్పారు. అర్హులకు ఇండ్లు, ఇంటిస్థలాలు ఇవ్వాలని డిమాంవ చేశారు. కార్యక్రమంలో రాష్ట కౌన్సిల్ సభ్యుడు రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభులింగం, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సత్యం, నాయకులు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 72 ఫిర్యాదులు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డిప్రతినిధి :** ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖ ఇతర శాఖలకు సంబంధించి మొత్తం 72 దరఖాస్తులు అందాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

### విద్యార్థులను క్షేమంగా చేర్చాలి

అనంతరం కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ముగిసిన అనంతరం హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఉండే పిల్లలను జాగ్రత్తగా వారి ఇండ్లకు పంపించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని, గ్రామాలలో, మున్సిపాలిటీలలో తాగునీటి కొరత ఏర్పడకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణంలో భాగస్వామ్యం అభినందనీయం



**ప్రజాపక్షం/నందిగామ:** అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ముదిరాజ్ తెలిపారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలో అయ్యప్ప దేవాలయ పున:నిర్మాణం పనులు చేపట్టారు. చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మెన్ మామిళ్ల విట్టల్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ మామిళ్ల పాండయ్య ముదిరాజ్‌లు రూ.2.22లక్షల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అంధించేందుకు ఎల్లప్పుడు ముందుంటామన్నారు. అనంతరం దాతలను సత్కరించారు. కార్యక్రమంలో ఈట గణేష్, వి.నారాయణరెడ్డి, గొర్లపల్లి అశోక్, పట్వారి శ్రావణ్‌కుమార్, జెట్ట కుమార్, బండి నీలమ్మ రాజు, చెక్కల ఎల్లయ్య, హరిజీవన్, సుదన్శన్ గౌడ్, ఎదిరే శ్రీకాంత్‌గౌడ్, తుమ్మన నర్సింలు, మెక్కొండ కుమార్ గౌడ్, లింగం గౌడ్, రాజేందర్ గౌడ్. కొమ్ము వెంకటయ్య, రామస్వామి పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జగన్



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా గడ్డిఅన్నారం డివిజన్‌కు చెందిన గండి జగన్‌యాదవ్ నియామకమయ్యారు. ఈ మేరకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య జారీ చేసిన నియామకపత్రాన్ని సోమవారం జగన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ బిసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు



సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి

**ప్రజాపక్షం/ఎల్బీ నగర్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టో ఇచ్చిన హామీమేరకు అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రాచారి మాట్లాడుతూ మండలంలో అర్హులైన నిరుపేదలకు, గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే గృహాలు కేటాయించాలన్నారు. తాజా ఇంటి సర్వే ఆధారంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలు అమలు చేసి, మహిళలకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, రేషన్ కార్డులు అర్హులైన ప్రతిఒక్కరికీ అందించాలని కోరారు. హయత్‌నగర్ మండల కేంద్రంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.6లక్షల సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి బాతరాజు నర్సింహ్మా, మండల సహాయ కార్యదర్శు లు మర్రి శోభన్, బొంగు అరుణ్ కుమార్‌గౌడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీవర్ధన్‌రెడ్డి, ఎఐటియుసి కార్యదర్శి రమావత్ సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 'డబుల్' ఇండ్ల కోసం దీక్షలు

సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** ఇళ్ళు లేని పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం దీక్షలు చేపడతామని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యలయం ముందు సోమవారం మహాధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కార్యదర్శి రామకృష్ణ హాజరై పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన పేదల కు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి, చందు యాదవ్, సుధాకర్, తుపాకుల రాములు, ఎఐటియుసి అధ్యక్షులు శ్రీనివాస్, లక్ష్మమ్మ, కొండలయ్య, చంద్రమ్మ, వెంకటేష్, రఘు, ఎఐఎస్ఎఫ్ అధ్యక్షులు నితీష్, ధర్మతేజ పాల్గొన్నారు.





# యువతరంగం

## ఫోకస్

## ఆన్‌లైన్ కోర్సుల ద్వారా ఆదాయం..



స్వయంగా ఉపాధి పొందాలనుకుంటున్న విద్యావంతులైన యువతీయువకులకు ఆదాయాన్ని సమకూర్చిపెట్టే ఉత్తమ మార్గం ఆన్‌లైన్ కోర్సుల బోధన. ఇది నిష్క్రియ ఆదాయాన్ని సంపాదించడానికి తక్కువ పెట్టుబడితో కూడిన ఆన్‌లైన్ వ్యాపార ఆలోచన. మీ ఆన్‌లైన్ కోర్సు మీరు మీ స్వంత వ్యక్తిగత వెబ్‌సైట్‌లో హోస్ట్ చేసే వీడియో వాక్‌త్రూ మాదిరి సులభంగా ఉంటుంది. అక్కడ నుండి మీరు ముందుగా రికార్డ్ చేసిన వీడియో, లైవ్ క్లాస్ ఇంటరాక్షన్ల కలయికతో బహుళస్థాయి కోర్సులను సృష్టించడం ద్వారా మరింత లోతుగా వెళ్లవచ్చు. దీనికి ముందస్తు ప్రయత్నం లేదా శిక్షణ అవసరమైనప్పటికీ, ప్రజలు మీ కోర్సుల్లో నమోదు చేసుకోవడం కొనసాగిస్తున్నందున జనాదరణ పొందిన, అధికవిలువ వీడియో ట్యుటోరియల్ సిరీస్ నిష్క్రియ ఆదాయాన్ని పొందవచ్చు. మీ మొదటి ఆన్‌లైన్ కోర్సును సృష్టించడం ప్రారంభించడానికి , మొదటి నుండి ఎలా చేయాలో ఎవరికైనా నేర్పడానికి మీకు బాగా తెలిసిన అంశాన్ని గురించి ఆలోచించుకోవాలి. ఇది సంగీతం లేదా సోషల్ మీడియా మార్కెటింగ్ కావచ్చు. వెబ్ డెవలప్‌మెంట్ లేదా ఆన్‌లైన్ కోర్స్‌లు కావచ్చు. మీరు మీ ట్యుటోరియల్ ద్వారా మీ విద్యార్థులను నడిపిస్తున్నప్పుడు మీ స్క్రీన్, వాయిస్‌ను రికార్డ్ చేయడానికి స్క్రీన్‌ఫ్లో (ScreenFlow) వంటి స్క్రీన్‌కాస్టింగ్ యాప్‌ను ఉపయోగించుకోవచ్చు. ఇవి అంతర్నిర్మిత వీడియో ఎడిటింగ్ సూట్తో వస్తాయి కాబట్టి మీరు మీ వీడియోలను ఒకే ప్లాట్ఫామ్‌లో షూట్ చేయవచ్చు లేదా ఎడిట్ చేయవచ్చు. ప్రత్యక్షంగా కోర్సులు నేర్పిస్తే, చాలా తక్కువ మందికి మాత్రమే వెళ్లగలుగుతారు. అంతేగాక, దానికి ఒక నిర్దిష్టమైన ప్రదేశం, సమయం అత్యవసరం. కానీ, ఆన్‌లైన్‌లో కోర్సులు నేర్పించడానికి ఇలాంటి సమస్యలు ఉండవు. పైగా, చాలా మందికి సులభంగా చేరుతాయి. మీకు ఉన్న విషయ పరిజ్ఞానాన్ని పదిమందికి పంచిన ఆత్మసంతృప్తి కూడా లభిస్తుంది. మీకు బాగా తెలిసిన అంశాన్ని తీసుకొని, దానితోనే ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించడం ఉత్తమం. మీరు ఎంచుకున్న కోర్సులను ప్రచారం చేసుకోవడానికి వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ఉన్నాయి. అనుమానాలను, ఆందోళలను పక్కకుపెట్టి, వెంటనే రంగంలోకి దిగడం మంచిది.

## ధైర్యంగా ముందడుగు

యూట్యూబర్లు... ఇన్ఫ్లూయెన్సర్లు డబ్బు కోసం ఎన్నో అడ్డదారులు తొక్కుతున్నారని తాజా బెట్టింగ్ యాప్ భాగోతం రుజువు చేస్తున్నది. అయితే, చాలా మంది యూటూబర్లు సమాజ హితం కోసం.. స్వేచ్ఛ కోసం.. సమానత్వం కోసం.. హక్కుల కోసం కృషి చేస్తున్నారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని పోరాటం కొనసాగిస్తున్నారు. అలాంటి స్థిరమైన వ్యక్తిత్వంగలవారిలో జాజ్ జెన్నింగ్స్ పేరును ప్రస్తావించుకోవాలి. 2000 సంవత్సరం, అక్టోబర్ 6వ తేదీన ఫ్లోరిడా (అమెరికా)లో జన్మించిన జెన్నింగ్స్ ఎవరూ సాహసించని లేదా ప్రస్తావించడానికి ఇష్టపడని స్వలింగ సంపర్కుల సమస్యలను యూట్యూబ్‌లో ప్రస్తావిస్తూ, హక్కువ సాధనకు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నది. ఆమెకు ఏడేళ్ల వయసు ఉన్నప్పుడే ట్రాన్స్‌జెండర్‌గా గుర్తించారు. ఈ విధంగా, అధికారిక గుర్తింపు పొందిన అత్యంత పిన్నవయస్కురాలిగా జెన్నింగ్స్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించింది. ఏడేళ్ల వయసులోనే ఆమె బార్బరా వాల్టర్స్ ఇంటర్వ్యూ కార్యక్రమంలో పాల్గొంది. తద్వారా దేశ వ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షించింది. గే, లెస్బియన్, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్ (ఎల్‌జిబిటి) హక్కుల కార్యకర్తగా ఎదిగింది. ట్రాన్స్ కిడ్స్ పర్పుల్ రెయిన్‌బో ఫౌండేషన్‌కు గౌరవ సహవ్యవస్థాపకురాలిగా వ్యవహరించింది. 2013లో, ఆమె పర్పుల్ రెయిన్‌బో టెయిల్స్ అనే కంపెనీని స్థాపించింది. దీనిలో ఆమె ట్రాన్స్‌జెండర్ పిల్లల కోసం డబ్బును సేకరించడానికి రబ్బరు మెర్మయిడ్ (సముద్రకన్య) టెయిల్స్‌ను తయారు చేస్తుంది. జెన్నింగ్స్ తన జీవితం గురించి 'ఐ యామ్ జాజ్' పేరుతో యూట్యూబ్ వీడియోల శ్రేణిని హోస్ట్ చేస్తుంది. ఆమె టిఎల్‌సి రియాలిటీ టీవీ సిరీస్, 'ఐ యామ్ జాజ్‌'లో నటించింది. ఈ కార్యక్రమంలో జెన్నింగ్స్ తన రోజువారీ జీవితంలో, ట్రాన్స్‌జెండర్‌గా తాను ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, విశేష ఆదరణ పొందింది. జెన్నింగ్స్ అబ్బాయిగా జన్మించినప్పటికీ, నాలుగేళ్ల వయసు నుంచి 'లింగ భేదం' (సెక్స్ డిస్ఫోరియా) ఉన్నట్టు నిర్ధారణ అయింది. అనంతరం వైద్యులు శస్త్రచికిత్స జరిపి, జెన్నింగ్స్‌ను అమ్మాయిగా మార్చారు. జెన్నింగ్స్ చిన్నతనంలో, ట్రాన్స్‌జెండర్ పిల్లల కోసం మొట్టమొదటి శిబిరం 'క్యాంప్ అరనుటిక్‌'లో చేరింది. ఆమె 2019లో బ్రోవార్డ్ వర్చువల్ స్కూల్ నుండి పట్టభద్రురాలైంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చేరడానికి అనుమతి సంపాదించింది. ఆరు సంవత్సరాల వయస్సులో, జెన్నింగ్స్, ఆమె కుటుంబం లింగమార్పిడి చేసేవారిగా ఎదగడం వల్ల కలిగే సవాళ్ల గురించి మాట్లాడటానికి టెలివిజన్‌లో కనిపించడం ప్రారంభించారు. ఆమె కథను జాతీయ టెలివిజన్ షోలు కవర్ చేశాయి. జెన్నింగ్స్ 2014 పిల్లల పుస్తకం 'ఐ యామ్ జాజ్‌'ని స్టోన్‌వాల్ నేషనల్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జెస్సికా హెర్తెల్‌తో కలిసి రాసింది. ఈ పుస్తకం ఆమె లింగమార్పిడి బిడ్డ జీవితాన్ని వివరిస్తుంది. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో ఈ పుస్తకాన్ని నిషేధించారు. అయినప్పటికీ జెన్నింగ్స్ తన ప్రచారాన్ని రచనలను కొనసాగిస్తున్నది. 2014లో ఆమె టైమ్ ద్వారా 'అత్యంత ప్రభావవంతమైన 25 మంది టీనేజర్స్‌'లో ఒకరిగా ఎంపికైంది. ఏడేళ్ల వయసులోనే ప్రారంభించిన హక్కుల పోరాటాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నది. యవతకు స్ఫూర్తినిస్తున్నది.



### యూత్ ఐకాన్స్

ఎంతో మంది యువతీయువకులు దేశ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింప చేశారు. చిన్న వయసులోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. యువతకు మార్గదర్శకులుగా నిలిచారు. అలాంటి అద్వితీయ ప్రతిభావంతుల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం..

## సివిల్స్‌లో ఇంటర్వ్యూ కీలకం



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) నిర్వహించే సివిల్ సర్వీసెస్‌లో ప్రిలిమినరీ, మెయిన్స్‌ను అధిగమించడం ఎంత ముఖ్యమో, చివరి మజిలీ ఇంటర్వ్యూ నుంచి సమర్థవంతంగా పూర్తిచేయడం కూడా అంతే ముఖ్యం. యుపిఎస్‌సి పర్సనాలిటీ టెస్ట్ లేదా యుపిఎస్‌సి ఇంటర్వ్యూ అనేది ప్రిలిమ్స్, మెయిన్స్ మాదిరి కాకుండా, అభ్యర్థి స్వాభావిక వ్యక్తిత్వ లక్షణాలను పరిశీలించడానికి ఉద్దేశించింది. దాదాపు 20 నుంచి 30 నిమిషాలు జరిగే 'ఇంటర్వ్యూ 2025' ఇంటర్వ్యూ 275 మార్కులకు ఉంటుంది. వ్యవధి స్వల్పమేగానీ, అభ్యర్థుల జీవితాన్ని మార్చే శక్తి దానికి ఉంటుంది. సివిల్ సర్వీసెస్‌లో చేరాలను ఆకాంక్షను సాకారం చేస్తుంది లేదా నిరాశను మిగిలిస్తుంది. యుపిఎస్‌సి మెయిన్స్, పర్సనాలిటీ టెస్టు నుంచి వచ్చే సంచిత మార్కులతో తుది మెరిట్ జాబితా సిద్ధమవుతుంది. ఇంటర్వ్యూ విభాగంలో ప్రశంసనీయమైన ప్రదర్శన అభ్యర్థులకు గణనీయమైన ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. వారి ర్యాంకింగ్‌ను పెంచుతుంది. ఉన్నతమైన స్థానాన్ని పొందే అవకాశాలను మెరుగుపరుస్తుంది. పారిపాలనా సామర్థ్యాల పట్ల అభ్యర్థుల యోగ్యతను అంచనా వేయడమే యుపిఎస్‌సి ఇంటర్వ్యూ విధాన ప్రాథమిక లక్ష్యం. ఇంటర్వ్యూను పర్యవేక్షించే ఇంటర్వ్యూయర్ల ప్యానెల్ కేవలం జ్ఞానాన్ని పరీక్షించడం కంటే అభ్యర్థి యొక్క వ్యక్తిత్వం, సివిల్ సర్వీస్‌కు అనుకూలతను అంచనా వేయడం వంటి అంశాలపై దృష్టి పెడుతుంది. విచారణలు, ప్యానెల్ సభ్యులు అడిగే ప్రశ్నలు సాధారణంగా సైద్ధాంతిక దృశ్యాల ద్వారా, అభ్యర్థుల విభిన్న వ్యక్తిత్వ లక్షణాలను, గేజ్ ప్రతిస్పందనలను, శీఘ్ర ఆలోచనను, అశాబ్దిక సంకేతాలను వెలికితీసేవిగా ఉంటాయి. అభ్యర్థులను కించపరచడం లేదా ఫెయిల్ చేసి ఇంటిదారి పట్టించడం ఐఎఎస్ ఇంటర్వ్యూలో బోర్డు సభ్యుల అభిమతం కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. సానుకూల మనస్తత్వంతో ఇంటర్వ్యూకు హాజరుకావాలి. ముందుగా చెప్పుకున్నట్టు ఇంటర్వ్యూకు గరిష్ఠ మార్కులు 275. ఇది మెయిన్స్ కంటే తక్కువగా అనిపించినప్పటికీ, ఇక్కడ అధిక స్కోరు సాధించడం వలన ఒకరు కోరుకున్న సర్వీస్ లేదా కేడర్‌ను పొందవచ్చు. ఇంటర్వ్యూకు హాజరయ్యే సమయంలో అభ్యర్థులు పాటించే డ్రెస్ కోడ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఇంటర్వ్యూ కేవలం అభ్యర్థుల చదువు లేదా తద్వారా వచ్చి విజ్ఞానంపైన మాత్రమే కాదు... వ్యక్తిత్వం, ప్రవర్తనను పరిశీలించడానికి ఉద్దేశించింది. వృత్తిపట్ల నిబద్ధత, నిరాడంబరత, ప్రశాంతమైన మానసిక స్థితి వంటి పలు అంశాలు ఇంటర్వ్యూ ప్యానెల్‌పై అభ్యర్థుల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శించడానికి ఉపయోగపడతాయి. అన్నిటికంటే ముందుగా కనిపించేది అభ్యర్థులు ధరించిన దుస్తులు. అందుకే డ్రెస్ కోడ్ కూడా ఇంటర్వ్యూలో అభ్యర్థుల జయాపజయాలను నిర్ణయించడానికి ఒక సాధనంగా మారుతుంది. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు సరళమైన దుస్తులను ధరిస్తే మంచింది. చక్కగా కనిపించేలా చూసుకోవాలి. చాలా బిగుతుగా లేదా చాలా వదులుగా ఉండే దుస్తులను నివారించాలి. మంచి లుక్ వచ్చేప్పలే సరైన ప్రమాణాలను ఎంచుకోవాలి. పురుషులు, ఫార్మల్ షర్టులు, ప్యాంటు, టైతో ప్రొఫెషనల్‌గా కనిపిస్తారు. అదే విధంగా మహిళలకు, అధికారిక భారతీయ దుస్తులు లేదా సాధారణ సూట్ లేదా చీర ప్రాధాన్యత సంతరించుకుంటుంది. కాటన్ వంటి తేలికపాటి, హుందాగా ఉండే రంగులు అనువైనవి. యుపిఎస్‌సి ఇంటర్వ్యూకు వెళ్లేందుకు ధరించే పాదరక్షల పట్ల కూడా అభ్యర్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పురుషులు పాలిష్ చేసిన ఫార్మల్ షూటలను మాత్రమే ధరించడం మంచిది. మహిళలు హై హీల్స్ వాడకూడదు. సౌకర్యవంతమైన ఫ్లాట్ లేదా తక్కువ హీల్స్ ఉన్న చెప్పులు ధరించడం ఉత్తమం. ఇంటర్వ్యూలో మెరుగ్గా కనిపించడానికి జుట్టును చక్కగా దువ్వుకోవాలి. మహిళలు మెరిసే ఆభరణాలను నివారించాలి. గాఢమైన పెర్ఫ్యూమ్స్ లేదా డియోడరెంట్స్‌ను వాడకండి. ఇంటర్వ్యూ ప్యానెల్ సభ్యులతో ఆకర్షణీయమైన సంభాషణ జరిగేలా చూసుకోవాలి. ప్రతి ప్యానెల్ 56 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తుంది. ప్రశాంతత, వినయం, ఆత్మవిశ్వాసం వంటి లక్షణాలు అభ్యర్థుల పట్ల ప్యానెల్ సభ్యులకు సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయి.

### గమనించాల్సిన కొన్ని ముఖ్యవిషయాలు..



- ☞ ఇంటర్వ్యూకు ముందు ప్రశాంతంగా ఉండండి. విశ్రాంతికి ప్రాధాన్యత ఇవ్వండి.
- ☞ అతిగా మేకప్ వేసుకోవడం లేదా మెరుపులు, చెమ్కీలతో కూడిన దుస్తులు ధరించడం కూడదు.
- ☞ ఇంటర్వ్యూ సమయంలో నటించకుండా, నిజాయింగా ఉండండి.
- ☞ సవాలుతో కూడిన ప్రశ్నలు ఎదురైతే, తెలియదని మర్యాదగా స్పందించండి. అది మీ నిజాయితీకి చిహ్నం.
- ☞ తప్పు సమాధానం చెప్పడం అజ్ఞానాన్ని ప్రదర్శించుకోవడమే అవుతుంది.
- ☞ మీ ఆలోచనలను అంచనా వేయడానికి లేదా వ్యక్తీకరించడానికి తగిన సమయాన్ని కేటాయించాలి.
- ☞ ఆలోచనాత్మక ప్రతిస్పందనలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- ☞ ప్రశ్నలపై ప్రతిస్పందించేటప్పుడు, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించండి అబద్ధాలకు దూరంగా ఉండండి. ఒక అబద్ధం వల్ల మిగతా అంశాలన్నీ వక్రమార్గం పట్టే ప్రమాదం ఉంది.
- ☞ ప్రశాంతతను కాపాడుకోవడం అత్యవరం. ఎందుకంటే బోర్డు సభ్యులు ఒత్తిడిని నిర్వహించే మీ సామర్థ్యాన్ని అంచనా వేస్తారు.
- ☞ ప్రతిస్పందన కంటే ప్రశ్నలను పరిష్కరించేందుకు మీరు అనుసరించే పద్ధతికి ఇంటర్వ్యూ ప్యానెల్ ప్రాధాన్యత ఇస్తుంది.
- ☞ స్థిరమైన చిరునవ్వుతో ఉండటం ఆత్మవిశ్వాసం, సానుకూల ప్రవర్తనను ప్రదర్శిస్తుంది.
- ☞ ఇంటర్వ్యూలో వేసే అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం తప్పనిసరి కాదు.
- ☞ ఇది క్విజ్ కాదు. కాబట్టి ఇంటర్వ్యూలో సమాధానాల పరిమాణం కంటే నాణ్యత ముఖ్యం.
- ☞ బుకాయించడం ఇంటర్వ్యూల్లో పనికిరాదు. నిజమైన సమాధానాలు అవసరం, మోసపూరిత వ్యూహాలు కాదు.
- ☞ సైద్ధాంతిక ఖచ్చితత్వంపై మాత్రమే కాకుండా, మీ విధానాలపై దృష్టి పెట్టండి.
- ☞ గౌరవప్రదమైన మర్యాదను పాటించాలి. ఏదైనా అంశంపై చర్చ జరపచ్చు. కానీ, వితండవాదం పనికిరాదు.
- ☞ ఎప్పుడైనా, ఏ విషయంలోనైనా పరిపూర్ణత అనేది ఒక బ్రహ్మపదార్థం. ఎవరూ ఎన్నటికీ సాధించలేరు. కాబట్టి, అన్నీ తెలిసి ఉండాలనే ఆలోచనను, తద్వారా వచ్చే ఒత్తిడిని మానుకొని, సాధ్యమైనంత వరకూ సమగ్రతను ప్రదర్శించే ప్రయత్నం చేయండి. తెలిసిన విషయాలను స్పష్టంగా చెప్పడం, మీ అభిప్రాయాలను విశదీకరించడం అవసరం. భేషజాలకు తావులేకుండా చూసుకోండి.

## 'వడగండ్ల' నష్టపరిహారం అందించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల నరసింహ్మా



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : వడగండ్ల వర్షానికి చేతికొచ్చిన మామిడి, వరి మొక్కజొన్న పంటలు మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 2000 ఎకరాలకు పైగా నేలమట్టంమైనాయని, బాధిత రైతులకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం ప్రభుత్వం తక్షణమే అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాల్ నరసింహ్మా డిమాండు చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సమావేశం పి.సురేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి బాల్‌నరసింహ్మా హాజరై మాట్లాడుతూ అకాల వర్షం రైతులకు వడగండ్లు మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు, బాధిత రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ విద్య ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు కేటాయించిన నిధులు పాత బిల్లులకే సరిపోని విధంగా ఉన్నాయని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు పెంచి సత్వరమే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ 100 ఏళ్ల ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా జిల్లా, మండల, గ్రామస్థాయిలలో జెండా ఆవిష్కరణలు, ర్యాలీలు, సభలు సమావేశాలు జరపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, పరమేష్ గౌడ్, అల్వాల్ రెడ్డి, సురేష్, డి.రాము, శంకర్ నాయక్, బాగీ కృష్ణ యాదవ్, సత్య నారాయణ రెడ్డి, చాంద్ పాషా, కొ ండికంటి పద్మావతి పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం

### భవన నిర్మాణ కార్మిక సంఘం(ఎఐటియుసి) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్‌రెడ్డి డిమాండ్

ప్రజాపక్షం/మునుగోడు : సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలం కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం 11వ మహాసభ నిర్వహించారు. సభకు పల్లా దేవేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా కార్మిక జెండా ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో అయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయంగా మారిందని ఆరోపించారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆన్‌లైన్ అప్‌డేట్ పేరుతో కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడంతో కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదన్నారు. మెడికల్ చెకప్‌ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడీపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల పరిరక్షణకు ఎఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందన్నారు. మహాసభలో ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు చాపల శ్రీను, మండల కార్యదర్శి దుబ్బ వెంకన్న, కార్యదర్శి బెల్లం శివయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఈద యాదయ్య, పందుల పెద నరసింహ, మేకల కృష్ణయ్య ఈదా రాములు, జీడిమడ శీను, పందుల మారయ్య, ఏరుకొండ నాగేష్, యాసరాని ఎంకన్న, దొమ్మాటి గిరి, భీమనపల్లి స్వామి, బండారి శంకర్, మాలద్రి, చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## 'ఉపాధి' ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు

### బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

ప్రజాపక్షం/చిగురుమామిడి : ఉపాధిహామీ కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించి కూలీలకు రక్షణ కల్పించాలని బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బికెఎంయు ఆద్వర్యంలో చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సృజన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు లేక తీవ్ర ఎండ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, దూర ప్రదేశాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామసభలో గుర్తించిన పని ప్రదేశాలు కూలీలకు అనువుగా లేకపోవడంతో మేటి పెట్టిన కొలతలకు అనుగుణంగా పని చేయలేక పోతున్నారని, గడ్డపారలతో తవ్విన మట్టి రావడం లేదని, దీని వల్ల రోజుకు రూ.100 కూలీ పడడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లను రూ.600లకు పెంచాలని, 200 రోజులు కూలీలకు పని కల్పించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు జనార్ధన్, లక్ష్మి , రజిత, మాధవి, కనకవ్వ, శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీ టీచర్లకు పాత బకాయిలు చెల్లించండి

### ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి విలాస్




ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : అంగన్‌వాడీ టీచర్లకు పాత బకాయిలు చెల్లించాలని రాష్ట్ర అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్ అసోసియేషన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు నడిపే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం టీచర్లకు రూ.18వేలు వేతనం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్‌వాడీ కేంద్రాలకు ఒంటి పూట వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఆయాలు టీచర్లు రిటర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, ప్రభుత్వ ఒప్పందం ప్రకారం రూ.రెండు లక్షలు అందజేయాలని, టీచర్లకు ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని, సమ్మె కాలపు జీతాలు చెల్లించాలన్నారు. అంగన్‌వాడీలపై పెట్టిన కేసులను ఎత్తివేసి సమస్యలు పరిష్కరించాలని విలాస్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, అర్చన, జయంతిమాల, అనిత, లక్ష్మి , విజయనిర్మల, సేనాథ్ బేగం, గంగమణి, శ్రీవాణి, వనిత తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై ఉద్యమాలు

### సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు చేయాలని సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో సిపిఐ కార్యాలయ ఆవరణలో జిల్లాలో ఈనెల 25,26 ,27తేదీలలో జరగనున్న రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని ప్రచార జాతను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్‌లోనే గోనేరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో రైతు సంఘం రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచికంగా బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ బహిరంగ సభలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తున్నట్టు తెలిపారు. సభలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సంఘం జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు పాల్గొంటారన్నారు. ఈ మహాసభలకు జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిస్తున్నామన్నారు. మహాసభల్లో ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై చర్చతో పాటు జిల్లాకు సంబంధించిన చెరుకు పరిశ్రమలు పసుపు, ఎర్రజొన్న రైతుల సమస్యలపై ప్రధానమైన చర్చ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.ఓమయ్య, నాయకులు రాధాకుమార్, మహేష్, కోయడి నర్సింలు, శ్రీరాములుగౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## స్థలాల సాధనకు ప్రత్యక్ష పోరాటాలు

### సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు



ప్రజాపక్షం/యాదాద్రి : ఇంటి నివేశన స్థలాల సాధన కోసం ప్రత్యక్ష పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలపి సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాటాలు నిర్వహించిన కొలనుపాక గ్రామం సర్వేనెంబర్ 8లో 3 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇంటి నివేషణ స్థలాలకు కేటాయింపులు చేయాలని సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో నిరుపేదలు ఇల్లు లేని స్థలాలు లేనివారు వందల సంఖ్యలో ఉన్నారని తెలిపారు. అద్దె ఇంట్లో ఉంటున్నారని కుటుంబాల పోషణ పిల్లలను చదివించడం కష్టంగా ఉందని, వారికి ప్రభుత్వ భూములు ఇంటి నివేశన స్థలాలు కేటాయింపులు చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి స్థలాల సాధన కోసం ప్రజలు ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని పలు మండలాలలో గల ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నావని, వాటిని సర్వే చేయించి పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు పోతు ప్రవీణ్, భూపోరాట కమిటీ సభ్యులు మోతే భవాని సంపత్, యాదమ్మ, ఉపేందర్, చిరంజీవి, మహేందర్, బర్ల ప్రశాంత్, మౌనిక, సంధ్య, కవిత, నాగేందర్ పాల్గొన్నారు.

## ఉప్పగల్లు రిజర్వాయర్ నుంచి రైతులకు సాగునీరు అందించాలి

### సిపిఐ జనగాం జిల్లా కార్యదర్శి రాజారెడ్డి వినతి

ప్రజాపక్షం/జఫర్‌గడ్ : దేవాదుల రిజర్వాయర్ ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని చెన్నూరు, పాలకుర్తి, జఫర్‌గడ్ గ్రామాలకు ఉప్పుగల్లు రిజర్వాయర్ నుండి రైతులకు సాగునీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలోమండలం నుండి స్టేషన్‌ఘనపూర్ వరకు రైతులకు సాగునీరు అందించాలంటూ రెండు రోజుల పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సాగునీరు అందించాలని ఆర్‌డిఒ వెంకన్నకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో సాగునీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. చేతికొచ్చిన వరి పంట పొట్టదశలో నీరందక ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు రిజర్వాయర్‌లను పూర్తిచేసి కాలువల ద్వారా పంట పొలాలకు నీరందించాలని రాజారెడ్డి కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జువారి రమేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు యాకూబ్ పాషా, నాయకులు చంద్రయ్య, రమేష్, రాములు, రాజ్‌కుమార్, శంకర్, గట్టుమల్లు తదితరులు పాల్గొన్నారు.





# స్థానికం REGIONAL NEWS

మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్



## ప్రజావాణికి 27 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అమరేందర్ అధికారులకు సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశమందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి



**ప్రజాపక్షం/వెల్దండ:** మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాల ని తహసీల్దార్ కార్తీక్‌కుమార్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా వసతిగృహ పరిసరాలు, తరగతిగదులు, వంటశాల, భోజనశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థినిలతోపాటు ప్రిన్సిపాల్ స్వర్ణరత్నంను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం విద్యార్థినిలకు అల్పాహారంతోపా టు ఆహారాన్ని అందించాలని సూచించారు. పదోతరగతి విద్యార్థినిలు మంచిఫలితాలు తీసుకురావాలని ఆయన కోరారు. ఆయనవెంట జూనియర్ అసిస్టెంట్ సహదేవ్, వైస్‌ప్రిన్సిపాల్ జానకి, ఉపాధ్యాయులు లక్ష్మి దేవి, శ్రీలత,సుజాత ఉన్నారు.

## దొంగల బీభత్సం



**ప్రజాపక్షం/వంగూర్ :** మండలపరిధిలోని తిప్పారెడ్డిపల్లి గాజరకోనేటిపూర్ గ్రామాలలో ఆదివారంరాత్రి వ్యవసాయ పొలాల్లో విద్యుత్‌మోటార్‌వైర్లను, స్టార్టర్‌ను దొంగతనం చేస్తూ దొంగలు భీభత్సం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడిరైతులు పంటలువేస్తే దిగుబడిరాక అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రై తులకు దొంగలు మరోవైపు అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దొంగతనాలపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## పంట పొలాల పరిశీలన



**ప్రజాపక్షం/మూసాపేట :** మూసాపేట్ మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం వడగండ్ల వానతో దెబ్బతిన్న పంట పొలాలను స్థానిక తాహసీల్దార్‌తో పాటు మండల వ్యవసాయ అధికారి అనిల్ ఎఇఒ సురేష్ శనివారం పరిశీలించారు. చక్రాపూర్ గ్రామంలో ఉదయం 10 గంటలకు పంట పొలాలకు వెళ్లి పొలాలను పరిశీలించి నెలరాలిన వ్యవసాయదారులను పరామర్శించారు. నష్టపోయిన వారి వివరాలను పట్టా పాస్ బుక్ తో పాటు బ్యాంకు అకౌంట్‌లను తీసుకుని పై అధికారులకు విన్నవించడానికి నివేదికలు సిద్ధం చేస్తున్నారు. నష్టపోయిన రైతులు గంగన్న, ప్రకాష్‌రెడ్డి, బాలరాజు, ఆంజనేయులు, శ్రీనివాసులు, రామచంద్రయ్య, లింగానాయక్, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, మహేశ్, జాతీయ నాయక్ బాలయ్యతో పాటు రైతుల పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి చక్రాపూర్ గ్రామంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ఉపాధి కూలీలతో మట్టి పనులు



**ప్రజాపక్షం/ఉండవెల్లి :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలతో మట్టి పనులు చేసుకునే అవకాశం ఉన్నదని ఉండవెల్లి మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాకశిలా గ్రామాన్ని సందర్శించి అక్కడ చేస్తున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలి వారు పనులు చేసుకుని జీవనోపాధి పొందాలని సూచించారు. గ్రామంలోని కూలీల ద్వారా చేస్తున్న ఆర్డీఎస్ సీల్టు పనులను పరిశీలించి సంతృప్తి చెందారు. రైతులకు సాగునీళ్ల ఇబ్బంది లేకుండా మట్టిపనులు చేయడం వలన రైతుకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు. గ్రామంలోని నర్సరీ వనం పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని వారు తెలిపారు. గ్రామంలోని నర్సరీ వనం పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని వారు తెలిపారు. కూలీలతో మాట్లాడుతూ ఉదయం ఏడు గంటలకు అలా పనులు చేసి 12గంటలకే వెళ్లిపోవాలని ఎండ తీవ్రత వలన ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందస్తు చర్యలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ చందు కార్యదర్శి శంకర్ కూలీలు తదితరులు ఉన్నారు.

## న్యాయవాది ఇజ్రాయెల్ హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలి

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) డిమాండ్



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం న్యాయవాది ఇజ్రాయెల్ దారుణంగా హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బి.పరమేశ్ గౌడ్, బిఆర్ విల్సన్ ప్రభుత్వాన్ని డిమాండు చేసింది. న్యాయవాదులపై దాడులు రోజురోజుకు పెరిగి పోతున్న న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చెయ్యడంలో పాలకులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారని వారు ప్రశ్నించారు. న్యాయవాదుల రక్షణ చట్టం, ఇప్పటికైనా అమలు చేసి న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తక్షణం నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. న్యాయవాది ఇజ్రాయిల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన బిసి నేతలు

**ప్రజాపక్షం/బిజినేపల్లి :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మండల బిసి సంఘం నేతలు సోమవారం రాజేందర్ గౌడ్ అధ్యక్షతన కలిశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ సంఘ సంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రవిష్కనణ కోసం వచ్చే ఏప్రిల్, 9.2025 రోజుల విగ్రవిస్కరణ కోసం బహుజన యుద్ధనౌక ఎమ్మెల్సీ తీన్మార్ మల్లనను మండల బిసి సంఘాల ఆధ్వర్యంలో కలవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, మంగి విజయ్, సత్యశీల సాగర్, భగవంతు గౌడ్. రామన్ గౌడ్, ఇంగారంమద్ద శ్రీనివాసులు తదితరులు కలిశారు.



# మహబూబ్‌నగర్ విద్యార్థుల్లో ఎనలేనిశక్తి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించడానికి ఆకాశానికి నిచ్చెన వేద్దామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఎన్‌టిఆర్ డిగ్రీ కళాశాలను దేశ్ పాండే ఫౌండేషన్ బృందంతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బృందంతో కలిసి ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం చెప్పినట్లుగా డ్రీమ్ బిగ్, థింక్ బిగ్ మాదిరిగా మన ఆలోచనలు ఉండాలని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ పట్టణంలో ఉన్న రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను బెస్ట్ ఆఫ్ ది బెస్ట్‌గా తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలో ప్రథమ స్థానంలో నిలపాలన్నదే తన ఆశయం అని ఆయన చెప్పారు. చివరి సంవత్సరం డిగ్రీ చదువుతున్న 500 విద్యార్థులకు మందికి దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రీజనింగ్, ఇంగ్లీష్ కంప్యూటర్‌లో శిక్షణ ఇస్తారని, వారు డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఏదేని సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దేశ్ పాండే ఫౌండేషన్ వారి శిక్షణ మీకు ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ విద్యార్థులు ఎందులోను తక్కువ కాదని, ఎందులోను తగ్గరని, వారిలో ఎంతో శక్తి దాగి ఉందని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ జరిగే మొదటి బ్యాచ్‌ను పైలట్ బ్యాచ్‌గా ఎంచుకోవాలని దేశ్ పాండే ఫౌండేషన్ ప్రతినిధులను తాను కోరానని దానికి వారు ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. బాహ్య పరిజ్ఞానం లేకపోతే పోటీ ప్రపంచంలో వెనుకబడి పోతామని అందుకే దిన పత్రికలను ప్రతి ఒక్కరూ విధిగా చదువాలని ఆయన సూచించారు. దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఒక రోజు జాతీయ సదస్సు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, దేశ్ పాండే ఫౌండేషన్ బృందం ప్రవీణ్ ముత్యాల, శేఖర్, విశ్రాంత ప్రిన్సిపాల్ మురళిమోహన్, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ నాయకులు బుద్దా రం, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### నైపుణ్య శిక్షణ కోర్సుల మెటీరియల్స్ పంపిణీ

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గంలోని మహిళలకు గృహిణులకు మహబూబ్‌నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యాలయం శిక్షణా కేంద్రంలో బ్యూటిషన్ కంప్యూటర్ ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు సంబంధించిన మెటీరియల్స్‌ను ఎమ్మెల్యే శిక్షణార్థులకు నవరత్నాలు శిక్షణా కేంద్రంలో అందజేశారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**ప్రజాపక్షం /నారాయణపేట :** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. వారం రోజులలో పనితీరు మెరుగుపర్చుకుని లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆమె ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రం సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లాలోని ఊట్కూర్ , నారాయణపేట, దామరగిద్ద, మద్దూర్, కోస్గి మండలాల పరిధిలో ఉపాధి హామీ పథకం పనులు, వనమహోత్సవం, స్వచ్ఛభారత్ మిషన్‌కు సంబంధించి ఉపాధి సృష్టించిన నివేదిక, కార్మిక సమీకరణ, గ్రామాల వారిగా లేబర్ నివేదిక, సగటు వేతన రేటు, వనమహోత్సవం, నర్సరీలు, అంకురోత్పత్తి , 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు సకాలంలో చెల్లింపు, ఆధార్ , ఎన్‌పిసిఐ, తిరస్కరించబడిన లావాదేవీల పునరుత్పత్తి, జిల్లాలో మెటీరియల్ చెల్లింపు, ఎస్‌బిఎం కార్యకలాపాలపై ఎంపిడిఒలు, ఎపిఒలు, ఇసిలు, టిఎలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఉపాధి హామీ లాంటిపెద్ద పథకాన్ని వెనుకబడిన మన జిల్లాలో ఉపయోగించుకోకపోతే ఎలా అని వారం తర్వాత కూడా ఇదే పరిస్థితి ఉంటే చర్యలు తప్పక ఉంటాయని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ , జెడ్‌పి సిఇఒ భాగ్యలక్ష్మి, డిఆర్‌డిఒ మొగులప్ప పాల్గొన్నారు.



## ఏదుల మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించండి

మార్నింగ్ వాక్‌లో రాచాల యుగంధర్ గౌడ్



**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** ఏదుల మండలంలో కనీస సౌకర్యాలు కల్పంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం ఏదులకు చేరుకున్న రాచాల వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో స్థానిక ప్రజలతో కలిసి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నడక కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో 164 మంది విద్యార్థులు ఉన్నా తరగతి గదులు మాత్రం రెండే ఉండటంతో శిథిలావస్థలో ఉన్న భవనాల్లోనే విద్యను అభ్యసిస్తున్నారన్నారు. స్థానికంగా గతంలో ఉన్న బస్సు షెల్టర్ రోడ్డు విస్తరణలో పోవడంతో ప్రస్తుతం ప్రయాణికులకు షెల్టర్ లేకుండా పోయిందని, ప్రయాణికుల సౌకర్యార్థం ఒక బస్టాండ్ నిర్మించాలన్నారు. తమకు విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, ప్రస్తుతం చిన్నంబావి ఫీడర్ నుంచి విద్యుత్ సరఫరా చేసుండటంతో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, అక్కడి నుంచి కాకుండా చెన్నారం లేదా వనపర్తి ఫీడరుకు కలపాలని, అదే విధంగా రాజాపూర్ , మాచుపల్లి నుండి ఏదుల మండల కేంద్రానికి బీటీ రోడ్డు సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర సమస్యలపై మాజీ సర్పంచ్ తదితరులు రాచాలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మశన్న, బీసీ పొలిటికల్ జేఏసి మండల అధ్యక్షుడు గువ్వల హన్మంతు, ప్రధాన కార్యదర్శి జానకిరాం, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఆర్ కళాశాలలో పేరెంట్స్ టీచర్ సమావేశం



**ప్రజాపక్షం/జడ్చర్ల :** డా.బూర్గుల రామకృష్ణ రావు కళాశాలలో పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సుకన్య మాట్లాడుతూ విద్యార్థుల పురోగతి కి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై మంచిగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, కళాశాలకు మంచి పేరుతీసుకురావాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కళాశాలకు వెళుతున్నారా లేదా తెలుసుకోవాల్సిన బాధ్యత మీపైన ఉందని సూచించారు. అలాగే పేరెంట్స్ టీచర్ సమావేశం కన్వీనర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులతోని, ఉపాధ్యాయులతోని సత్సంబంధాలను, పెంపొందించుకుని, మీ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సుకన్య, కన్వీనర్ సతీష్‌రెడ్డి, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, నరసింహులు, నరసింహా రావు, పుష్పలత, మాధురి, వెంకట్‌రెడ్డి, నందకిషోర్, కృష్ణవేణి, జగన్, అధిల్, నరసింహ, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# మూల్యాంకన కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించిన డిఇఒ



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 7వ తేది నుంచి ప్రారంభం కానుందని, అందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలని డిఇఒ రమేష్‌కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుకానున్న పదోతరగతి జవాబుపత్రాల మూల్యాంకన కేంద్రాన్ని సందర్శించారు. ఇప్పటివరకు వివిధ జిల్లాలనుంచి నాగర్‌కర్నూల్ జిల్లాకుచేరిన పదోతరగతి జవాబుపత్రాలను భద్రపర్చినగదికివేసిన సీల్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు కావాల్సిన బెంచీలు, కుర్చీల ఏర్పాట్లతోపాటు, జవాబుపత్రాల కోడింగ్‌తదితర అంశాలపై చర్చించారు. మూల్యాంకనంకోసం వచ్చే ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు, తిరిగి 2నుంచి సాయంత్రం 6గంటలవరకు స్పాట్ నిర్వహించేలా ఈసమయంలో ఇతర వ్యక్తులనులోనికి అనుమతించరాదని, స్ట్రాంగ్‌రూమ్‌వద్ద డ్యూటీలో ఉన్న బందోబస్తు పోలీసుకు సూచించారు. మూల్యాంకన విధానాన్ని పరిశీలించేందుకు అన్ని గదుల్లో సిసికెమెరాలు ఏర్పాటుచేయాలని సూచించారు. డిఇఒవెంట పరీక్షలనిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, సహాయ అధికారి సత్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఉన్నారు.

## సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలి



**ప్రజాపక్షం/బిజినేపల్లి :** సకాంలో విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లించాలని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ బాల రాజు సోమవారం అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ బకాయిలు ఎక్కువగా ఉన్నందున వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని జిల్లా ఎస్ఈ బాలరాజు కోరారు. ఇందులో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ సడ్ స్టేషన్ యొక్క పనితీర పరిశీలించారు. రాబోవు రోజుల్లో వేసవి తీవ్రత ఎ క్కువగా, సరఫరాకు ఎలాంటి అంతరాయం కలవకుండా చూసుకోవాలని మండల విద్యుత్ శాఖ ఎఇ రాకేష్ రెడ్డిని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు సరఫరా ఇస్తున్నట్లు తెలిపా రు.

## ఇన్సెంటివ్స్ మంజూరు



**ప్రజాపక్షం / వనపర్తి :** పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆక ప్రగతి సాధిస్తుందని జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఇండస్ట్రీస్ విభాగం జనరల్ మేనేజర్ జ్యోతి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ టీజీఐపాస్‌కు సంబంధించి అన్‌లైన్ అప్లికేషన్లు ఏమైనా పెండింగ్‌లో ఉంటే పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. డిఐపిసిలో భాగంగా టీ ప్రైడ్ స్కీం కింద ఎస్‌సి 6, ఎస్‌టి 6, పిహెచ్‌సి 1లకు సంబంధించిన ఇన్సెంటివ్స్ ని కలెక్టర్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు పెద్దపీట

**ప్రజాపక్షం/బిజినేపల్లి :** మహిళా రైతులు మరింత ఆర్థికంగా ఎదిగేందు కు వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీ ద్వారా అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎఒ నీతి సోమవారం తెలిపారు. వ్యవసాయ యంత్రీకరణ ఎస్ఎఎం పథకం కింద 2024–25 మన మండలానికి కేటాయించినా పనిముట్ల వివరాలు బ్యాటరీ పాదం, మానవీయంగా పని చేసే స్ప్రేయర్ కేటగిరి జనరల్ 3, ఎస్‌సి ఒకటి, ఎస్‌టి ఒక టి మొత్తం 05 పవర్ నాప్స్నాక్ స్ప్రేయర్ కేటగిరి జనరల్ 3, ఎస్‌సి1, ఎస్‌టి 1,మొత్తం 05 రోటవేటర్ క్యాటగిరి జనరల్ ఒకటి ఎస్‌సి 1 మొత్తం 2 సీడ్ కమ్ ఎరువు డ్రిల్ క్యాటగిరి జనరల్ ఒకటి డిస్క్ హారో కల్టివేటర్ ఎండి నాగలి, కేజ్ వీల్స్ రోటో పడిస్క్ హారో, కల్టివేటర్ ఎం బి నాగలి, కేజ్ వీల్స్ రోట్ పడ్లర్ క్యాటగిరి జనరల్ ఒకటి ఎస్‌సి1, ఎస్‌టి 1 మొత్తం 03 మొత్తం మండలానికి కేటయించినా యంత్రీకరణ వివరాలు కేటగిరి జనరల్ 9, ఎస్‌సి 3, ఎస్‌టి 4 మొత్తం 16 ఈ సంవత్సరం కేవలం మహిళా రైతులకు మాత్రమే ఇవ్వనున్నారని ఆమె తెలిపారు. రాయితీని పొందేందు కు మహిళా రైతుల పేరు మీద భూమి నమోదై ఉండాలి. భూమి పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్‌సి (ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే) దరఖాస్తులు ఈ నెల 24వ తేదీ లోపల చూసుకోవాలి ఆమె తెలిపారు. ఆసక్తి గల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు.

## చలివేంద్రం ప్రారంభించిన జూపల్లి అరుణ్



**ప్రజాపక్షం/చిన్నంబావి :** కాంగ్రెస్ పార్టీ నాయకుడు కళ్యాణ్ కుమార్ జన్మదినం సందర్భంగా కెఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నంబావి చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని యువ నాయకుడు జూపల్లి అరుణ్ ప్రారంభించారు. జూపల్లి అరుణ్ కుమార్‌కి ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముందుగా అరుణ్ కళ్యాణ్ కుమార్‌తో కలిసి సెంటర్‌లో ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత రిబ్బన్ కటింగ్ చేసి అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ కుమార్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వాటితో పాటు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కొత్త కళ్యాణ్ కుమార్ కేక్ కట్ చేసి అందరికి పండ్లు, అంబలి వితరణ చేసి ప్రజలందరూ ఉపయోగించుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ , సీనియర్ నాయకులు జంగం బీచుపల్లి యాదవ్ , వడ్డేమాన్ బిచ్చన్న, ఆకుల నారాయణ, సోషల్ మీడియా జగదీష్ పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కారం

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**ప్రజాపక్షం/వనపర్తి ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్ట ర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలి సి ప్రజల నుంచి అధనపు కలెక్టర్ ఆర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 47 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

## రైతులకు స్ప్రింక్లర్ పైప్‌లు అందజేత



**ప్రజాపక్షం / వీపనగండ్ల :** మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో డిడి కట్టిన 33 మంది రైతులకు అనంత బయోటెక్ కంపెనీ ద్వారా ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 25 స్ప్రింక్లర్ పైపులు, అయిదు నల్లాలు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు లబ్ధిదారులైన రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హర్టికల్చర్ అధికారి కృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నర్సింహ, ఏబిటి కంపెనీ ఉద్యోగి అంజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్ర వెంకటేష్ , వెంకట్ రాజయ్య, చింత దయాకర్ , మండ్ల రాముడు, ఈలకత్తి ఆంజనేయులు, రంజిత్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 125 దరఖాస్తులను స్వీకరించారు. అట్టి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఇబ్బంది లేకుండా మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని అన్నారు. రెండు రోజులుగా జిల్లాలో వర్షాలు, వడగళ్ళ కారణంగా మహబూబ్ నగర్ రూరల్, హన్వాడ, ముసాపేట్, భూత్పూర్ మండలలో పంట నష్టం సంబంధించి ప్రాథమిక నివేదిక అందించినట్లు తెలిపారు. మండలం లో ఎంపిక చేసిన గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మహాత్మీగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం పనులు నెలాఖరు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ఆర్‌డిఓ నవీన్, జడ్‌పిసి ఇఒ వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు : 3 రోజుల జైలు



**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** జిల్లా ఎస్‌పి డి. జానకి, ఐపిఎస్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ టౌన్‌లో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ భగవంత్ రెడ్డి నేతృత్వంలో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, 2వ తరగతి కోర్టులో హాజరుపరుచగా, ఆర్.శశిధర్, ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కేసును పరిశీలించి, నలుగురికి రూ.1000/, ఇద్దరికి రూ. 1500/, ఒకరికి రూ.2000/ చొప్పున నగదు జరిమానా విధించగా, మరొకరికి 3 రోజుల జైలు శిక్ష విధిం చి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, తమ భద్రతను, ఇతరుల ప్రాణాలను రక్షించాలి'' అని హెచ్చరించారు.



# స్థానికం
REGIONAL NEWS

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉండొద్దు



**ప్రజాపక్షం/యాదాద్రి :** వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్జీలను స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 43, మున్సిపాలిటీ 3, జిల్లా పంచాయతీ శాఖ 3, గ్రామీణాభివృద్ధి శాఖ 2,దేవాదాయ శాఖ, సంక్షేమ, లేబర్, వ్యవసాయ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్‌లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఇద్దరి హత్య కేసులో నిందితుడికి 10 సంవత్సరాల జైలుశిక్ష

రూ.20 వేల జరిమానా

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** క్షణికావేశంలో ఇద్దరినీ హత్య చేసిన కేసులో నిందితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానాను కోర్టు విధించినట్లు సోమవారం భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 05.10.2023 రోజున భువనగిరి మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన గుంటి బస్వయ్య తన ఇంటి ముందు గల గొర్రెల దొడ్డిలో గొర్రెలను విడవడానికి వెళ్తున్నాడు. వారి ఇంటి పక్కనే ఉండే నిందితుడు రాసాల రాజమల్లు @రాజమల్లయ్య ఎదురుగా వచ్చి గొర్రెలను ఎన్ని సార్లు నా ఇంటి ముందు నుండి తీసుకొని పోవద్దని చెప్పిన వినకుండా ఉంటావా అని బస్వయ్యతో గొడవ పెట్టుకున్నాడు. అక్కడే ఉన్న ఒక పారతో బస్వయ్య తల మీద బలంగా కొట్టాడు. అడ్డు వచ్చిన బస్వయ్య భార్య తిరుపతమ్మ తల మీద కూడా కొట్టాడు. బస్వయ్య అక్కడికక్కడే చనిపోగా, తిరుపతమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తేదీ 13/10/2023 మరణించింది. బస్వయ్య అల్లుడు గంగనమోని శ్రీను పిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేసి అప్పటి సిఐ బి.సత్యనారాయణ నిందితుడుని అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపారు. భువనగిరి జిల్లా న్యాయమూర్తి జయరాజు తుది తీర్పుని ఇచ్చారు. నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానాను విధించినట్లు తెలిపారు. ఈ కేసు తీర్పునకు కృషి చేసిన పిపి శ్రీనివాస్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ పి.నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ యస్.నారాయణ రెడ్డి, లైజన్ ఆఫీసర్ యం.శ్రీనివాస్ రావు, యస్‌హెచ్‌ఓ వి.సంతోష్ కుమార్‌ని రాచకొండ సిపి జి.సుధీర్ బాబు అభినందించారు.

## నిరుపేదలకు ఇండ్లు,ఇళ్ల స్థలాలు

తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నలగొండ జిల్లా కేంద్రంలో ఏండ్ల తరబడి జీవనోపాధి కోసం వచ్చిన నిరుపేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిరుపేదలకు ప్రభుత్వ స్థలంలో ఇండ్ల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరస్వామి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ నల్లగొండ పట్టణం సాగర్ రోడ్‌లో ఉన్న వెంకటరమణ కాలనీలో గల సర్వేనెంబర్ 848లో నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవన సాగిస్తుంటే కొంతమంది రౌడీముకలు వారి గుడిసెలు తొలగించి వారిని భయందోళనకు గురి చేయడం జరిగిందని ఆరోపించారు. గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయిన ప్రయోజనం లేకుండా పోయిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. మర్రిగూడ బైపాస్ రోడ్‌లో గల అన్వేశ్వరం గుట్ట సమీపంలో ఉన్న ఖాళీ స్థలాన్ని పేదలకు పంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తామన్న రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి ఉగాది పండుగ లోపు ఇవ్వాలని కోరారు. ధర్నా కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గాదపాక రమేష్, నాయకులు కె ఎస్ రెడ్డి, వి లెనిన్,ముండ్ల ముత్యాలు,మహిళా సమాఖ్య టౌన్ అధ్యక్షురాలు కౌసల్య, విజయ, పద్మ, మాధవి, కవిత సుజిత, కౌసల్య, విజయ,శశికళ, హైమావతి, సిహెచ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవడానికి మిర్యాలగూడకు ట్రాక్టర్‌లో తీసుకొచ్చిన రైతు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మిర్యాలగూడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన దాసరి జానకిరాములు (50) బచ్చు శ్రీనుతో కలిసి ట్రాక్టర్‌లో ధాన్యం తీసుకొచ్చారు. గుంటూరు రోడ్డులో ఉన్న కీర్తి రైస్ మిల్లుకు తీసుకొచ్చి ట్రాక్టర్‌ను సీరియల్‌లో పెట్టారు. రాత్రి సమయం కావడం వల్ల భోజనం చేసి తిరిగి నడుచుకుంటూ 8.30గంటల సమయంలో కీర్తి రైస్ మిల్లుకు వెళ్తున్నారు. ఆ సమయంలో ఆర్టీవో కార్యాలయం సమీపంలోకి రాగానే హైద్రాబాద్ నుంచి గుంటూరు వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ రవి అతివేగంగా నడిపి వెనుక నుంచి ఇద్దరిని ఢీకొట్టాడు. దీంతో గాయాలైన వారిని 108 వాహనంలో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. జానకిరాములుకు బలమైన గాయాలు కావడంతో పట్టణంలోని బాలాజీ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. జానకిరాములు కుమారుడు నాగ సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## నాణ్యతతో కూడిన జాతీయ రహదారి నిర్మాణం ఎఐవైఎఫ్ వినతి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** నాణ్యతతో కూడిన జాతీయ రహదారిని నిర్మాణం చేయాలనీ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవేన్యూ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. వలిగొండ నుండి తొర్రూరు వరకు 69 కిలోమీటర్ల పొడవున రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న 930 T, జాతీయ రహదారి పనుల నాణ్యత లోపాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి ఆయన అన్నారు. వలిగొండ నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత నైపుణ్యత లేని విధంగా రోడ్డు పనులు జరుగుతున్నాయి చాలా చోట్ల రోడ్డు బీటలు భారీ ఉన్నాయాని చెప్పారు. డ్రైనేజీ పూర్తిగా నీరు నిండి అనేక చోట్ల దుర్వాసన వస్తుందన్నారు. వర్షపు నీరు వెళ్లేచోట మోరీలు, బ్రిడ్జి లు వెయ్యకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. వెంటనే విడిబి కన్స్ట్రక్షన్ కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకొని నాణ్యతతో కూడిన రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ మెమోరాండం సమర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్, ఏఐవైఎఫ్ వలిగొండ మండల కార్యదర్శి సాయికుమార్ పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో రాష్ట్రంలోనే నల్లగొండ మొదటి స్థానం

ఆర్జాల బావి,తిప్పర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ/(తిప్పర్తి) :** ధాన్యం కొనుగోలులో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.సోమవారం అయన నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల భావి,తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు.అనంతరం రైతులను ఉద్దేశించి మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ రైతులు రబీ ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి తేమను పరీక్షించుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందని, అంతేకాక సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యం సేకరణ, కొనుగోలులో రైతులు,పిఏసిఎస్ లు, ఐకెపి కేంద్రాలు ప్రభుత్వానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రబిలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అవసరమైతే ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు.ఉగాది నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లా హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యాన్ని ధృవీకరించాలని ,దొడ్డు,సన్న ధాన్యాన్ని వేరువేరుగా నింపాలని, ధాన్యం కొనుగోలుకు ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ స్క్వాడ్స్ ఎప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు.డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూ పూడి రమేష్,అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి హరీష్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి,డిసిఓ పత్యా నాయక్, మార్కెటింగ్ ఏ డి ఛాయాదేవి ,ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



## టిబి నిర్మూలనే లక్ష్యం

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** టిబి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని ఐడిఓసిలో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో టిబి నిర్మూలనకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అందుకు అందరు భాగస్వాములు కావాలన్నారు. టిబి వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యులను సూచించారు. రోగులకు తగిన పోషక ఆహార కిట్లను పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం టిబి నిర్మూలన కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. టిబి వ్యాధిగ్రస్తులు ఎవరు భయపడవద్దని ఇతరులకు సోక కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిక్షయ్ 100రోజుల కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది 1983 పోషకాహార కిట్లను అందించడం జరిగిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 491 మంది వ్యాధిగ్రస్తులు ఉన్నారని వీరందరికి కిట్లను అందించినట్లు తెలిపారు. అనంతరం టిబి నివారణ కోసం పని చేస్తున్న కొంత మంది వైద్యులను కలెక్టర్ అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్ రావు, బిపిఎం సోని పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి అమలు చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని వెంటనే అమలు చేయాలనిన అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి పెరబోయిన మహేందర్ అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య భువనగిరి మండల కమిటి సమావేశం భువనగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబొయిన మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రచారార్భాటాలకు ఇస్తున్న ప్రాధాన్యత ఉద్యోగాల భర్తీపై లేదన్న విమర్శలు వస్తున్నాయన్నారు. పేరుకు మాత్రమే జాబ్ క్యాలెండరు ప్రకటించిందని వారు విమర్శించారు. యూత్ డిక్లరేషన్లో జాబ్ క్యాలెండర్తో పాటు నిరుద్యోగ భృతి రూ.4000 ఇస్తామని ప్రకటించిందని చెప్పారు. యూత్ కమిషను వెంటనే ఏర్పాటు చేయాలని, ఆ కమీషన్‌కు రూ.1000 కోట్ల గ్రాంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. కన్వీనర్ గా పల్లెపాటి వంశి, కో కన్వీనర్ గా ముదిగొండ ఠాగూర్, పుల్లకు శరత్ తేజ్, అంకం నగేష్, ముసునూరి చందు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, దాసరి లక్ష్మ య్య అరుణ్, నర్సింహ్మా, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెంచు చక్రయ్యగౌడ్ హత్య కేసులో 13 మంది నిందితుల అరెస్టు

రాజకీయ ఆధిపత్యం కోసమే హత్య చేసినట్లు నిర్ధారణ

విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి కె నర్సింహ్మా




**ప్రజాపక్షం/సూర్యాపేట:** నూతనకల్ మండలంలోని మిర్యాల గ్రామంలో ఈనెల 17న హత్యకు గురైన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య గౌడ్ కేసును పోలీసులు చేధించారు. ఈ హత్యలో ప్రమేయం ఉన్న 13 మంది నిందితులను అరెస్టు చేశారు. రాజకీయ ఆదిపత్యంతోనే తన కుటుంబ సభ్యులు, ఇతరులు హత్య చేసినట్లు నిర్ధారించారు. సోమవారం జిల్లా ఎస్‌పి కె నర్సింహ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. తుంగతుర్తి పరిధిలో తమ పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా మెంచు చక్రయ్య గౌడ్ హత్య కేసులో పాల్గొన్న వ్యక్తిని, హత్యకు కుట్ర పన్నిన స్వంత కుటుంబ సభ్యులను అదుపులో తీసుకొని విచారించినట్లు చెప్పారు. వీరిలో కనకటి వెంకన్న, కనకటి ఉప్పలయ్య, దిండిగల నగేష్, జక్కి పరమేష్, మన్నెం రమేష్, కనకటి వెంకన్న అలియాస్ మొండి వెంకన్న, కనకటి సునీత, కనకటి శ్రావ్య, కనకటి స్వరూప, కనకటి కళ్యాణి, వర్ధెల్లి అనుషా, జక్కి స్వప్న, బారీ సతీష్‌లలు ఉన్నారు. మెంచు చక్రయ్య గౌడ్ గ్రామంలో రాజకీయ అదిపత్యం చలాయిస్తుండడంతో జీర్ణించుకోలేని తన స్వంత అల్లుడు మాజీ పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న ఈనెల 13న గ్రామంలో జరిగిన బొడ్రాయి పండుగ మహోత్సవం రోజున సమావేశమై హత్యకు కుట్ర పన్నారు. తన అనుచరులను పురమాయించి పొలం దగ్గరికి వెళ్లిన చక్రయ్య గౌడ్‌ను సాయంత్రం 5 గంటలకు అత్యంతా దారుణంగా కర్రలు, మారణాయుధాలతో దాడి చేసి హత్య చేయించాడు. అనంతరం వారు ఊరును విడిచి ఫరారీకాగా సూర్యాపేట డిఎస్‌పి రవి, తుంగతుర్తి సిఐ శ్రీనివాస్, నూతనకల్ ఎస్ఐ మహేంద్రనాథ్‌తో పాటు కొంత మందిని టీంగా ఏర్పాటు చేసి హత్య జరిగిన నాటి నుండి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. త్వరగా కేసును చేధించిన పోలీసులను ఆయన అభినందించారు. నిందితుల నుండి హత్యకు ఉపయోగించిన రెండు కార్లు, ఒక కర్ర, పలు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిని కోర్టుకు రిమాండ్ చేశారు.

## ఖాతాదారుల సేవలో సంఘమిత్ర బ్యాంక్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో సంఘమిత్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ముందంజలో ఉందని బ్యాంక్ ఫౌండర్ చైర్మన్ సంఘం రామకృష్ణ తెలిపారు ఆదివారం నల్లగొండ పట్టణంలోని రత్నా ఫంక్షన్లో జరిగిన సంఘమిత్ర కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 53వ సర్వసభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ1998 సంవత్సరంలో స్థాపించబడిన సంఘమిత్ర బ్యాంక్ నాటి నుంచి నేటి వరకు ఖాతాదారుల సేవలో పరామనదిగా పనిచేస్తూ అభివృద్ధి పథంలో ముందంజలో వెళ్తుందని తెలిపారు. 2025 మార్చి నెల 6వ తేదీ నాటికి రూ157.63 కోట్ల డిపాజిట్ సేకరించినట్లు పేర్కొన్నారు. 4441 మంది ఖాతాదారులకు వివిధ రకాల రుణాలు కింద రూ. 73.08 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. పెట్టుబడులు రూ.18.13 కోట్లు,రిజర్వులు రూ.8.11 కోట్లు కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.57 కోట్లు లాభాలు కలిగి సంఘమిత్ర బ్యాంక్ అభివృద్ధి పదంలో ముందుకు వెళ్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ సన్నిధానం చక్రపాణి ,మహమ్మద్ షరీఫ్, డైరెక్టర్లు పున్న చెన్నకేశ్వర్,కొంగరి బిక్షం,గజ్జల వెంకటేశ్వర్లు,గుండ్ల అంజిరెడ్డి,బండ బిక్షం రెడ్డి,ఎర్రమల లక్ష్మీనర్సు, చెరుపల్లి పద్మ,జెల్ల శ్రీశైలం ,రేణిగుంట చంద్రశేఖర్,బ్యాంక్ సిఈఓ వడ్డే శ్రీనివాస్ రెడ్డి,ఖాతాదారులు ఉన్నారు.

## సాగునీరందించి పంటలను కాపాడండి



**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూక పరిధిలోని 14 గ్రామాల రైతులు 16 వేల ఎకరాలకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందని రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ కు ఫిర్యాదు చేశారు. గత 15 రోజులుగా ఆర్డీఎస్ కింద ఉన్న కాలువలకు నీరు రాకపోవడంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయని జిల్లా కలెక్టరేట్ ముందు రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు, రైతులు మాట్లాడుతూ సాగు నీరందక పంటలు ఎండిపోతున్న విషయమై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు. తుంగభద్ర నదిలో 15 టిఎంసిల నీళ్లు నిల్వ ఉండగా 3 టిఎంసీలు వదిలితే పంటలు పండిపోతాయని రైతులు జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. రైతులకు వెంటనే నీళ్లు వదిలి పంటలను కాపాడాలని కోరారు. లేదంటే మరణమే శరణ్యం అన్నారు. సంబంధిత ఉన్నతాధికాలతో మాట్లాడే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు , ఆంజనేయులు, కురువ పల్లయ్య, ప్రభాకర్, ఆడియోస్ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## తేల్దేవరపల్లి గ్రామంలో వాటర్ ట్యాంకర్‌కు మరమ్మతులు



ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/చందంపేట:** మండలంలోని తేల్దేవరపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ పట్టీకొట్టి నెలలు గడుస్తున్నా పట్టించుకునే వారే లేరా అనే వార్త సోమవారం 'ప్రజాపక్షం' దినపత్రికలో ప్రచురితం కావడంతో స్పందించిన తేల్దేవరపల్లి గ్రామ స్పెషల్ అధికారి రాజు వాటర్ ట్యాంకర్‌కు మర మ్మతులు చేయించి గ్రామంలో చెట్లకు ట్యాంకర్‌ద్వారా అందించడం జరిగింది. గ్రామ శివారులో ఉన్న నీళ్ల తొట్టిలను కూడానింపి జంతువుల దాహం తీర్చే విధంగా చేయడం జరిగింది. ఈ విషయంపై స్పెషల్ అధికారి రాజును అడగగా ఆయన స్పందిస్తూ ఎండాకాలంలో గ్రామంలో తప్పకుండా నీటి ట్యాంకర్ అనేది ఉండాలని, నెల రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేయడానికి కొంచెం ఇబ్బందులు ఉండడంతో పనులు ముందుకు సాగలేదని తెలిపారు. సోమవారం ప్రజా పక్షం దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించి ట్యాంకర్ మరమ్మతుల కోసం బయటినుండి వ్యక్తులను పిలిపించి ట్యాంకర్‌ను బాగుచేయించినట్లు తెలిపారు. ప్రజా పక్షం పత్రికలో వాటర్ ట్యాంకర్ సమస్యపై ప్రచురించడంతో సమస్య పరిష్కారం కావడం పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మతోన్మాద శక్తుల నుండి దేశాన్ని కాపాడాలి

ఏప్రిల్ 2 నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

సత్యనారాయణ గౌడ్, ముత్తినేని వీరయ్య




**ప్రజాపక్షం/సూర్యాపేట:** దేశ స్వాతంత్ర్య పోరాటం నడిపించిన జాతిపిత మహాత్మగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం మతోన్మాద శక్తుల నుండి దేశాన్ని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర హ్యాండి క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యలు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ జిల్లా సన్నాహక సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు మతోన్మాద ఏజెండాను అమలు చేసేందుకు హిందుత్వ భావాజాలం, మనువాద సిద్ధాంతాలను ప్రజలపై బలవంతంగా రుద్దడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే మైనార్టీ, దళితులు, ఆదివాసులపై దాడులకు పాల్పడుతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని చెప్పారు. దేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణకు రాసిన శాంతి, అహింస సిద్ధాంతాలను వ్యాప్తి చేస్తూ ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 4వేల కిలోమీటర్ల వరకు భారత్ జోడో పాదయాత్రను నిర్వహించారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనార్టీల దుకాణాలపై బుల్డోజర్లతో కూల్చివేస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు చేసి మహాత్మ గాంధీ, అంబేద్కర్‌ల ఆలోచన విధానాలు, సెక్యులర్ భావాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, డిసిసి అధ్యక్షులు, వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్‌లు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకిత భావంతో పని చేయాలన్నారు. బిజెపి కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ధరావత్ వీరన్న నాయక్, ఎలిమినేటి అభినయ్, అనురాధ, వేమలకొండ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ

# ఢిల్లీ లక్ష్యం 210



## మార్ష్, పూరన్ మెరుపులు..

**లక్నో నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లకు 209 పరుగులు చేసింది**

ఐపిఎల్ 2025 సీజన్‌ను లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు ఘనంగా ప్రారంభించారు. మిచెల్ మార్ష్(36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 72), నికోలస్ పూరన్(30 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్స్‌లతో 75) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 209 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(3/42) మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్(2/20) రెండు వికెట్లు పడగొట్టాడు. ముఖేష్ కుమార్, విప్రాజ్ నిగమ్, మిచెల్ స్టార్క్ తలో వికెట్ తీసారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో 250 ప్లస్ స్కోర్ చేస్తుందనుకున్న లక్నో సూపర్ జెయింట్స్‌ను ఢిల్లీ బౌలర్లు అద్భుతంగా కట్టడి చేశారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేశారు.

**మిచెల్, పూరన్ విధ్వంసం..**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ తమ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించింది. మిచెల్ మార్ష్ భారీ సిక్సర్లతో చెలరేగాడు. ఎయిడెన్ మార్క్రమ్(15) ఔటైనా.. నికోలస్ పూరన్‌తో కలిసి ఢిల్లీ బౌలర్లను చెడుగుడు ఆడాడు. 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్నాడు. దాంతో పవర్ ప్లేలోనే లక్నో వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. అనంతరం మరింత దూకుడుగా ఆడిన ఈ జోడీ వేగంగా పరుగులు చేసింది. పోటాపోటీగా బౌండరీలు బాదిన నికోలస్ పూరన్ 24 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

**కట్టడి చేసిన ఢిల్లీ బౌలర్లు..**

దాంతో లక్నో 8.1 ఓవర్లలోనే 100 పరుగులు పూర్తి చేసుకుంది. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ముఖేష్ కుమార్ విడదీసాడు. సెంచరీ దిశగా సాగుతున్న మిచెల్ మార్ష్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ డకౌటవ్వగా.. పూరన్‌ను స్టార్క్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో లక్నో పరుగుల వేగం తగ్గింది. ఆయుష్ బదోని(4), శార్దూల్ ఠాకూర్(0), షెహ్‌బాజ్ అహ్మద్(9), రవి బిష్ణోయ్(0) తీవ్రంగా నిరాశపరిచారు. శార్దూల్ ఠాకూర్ రనౌట్.. లక్నో కొంపముంచింది. డేవిడ్ మిల్లర్(27 నాటౌట్) రెండు భారీ సిక్సర్లతో జట్టు స్కోర్‌ను 200 దాటించాడు.

## రోహిత్ మాటలకు ఆశ్చర్యపోయా..
# తర్వాత అర్థమైంది: రమణ్‌దీప్



కేవలం జట్టులోని సభ్యుల బలాలను నమ్ముకోవడమే కాకుండా.. ప్రత్యర్థి పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనాలు వేసి వ్యూహాలు మార్చేవాడు గొప్ప నాయకుడిగా మారతాడు. ఈ విషయంలో రోహిత్ శర్మకు తిరుగులేదు. ముంబయి ఇండియన్స్‌కు ఐదు టైటిళ్లను అందించిన కెప్టెన్‌గా చరిత్రలో నిలిచిపోయాడు. ప్రస్తుతం ముంబయి సారథ్యం లేకపోయినా భారత జట్టుకు మాత్రం నాయకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. రోహిత్ కెప్టెన్సీలో ముంబయికి ఆడిన ఆల్‌రౌండర్ రమణ్ దీప్ సింగ్ ఇప్పుడు కేకేఆర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గతంలో తనకు ఎదురైన అనుభవం గురించి ఓ పాడ్‌కాస్ట్‌లో రమణ్ వెల్లడించాడు. రోహిత్‌లోని అసలైన నాయకుడు బయటకొచ్చాడని గుర్తు చేసుకున్నాడు. ఎంఎస్ ధోనీ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు తన చేతికి బంతినిచ్చాడని పేర్కొన్నాడు. ''నా బ్యాటింగ్ నైపుణ్యంపై నాకు నమ్మకం ఉంది. ఐపీఎల్‌లో (2022 సీజన్) తొలిసారి బౌలింగ్ చేసే అవకాశం వచ్చింది. అప్పటి వరకు నాకు ఇలాంటి మెగా లీగ్‌లో ఆడిన అనుభవం లేదు. అసలేం జరుగుతుందో కూడా తెలియదు. బ్యాటర్లకు మంచి రోజైతే వారిని ఆపడం చాలా కష్టం. నేను బౌలింగ్‌కు వచ్చినప్పుడు ధోనీ క్రీజ్‌లో ఉన్నాడు. నాకు బంతినిస్తూ రోహిత్ 'ధోనీ నిన్ను కొట్టాలని అనుకుంటున్నా' అని అన్నాడు. అదేంటి బౌలర్‌తో ఇలా ఎవరైనా అంటారా? అని అనుకొన్నా. కానీ, అప్పటికే సీఎస్కే ఏడు వికెట్లను కోల్పోయింది. వారు మా బౌలింగ్‌లో హిట్టింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఔట్ చేసేందుకు అవకాశం దొరుకుతుంది. అప్పుడు మేం గెలిచేందుకు ఆస్కారం ఉంటుందనేది ప్లానింగ్. రోహిత్ ఈ విషయం చెప్పడంతో అర్థమైంది. గొప్ప కెప్టెన్ మాత్రమే ఇలాంటి స్వేచ్ఛ ఇవ్వగలడు. అందుకే రోహిత్ అసలైన లీడర్'' అని రమణ్‌దీప్ వెల్లడించాడు.

## నలభైల్లోనూ కుర్రాడిలా..



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మహేంద్ర సింగ్ ధోనీకి ఉన్న క్రేజ్ తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు చాంపియన్‌గా నిలిపిన తాల.. నిరుడు కెప్టెన్సీ వదులుకున్నాడు. 43 ఏళ్లున్న ధోనీ వికెట్ల వెనకాల తన సూపర్ టైమింగ్, తన నైపుణ్యంతో అభిమానులను అశ్చర్యపరుస్తున్నాడు. గత సీజన్‌లో శుభ్‌మన్ గిల్‌ను రెప్పపాటులో స్టంపింగ్ చేసిన మహీ.. 18వ సీజన్ తొలి పోరులోనూ అదే తరహాలో సూర్యకుమార్ యాదవ్‌ను పెవిలియన్ పంపాడు. 0.12 సెకన్లలోనే ధోనీ వికెట్లను గిరాటేయగా .. అసలేం జరిగిందో అర్థంకాలేదు సూర్యకు. నూర్ అహ్మద్ బౌలింగ్‌లో సూర్య ఫ్రంట్‌ఫుట్ వచ్చి బంతిని మిస్ అయ్యాడు. అలాంటి అవకాశం కోసమే కాచుకొని ఉన్న ధోనీ మెరుపు వేగంతో స్టంపింగ్ చేయగా.. నమ్మశక్యం కానట్టుగా సూర్య పెవిలియన్ బాట పట్టాడు. అంతేకాదు టెయిలెండర్ మిచెల్ శాంట్నర్ వికెట్‌లోనూ మహీ పాత్ర ఉంది. అంపైర్ నిరాకరించగా.. రివ్యూ తీసుకొని మరీ ముంబైకి షాకిచ్చాడీ లెజెండరీ ప్లేయర్. దాంతో, డీఆర్ఎస్‌ను ధోనీ రివ్యూ సిస్టమ్ అని పేర్కొంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.



## 'సూర్య' సినిమాలో ఊర్వశి..

తమిళ హీరో సూర్య – వెంకీ అట్లూరి కలయికలో ఓ సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది జూన్ నెల నుంచి వెంకీ అట్లూరి సినిమాకు సూర్య డేట్స్ ఇచ్చాడని కూడా తెలుస్తోంది. ఐతే, ఈ సినిమాలో హీరోయిన్‌గా మేకర్స్ మొదట భాగ్యశ్రీ భోర్సే ను తీసుకునే ప్లాన్ లో ఉన్నారని వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ఆ ప్లేస్ లోకి గ్లామరస్ బ్యూటీ 'కాయదు లోహర్'ను తీసుకోబోతున్నారని టాక్. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో మరో బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా కూడా ఓ కీలక పాత్రలో కనిపించబోతుందట. 'సితార' బ్యానర్ లోనే 'డాకు మహారాజ్' వచ్చింది. ఇప్పుడు ఇదే బ్యానర్‌లో రాబోతున్న సూర్య సినిమాలో కూడా ఊర్వశి రౌతేలాకి మరో బంపర్ ఆఫర్ తగిలినట్టు తెలుస్తోంది. కాగా సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ ఈ సినిమాని నిర్మిస్తుండగా జీవీ ప్రకాష్ సంగీతం అందించబోతున్నాడు.

## రీల్



## బాక్సాఫీస్ మోత ఖాయమైనట్టే!

సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ మ్యాడ్ స్క్వేర్. ఈ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా మార్చి 28న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేసిన లడ్డూగాని పెళ్లి సాంగ్ మ్యూజిక్, మూవీ లవర్స్‌ను షేక్ చేస్తోంది. బాయ్స్ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో రాబోతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడని తెలిసిందే. అయితే కళ్యాణ్ శంకర్ టీంకు మరింత బూస్ట్ ఇచ్చేందుకు పాపులర్ మ్యూజిక్ కంపోజర్ ఎస్ థమన్ టీంలో జాయిన్ అయ్యాడు. ఈ చిత్రానికి థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నట్టు తెలియజేశారు మేకర్స్. థమన్ బీజీఎం లెవల్స్ ఎలా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి థమన్ మ్యాడ్ స్క్వేర్ టీంతో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు సినీ జనాలు. ఈ చిత్రాన్ని నాగవంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై హారికా సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## వాటిపై దృష్టిపెడితే సరిగ్గా నటించలేను

-అదా శర్మ

'ది కేరళ స్టోరీ'తో దర్శకనిర్మాతలు సుదీప్తోసేన్, విపుల్ అమృత్ లాల్ షా విజయాన్ని అందుకున్నారు. వీరిద్దరూ కలిసి తెరకెక్కించిన చిత్రం 'బస్తర్: ది నక్సల్ స్టోరీ'. అదా శర్మ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రం అనుకున్నస్థాయిలో ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేదు. తాజాగా ఈ సినిమా ఫెయిల్యూర్ గురించి అదా శర్మ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ''ఒక సినిమా ఆదరణ సొంతం చేసుకోలేదంటే దానికి ఎన్నో కారణాలు ఉంటాయి. మంచి సినిమాను అందిస్తున్నామా, లేదా అని చూస్తాను. నాకు వచ్చిన పాత్రకు వంద శాతం న్యాయం చేస్తున్నానా, లేదా అనేది ఆలోచిస్తాను. బాక్సాఫీస్ నంబర్లపై దృష్టిపెడితే సరిగ్గా నటించలేను. మేం 'ది కేరళ స్టోరీ' సినిమా తెరకెక్కించేటప్పుడు అది అంత పెద్ద విజయం సాధిస్తుందని అనుకోలేదు. లేడీ ఓరియంటెడ్ మూవీ అయినప్పటికీ రూ.378 కోట్లు వసూళ్లు చేసి రికార్డు సృష్టించింది. ఆ సినిమాలో నటించేటప్పుడు కూడా నేను బాక్సాఫీస్ నంబర్ల గురించి ఆలోచించలేదు. నా పాత్ర ఎలా చేస్తున్నాను అనేది చూశాను'' అని చెప్పారు.

# బెట్టింగ్ యాప్ యజమానులపై కేసులు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బెట్టింగ్ యాప్ యజమానులపై తెలంగాణ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. నిన్నమొన్నటి వరకు ఈ యాప్‌లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలపై వరుస కేసులు నమోదు చేసిన పోలీసులు తాజాగా యాప్ యజమానులపైనే కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్‌లైన జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247, ఫెయిర్ ప్లే, జీత్విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ 247, తెలుగు 365, ఎస్ 365, జై 365, జెట్‌ఎక్స్, పరి మ్యాచ్, తాజ్ 777 బుక్, ఆంధ్రా 365 తదితర బెట్టింగ్ యాప్‌కు చెందిన 19 మంది యజమానులపై కేసులు నమోదు చేశారు. ఇప్పటికే సినీ ప్రముఖులతో పాటు మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశారు. తాజాగా యాప్ల యజమానులపై కేసులు చేసి మొత్తం 19 మందిని నిందితులుగా చేర్చి విచారణ చేపట్టనున్నారు. ఇందుకోసం కేసులో కొత్త సెక్షన్లను జోడిస్తున్నారు. బెట్టింగ్‌యాప్‌ల ప్రమోషన్ల వ్యహారం ఇరు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఈ క్రమంలో బెట్టింగ్యాప్ నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేయడం సంచలనం రేకెత్తించింది. బెట్టింగ్ మూలాలను తుడిచి వేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీలను సాక్షులుగా మార్చి యజమానులను అరెస్టు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం

**ఇకపై బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేయం: యాంకర్ శ్యామల**

పంజగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన బెట్టింగ్ యాప్ కేసులో యాంకర్, వైఎస్‌ఆర్ సిపి అధికార ప్రతినిధి శ్యామల సోమవారం పోలీసుల ముందు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్యామల మీడియాతో మాట్లాడుతూ.. బెట్టింగ్ యాప్స్ అంశంపై విచారణ జరుగుతుందని, బెట్టింగ్ యాప్స్ అంశం కోర్టు పరిధిలో ఉందని, ఇప్పుడు ఈ అంశంపై స్పందించలేనని తెలిపారు. పోలీసు విచారణకు సహకరిస్తానని స్పష్టం చేశారు. తనకు చట్టాలపై నమ్మకం ఉందని, బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేయడం తప్పేనన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి





**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జెకె ఫంక్షన్ హాల్‌లో పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా, పట్టణ, మండల కౌన్సిల్ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్యఅతథిగా ప్రసంగించారు. ఏప్రిల్, మే మాసాల్లో పట్టణ, మండల మహాసభలు పూర్తి చేసుకోవాలన్నారు. జూన్‌లో జిల్లా మహాసభలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్నందున గ్రామ స్థాయిలో పార్టీని పటిష్ఠం చేసుకోని పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించాలన్నారు.

**ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంకు ఘనంగా సన్మానం**

ఎంఎల్‌సిగా ఎన్నికైన నల్లగొండ జిల్లా పార్టీ కార్యదర్శి నెల్లికంటి సత్యాన్ని సూర్యాపేట సిపిఐ పక్షాన ఘనంగా సన్మానించారు. ఆయా మండలాల పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆయనను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల పొత్తులో భాగంగా కాంగ్రెస్ నల్లగొండ జిల్లా మునుగోడు ప్రాంతానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు, నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంకు ఎంఎల్‌సిగా ఎంపిక చేయడం హర్షణీయమన్నారు. సత్యం ఎంఎల్‌సిగా ఎన్నిక కావడం ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర మహిళ సంఘం అధ్యక్షురాలు ఉస్తెల సృజన, సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు, రాష్ట్ర నాయకులు కెవిఎల్, అనంతుల మల్లేశ్వరీ, నాయకులు యల్లావుల రాములు, ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఉస్తెల నారాయణరెడ్డి, యల్లంల యాదగిరి, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, సూర్యనారాయణ, పోకల వెంకటేశ్వర్లు, మూరగుండ్ల లక్ష్మయ్య, దేవరం మల్లేశ్వరి, బద్దం కృష్ణారెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దేశం నాశనమే...

(మొదటి పేజీ తరువాయి)

చేతుల్లోకి వెళితే, ఈ దేశం నాశనం అవుతుంది. ఎవరికీ ఉద్యోగాలు లభించవు, దేశం అంతరించిపోతుంది' అని జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ అనుబంధ విద్యార్థి సంస్థలు జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసనలో గాంధీ అన్నారు. 'భారత విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు ఆర్‌ఎస్‌ఎస్ ఆధిపత్యంలో ఉన్నారని విద్యార్థి సంఘాలు విద్యార్థులకు చెప్పాలి. రాబోయే కాలంలో, ఆర్‌ఎస్‌ఎస్ సిఫార్సుపై రాష్ట్ర విశ్వవిద్యాలయాల విసిలను నియమిస్తారు. మనం దీనిని ఆపాలి' అని రాహుల్ పిలుపునిచ్చారు. గత వారం పార్లమెంటులో జరిగిన మహా కుంభమేళాపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను రాహుల్ గుర్తుచేస్తూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గురించి కూడా ప్రధాని మాట్లాడి ఉండాలని ఉద్ఘాటించారు. 'ప్రధాని నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, విద్యా వ్యవస్థ గురించి ఒక్క మాట కూడా మాట్లాడరు. అన్ని వనరులను అదానీ, అంబానీలకు అప్పగించి, సంస్థలను ఆర్‌ఎస్‌ఎస్‌కు అప్పగించడమే వారి నమూనా' అని విమర్శించారు. 'మీరు ఇండియా కూటమి విద్యార్థులు, మన సిద్ధాంతాలు, విధానాలలో కొన్ని తేడాలు ఉండవచ్చు, కానీ దేశ విద్యా వ్యవస్థపై మనం ఎప్పుడూ రాజీపడలేము. ఈ పోరాటంలో కలిసి పోరాడి ఆర్‌ఎస్‌ఎస్‌ను వెనక్కి నెట్టాలి' అని అన్నారు. గత నెలలో కూడా డిఎంకె ఇక్కడ నిర్వహించిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ముసాయిదా నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో గాంధీ పాల్గొన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది నియామకంపై యుజిసి ముసాయిదా నిబంధనలు దేశంపై 'ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష' విధించే లక్ష్యంతో ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# ప్రోత్సహించండి

(మొదటి పేజీ తరువాయి)

సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు వారికి వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణలో రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి మంత్రి వివరించారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి నాణ్యమైన మానవవనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించామన్నారు. నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు కోర్సులను అందిస్తున్నామన్నారు. ఐటి రంగంలోనే కాకుండా బయోటెక్, ఫార్మా తదితర రంగాల్లోనూ తెలంగాణ గ్లోబల్ మార్కెట్‌లో అత్యుత్తమ స్థానంలో ఉందన్నారు. ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవవిజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటించాలని మంత్రి శ్రీధర్‌బాబును డియెగో మోరాలెస్ ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సిఇఒ ఫాబియో పెరేజ్ పెరేర్యా, ఇండియానాఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టిజిఐఐసి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి, టిజిఐఐసి సిఇఒ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఇద్దరు పేకుడుగాళ్లు'

### అక్బరుద్దీన్ సరదా కథతో అసెంబ్లీలో విరిసిన నవ్వులు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** శాసనసభలో సోమవారం ఎంఐఎం శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ వినిపించిన ''ఇద్దరు పేకుడుగాళ్లు'' సరదా కథతో అసెంబ్లీలో నవ్వులు వెల్లివిరిశాయి. సభలో పలు పద్దులపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ ఒక సరదా కథను వినిపించారు. తాను చెబుతున్న కథ ఏ రాజకీయ పార్టీని ఉద్దేశించినది కాదని, కేవలం ఇదొక సరదా కథ మాత్రమే అని స్పష్టం చేస్తూ కథను వినిపించారు. ఆ కథ ఏమిటంటే... ''ఇద్దరు ప్రసిద్ధి చెందిన పేకుడుగాళ్లు ఉన్నారు. వారు పేకడంలో ఎంతో ప్రసిద్ధి చెందారు. ఒక రోజు వారిద్దరూ ఒక చోట కలుసుకున్నారు. ఇందులో ఒక పేకుడు వ్యక్తి ఆలోచిస్తూ 'అరే ఆయన చాలా పేకుతాడు'. ఇప్పుడు నేను ఎలా పేకాలి. ఏం చేయాలి అని ఆలోచించడం మొదలు పెట్టాడు. కొంత సమయం తర్వాత మొదటి పేకుడు వ్యక్తి మాట్లాడుతూ మీకు తెలుసా.. మా వద్ద ఎంత భూమి ఉన్నదో. ఎంత భూమి ఉన్నదంటే...మా తాత, మా తండ్రి వద్ద ఉన్న భూమిలో విత్తనాలు వేసుకుంటు.. వేసుకూంటూ పోయి భూమి మొత్తంలో విత్తనాలు చల్లి...తిరిగి వెనక్కి వచ్చే సమయానికే ఆ స్థలంలో పంటలు పండుతాయి'' అని చెప్పాడు. దీనితో 'రెండవ పేకుడు వ్యక్తి స్పందిస్తూ అవునా? అంటూ ఆయన కూడా తన గొప్పతనాన్ని చెప్పడం ప్రారంభించాడు. మా నాన్న, తాత వద్ద పెద్ద బొంగు ఉన్నది తెలుసా? ఆ బొంగు ఎంత పెద్దదంటే... ఆ బొంగు ఆకాశానికి తాకుతుంది. ఆ బొంగుతో ఆకాశంలోని తారాలను అక్కడి నుంచి ఇక్కడ .. ఇక్కడి నుంచి అక్కడికి మారుస్తాం'' అని రెండవ పేకుడు చెప్పారు. దీనికి మొదటి పేకుడు స్పందిస్తూ అబ్బాబ్బా అంత పెద్ద బొంగునా?, అయితే ఆ బొంగును ఎక్కడ పెడుతారు.? అని ప్రశ్నించాడు. దీనిపై రెండవ పేకుడు స్పందిస్తూ తెల్వదా? మీ తండ్రి పొలంలోనే పెడతాం'' అని సమాధానం ఇచ్చాడు. ఈ కథను విని సభలో ఒక్కసారిగా నవ్వులు విరిసాయి.

# జస్టిస్ వర్మ బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

మొదట స్పష్టం చేసింది. జస్టిస్ ఉపాధ్యాయ నివేదికను శనివారం సాయంత్రం సుప్రీంకోర్టు వెబ్‌సైటులో అప్‌లోడ్ చేయగా, జస్టిస్‌వర్మను బదిలీ చేయాలని కేంద్రానికి సిఫార్సుచేస్తూ చేసిన తీర్మానాన్ని తాజాగా సోమవారం నాడు వెబ్‌సైటులో అప్‌లోడ్ చేసింది. మార్చి 14వతేదీ రాత్రి పొద్దుపోయాక జస్టిస్ వర్మ అధికార నివాసం స్టోర్ రూములో మంటలు చెలరేగాయి. ఈ మంటలలో సగం కాలిన కరెన్సీ కట్టలున్న విషయం బయట పడింది. ఈ సమస్యపై ఈనెల 20, 24 తేదీలలో సుప్రీంకోర్టు కొలీజియం (ఫుల్‌కోర్టు) రెండుసార్లు సమావేశాలు నిర్వహించింది. మొదటి సమావేశంలో జస్టిస్ ఉపాధ్యాయ సమర్పించిన 25 పేజీల నివేదికను పరిశీలించింది. ఈ ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు జరపాల్సిన ఆవశ్యకతను గుర్తించిన భారత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఒక త్రిసభ్య కమిటీని నియమించారు. ఈ కమిటీలో స్టిస్ షీల్ నాగు (పంజాబ్–హర్యానా మైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ జి.ఎస్.సంధావాలియా (హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), అను శివరామన్ (కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి) ఉన్నారు.

**అంచెలంచెలుగా ఎదిగిన జస్టిస్ వర్మ**

1992 ఆగస్టు 8వ తేదీన న్యాయవాదిగా పేరు నమోదు చేయించుకున్న జస్టిస్‌వర్మ అలహాబాద్ హైకోర్టులో ప్రత్యేకన్యాయవాదిగా పనిచేశారు. 1969లో జన్మించిన వర్మ మధ్యప్రదేశ్ రేవా విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బి డిగ్రీ చేశారు. తర్వాత ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన న్యాయవాదిగా బాధ్యతలు నిర్వహించారు. 2013లో ఆయనకు సీనియర్ న్యాయవాది హోదా లభించింది. 2014 అక్టోబరు 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016 ఫిబ్రవరి 1వ తేదీన శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2021 అక్టోబరు 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. తనపై వచ్చిన ఆరోపణలను జస్టిస్ వర్మ గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. తనను ఇరికించేందుకు కుట్ర చేస్తున్నట్టు కనిపిస్తోందని అన్నారు. అగ్ని ప్రమాదం జరిగినరోజు రాత్రి తనకు గానీ, తన కుటుంబ సభ్యులకుగానీ ఈ కరెన్సీనోట్ల కట్టలున్న విషయాన్ని సిబ్బంది చెప్పలేదన్నారు. ఈ గదిని అందరూ ఉపయోగిస్తారనీ, స్టోర్ సరుకులు, ఉపయోగం లేని వస్తువులు, పనిముట్లు అందులో ఉంచుతామనీ, తానుగానీ, తన కుటుంబ సభ్యులుగానీ నోట్ల కట్టలను అక్కడ పెట్టలేదని లిఖితపూర్వక వివరణ ఇచ్చారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com